


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 23 జూన్ 2024 | హైదరాబాద్




సంపుటి 17 | సంచిక 204

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం బహుళ పాడ్యమి ఉ.5.42, పూర్వాషాఢ సా.6.24, వర్జ్యం రా.3.12 నుంచి 3.46 వరకు
రాహుకాలం ఉ.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.32 నుంచి 5.22 వరకు




# అధ్యక్షా... అయ్యన్నా

- నర్సీపట్నం ఎమ్మెల్యేగా గెలుపు
- స్పీకర్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకున్న కూటమి నేతలు
- అయ్యన్న విజయంపై శాసనసభ అధికార కూటమి పక్షాలన్నీ హర్షాతిరేకాలు
- నిబద్ధత గల నేత అంటు చంద్రబాబు ప్రశంసలు
- అందరికీ సమాన అవకాశాలు ఇవ్వాలన్న జనసేన అధినేత
- తక్కువ మాట్లాడి సభ్యులతో ఎక్కువ మాట్లాడిస్తానన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

2 లో

# రక్షణ సహకారంపై విస్తృత చర్చ

- షేక్ హసీనా, మోడీ కీలక భేటీ
- 1996 నాటి గంగా జలాల ఒప్పందాన్నే అనుసరిస్తున్నామన్న భారత్ - బంగ్లాదేశ్‌లు
- కొన్ని మార్పులు చేయటం ద్వారా ఉపయుక్తమన్న ఇరుదేశాల ప్రధానులు



6 లో

దేశ రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునే దిశగా ముందుకు వెళ్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. రెండు రోజుల భారత్ పర్యటనకు వచ్చిన బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఇరుదేశాల రక్షణ సహకారం, సాయుధ బలగాల ఆధునీకరణ తదితర అంశాలపై విస్తృ్రాఎతంగా చర్చించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత విదేశీ నేతలతో మోదీ భేటీ కావడం ఇదే తొలిసారి. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బంగ్లాదేశ్- భారత్ సరిహద్దులో ఉగ్ర కార్యక లపాలను అడ్డుకోవడంతోపాటు శాంతిస్థాపనకు కృాఎషి చేయాలని ఇరుదేశాలు నిర్ణయించినట్లు తెలిపారు.

## అమరావతికే ప్రాధాన్యత



- ఆర్థిక మంత్రుల సమావేశంలో పయ్యావుల కేశవ్
- విభజన హామీల అమలుకు నిధులు కేటాయించాలని వినతి
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌ను కోరిని ఏపీ ఆర్థిక మంత్రి

## అసెంబ్లీకి వైసీపీ డుమ్మా



- స్పీకర్ ఎన్నికకూ హాజరు కాని సభ్యులు
- ఇప్పటికే పులివెందుల వెళ్లి పోయిన మాజీ సిఎం జగన్
- జగన్ బాటలోనే పయనించిన వైసిపి సభ్యులు

## ప్రశ్నపత్రం లీక్ చేసిన ఛానెళ్లపై టెలిగ్రాం కొరడా

- అవకతవకలు జరిగినట్లు వెలుగులోకి రావడంతో స్పందించిన టెలిగ్రాం
- యూజీసీ నెట్ పరీక్ష రద్దయిన వేళ చర్యలు
- పేపర్ లీక్‌కు 10 ఏళ్ల జైలు.. రూ.కోటి వరకూ జరిమానా షురూ




6 లో

# సోనియమ్మ మాటే శిరోధార్యం

### భారం భరిస్తున్న సిఎం రేవంత్?

తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. రైతులకు రూ.2 లక్షల రూపాయల రుణాలను ఒకేసారి మాఫీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఎన్నికల సమ యంలో పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ ఇచ్చిన మాటను తూ.చ. తప్పకుండా అమలు చేయనున్నట్లు తెలిపారు.

7 లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# వైఎస్ షర్మిలను మార్చండి

- షర్మిల నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలి పోస్ట్ మారే అవకాశాలు
- పార్టీలోనూ షర్మిల, ఆమె అనుచరులు క్విడ్ ప్రోకో తరహా వ్యవహారాలు
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, రాకేష్ రెడ్డి ఫిర్యాదులు




3 లో

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామాలు చోటు చేసుకోనున్నాయా? పార్టీని అసంతృాఎప్తి జ్వాలలు అతలాకుతలం చేస్తున్నాయా? షర్మిల నాయకత్వంపై తీవ్ర అసంతృాఎప్తి వ్యక్తం అవుతుందా? ఈ వ్యవహారం పార్టీ పెద్దల దాకా వెళ్లిందా? అంటే అవుననే చెప్పాల్సిన పరిస్థితి ఉంది.

## తెలంగాణలో హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేస్తాం




6 లో

- వెయ్యి ఎకరాల్లో ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య సేవలు అందేలా అభివృద్ధి చేస్తాం
- ప్రపంచ దేశాల నుంచి ఎవరైనా వస్తే అన్నీ రకాల వైద్య సేవలు అందేలా తీర్చిదిద్దుతాం
- బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి 24వ వార్షికోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి

## రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రిగా గొట్టిపాటి బాధ్యతల స్వీకరణ



3 లో

- మూడు కీలకమైన దస్త్రాలపై సంతకాలు
- 40,336 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు దస్త్రంపై తొలి సంతకం
- మీడియాతో రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవి కుమార్



# రూ. 2 వేల కోట్ల అప్పు

అమరావతి ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఆదాయ వనరుల సమీకరణపై దృష్టి పెట్టింది. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన కూటమి పార్టీలు, వాటిని నెరవేర్చాల్సిన అవసరం ఉంది. అందుకోసం భారీస్థాయిలో నిధులు అవసరం కానుంది. వాటిని సమకూర్చాల్సిన అవసరం ఉంది. దీంతో ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుంది. అందులో భాగంగా ప్రభుత్వానికి చెందిన సెక్యూరిటీ బాండ్లను కూటమి ప్రభుత్వం వేలానికి పెట్టింది. ఈ సెక్యూరిటీ బాండ్ల వేలం ఈనెల 25న జరగనుంది. భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ) కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (ఈ-కుబేర్) వేలం వేయనుంది. కాంపిటీటివ్, నాన్ కాంపిటీటివ్ బిడ్స్ రూపంలో ఆర్బీఐ వాటిని విక్రయిస్తుంది. నిర్వహించబోయే స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో రూ. 2,000 కోట్ల అప్పుకు రాష్ట్ర ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే, రెండు సెక్యూరిటీ బాండ్లను ఏపీ ప్రభుత్వం వేలానికి పెట్టింది. ఈ అంశాన్ని భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ) ధృవీకరించింది. ఈ బాండ్ల కాల పరిమితి నిర్ణయించింది. ఒక బాండు 11 ఏళ్లు, రెండో బాండు 20 ఏళ్ల కాల పరిమితి ఉంటాయి. వీటిని వ్యక్తులు, సంస్థలు కొనుగోలు చేయొచ్చు. కాంపిటీటివ్ విధానంలో బాండ్లను కొనదలిచిన వారు ఈనెల 25న ఉదయం 10:30 నుంచి 11:30 గంటల మధ్య బిడ్స్ ను దాఖలు చేయాల్సి ఉంటుంది. ఏపీతో సహా మరో తొమ్మిది రాష్ట్రాలు తమ సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టాయి. ఇందులో తెలంగాణ-రూ. 1,000 కోట్లు, కేరళ-రూ.1,500 కోట్లు, తమిళనాడు-రూ.3,000 కోట్లు, పశ్చిమ బెంగాల్-రూ.3,500 కోట్లు, రాజస్థాన్-రూ.4,000 కోట్లు, హర్యానా-రూ.1,500 కోట్లు, జమ్మూకాశ్మీర్-రూ.500 కోట్లు, మిజోరాం-రూ.71 కోట్ల మేర విలువ చేసే సెక్యూరిటీ బాండ్లు ఉన్నాయి. మొత్తంగా తొమ్మిది రాష్ట్రాలు నుంచి రూ.17,071 కోట్లు విలువ చేసే సెక్యూరిటీ బాండ్లను రిజర్వ్ బ్యాంక్ ఈనెల 25న వేలం వేస్తుంది.

# అధ్యక్షా...అయ్యన్నా



● నర్సీపట్నం ఎమ్మెల్యేగా గెలుపు ● స్పీకర్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకున్న కూటమి నేతలు
● అయ్యన్న విజయంపై శాసనసభ అధికార కూటమి పక్షాలన్నీ హర్షాతిరేకాలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ కొత్త స్పీకర్‌గా నర్సీపట్నం ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడు ఎన్నికయ్యారు. ఈ స్పీకర్ ఎన్నిక ప్రక్రియకు వైసీపీ దూరంగా ఉంది. స్పీకర్ పదవికి నామినేషన్ ఒకటే దాఖలు అయినందున ఆయన ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రొటెం స్పీకర్ బుచ్చయ్య చౌదరి ప్రకటించారు. రు. అనంతరం సీఎం చంద్రబాబు, డిప్యూటీసీఎం పవన్ కల్యాణ్, మంత్రి సత్యకుమార్ ఆయన్ని సభాపతి స్థానంలో కూర్చోబెట్టి ఆల్‌ది బెస్ట్ చెప్పారు. గత ఐదేళ్లు సభ ఎలా నడిపారో చూశాం. వైసీపీ వాళ్లకు విజయం తీసుకునే ధైర్యం అపజయాన్ని తీసుకోవడంలో లేదు. వైసీపీ వైఖ్ల దూషణలు, దాడులతో రాష్ట్రాభివృద్ధిని వెనక్కి తీసుకెళ్లారు. దూషణలు, దాడులు ఆగాలి. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆ బాధ్యత తీసుకోవాలి.
పొట్టి శ్రీరాముల త్యాగాన్ని గుర్తు చేసుకొని ప్రజా సంక్షేమానికి మాత్రమే చర్చలు జరగాలి. ఇకపై అలా చేయకుంటే ఆ మహానుభావుడి త్యాగానికి ఫలితం ఉండదు. ఇకపై విలువలతో కూడిన సంప్రదాయానికి తెరలేపారని కోరుతున్నాను. రాబోయే తరానికిగొప్ప భవిష్యత్ ఇచ్చేలా ఉండాలి. రైతులకు అన్నంపెట్టేలా, మహిళలకు భద్రత ఇచ్చేలా, యువతకు ఉపాధి కల్పించేలా రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చూడాలని కోరుతున్నాను

**అయ్యన్న పసుపుయోధుడు, ఫైర్‌బ్రాండ్: చంద్రబాబు**

స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు ఎంపిక కావడం పట్ల సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే అందరి ఆమోదంతో 16 వ శాసనసభ స్పీకర్‌గా ఎన్నికైన అయ్యన్నకు శుభాకాంక్షలు. ఏ పదవి ఇచ్చినా దానికి వన్నెతెచ్చిన వ్యక్తి. ఆరు దశాబ్దాలు రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం ఆయనది. వాళ్ల తాత నుంచి వచ్చింది. టీడీపీ పెట్టినప్పటి నుంచి నర్సీపట్నంలో ఆయనే పోటీ చేస్తున్నారు. ఎప్పుడూ పోరాటం చేసే వ్యక్తి, రాజీపడని నాయకుడు. తెలుగు రాష్ట్రాల్లో ఎవర్ని అడిగినా అయ్యన్నగురించి చెబుతారు. ఇప్పుడు కూడా ఫైర్ బ్రాండ్. చనిపోయే వరకు కూడా ఫైర్ బ్రాండ్‌గానే ఉంటారు. కరుడుగట్టిన పసుపుయోధుడుగా ఉన్నారు. ఉంటారు. 42 ఏళ్లు ఒక నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని ఏడుసార్లు గెలవడం అనేదిఅరుదైన అనుభవం. 42 ఏళ్లుగా పసుపు జెండా మోస్తున్నారు. పార్టీని కన్నతల్లిగా భావించే వ్యక్తి. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన వ్యక్తి. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి నీళ్ల కోసం వెనుకబడి అనుమతులు తెచ్చుకున్న వ్యక్తి. ఎప్పుడూ పడని ఇబ్బందులు గత ఐదేళ్లు పడ్డారు. ఇంట్లోకి వందల మంది పోలీసులు ఇంట్లో పడ్డారు. అనేక పోలీస్ స్టేషన్‌లో కేసులు పెట్టారు. అరెస్టు చేసి స్టేషన్ టూ స్టేషన్ తిప్పారు. 23 కేసులు పెట్టారు. అరవై రెండు సంవత్సరాలు ఉన్న వ్యకితపై రేప్ కేసు కూడా పెట్టారు. అయినా మనోనిబ్బరంతో పోరాడారు. ప్రతి నాయకుడిలో స్ఫూర్తి దాయకమైన విషయాలు ఉంటాయి. అందుకే ఎక్కువ సార్లు విజయం సాధిస్తారు. అలాంటి పాజిటివ్ పాయింట్లు అయ్యన్నలో ఉన్నాయి. మనల్ని ఎంపిక చేసిన ప్రజలకు ఏం చేయాలి. తాత్కాలికంగా ఏం చేయాలి. దీర్ఘకాలంలో ఏం చేయాలో ఆలోచించి పని చేయాలి. అందరిపై పవిత్రమైన ఉన్నతమైన బాధ్యత ఉంది. చట్టసభల్లో సభ్యుల ప్రవర్తన వ్యాఖ్యలు ప్రజలు గమనిస్తుంటారు. ఎమ్మెల్యేగా సమర్థంగా పనిచేస్తే ప్రజలు గౌరవిస్తారు.

**దశాబ్దాలుగా అయ్యన్నపాత్రుడి మాటల వాడీవేడీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

ఎంతో అనుభవమనున్న అయ్యన్నపాత్రుడు స్పీకర్ స్థానంలో కూర్చోవడం ఆనందంగా ఉందన్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. . దశాబ్దాలుగా అయ్యన్నపాత్రుడి మాటల వాడీవేడీ రాష్ట్ర ప్రజలు చూశారని, స్పీకర్ గా ఇప్పుడు ఆయన హుందాతనాన్ని చూస్తారన్నారు. సభలో ఇక ఆయనకు తిట్టే అవకాశం లేదని, సభ్యులెవరైనా తిడుతుంటే స్పీకర్ స్థానంలో ఉన్న ఆయనే నియంత్రించాల్సి ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో వ్యక్తిగత దూషణలు ఉండేవని.. బూతులు, దూషణలతో రాష్ట్రాభివృద్ధిని వెనక్కి నెట్టారని విమర్శించారు. సంస్కారహీనమైన భావనలను నియంత్రించాలని స్పీకర్ కు సూచించారు. గెలుపును స్వీకరించినట్టు ఓటమిని వైసీపీ స్వీకరించలేకపోయిందని, అందుకే అసెంబ్లీ నుంచి పారిపోయిందని పవన్ కల్యాణ్ అన్నారు. భావంలో ఉండే తీవ్రత భాషలో ఉండాల్సిన అవసరం లేదు. భాష మనుషులను కలపడానికి గానీ విడగొట్టడానికి కాదు. భాష విద్వేషం రేపడానికి కాదు, పరిష్కరించడానికి. ఎంత జటిలమైన సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు. సభ హుందాతనాన్ని కాపాడి, భవిష్యత్ తరాలకు ప్రామాణికంగా నిలపాలి. విభేదించడం అంటే ద్వేషించడం కాదు. వాదించడం అంటే కొట్టుకోవడం కాదు. ఇవన్నీ ప్రజాస్వామ్యానికి మౌలికమైన పదాలు. సభలో ప్రజాసంక్షేమం కోసం మాత్రమే చర్చలు జరగాలి. వాదోపవాదాలు హద్దులు దాటకుండా ఉండాలి. వ్యక్తిగత దూషణలకు తావు ఉండకూడదని పవన్ కల్యాణ్ అన్నారు.

**అయ్యన్నది ఒకే పార్టీ, ఒకటే జెండా ప్రజల అజెండా: లోకేష్**

స్పీకర్‌గా అయ్యన్నను ఎంపి చేయడంపై ఏపీ అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచించే వ్యక్తి అయ్యన్న. ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా చాలా అనుభవం ఉంది. అయ్యన్న అంటే పోరాటం, ఓ పౌరుషం, మీ నాయకత్వంలో అనేక మంచి పనులు జరిగాయి. నాకు ఎప్పుడు సలహా కావాలన్నా మీతో సంప్రదించాను, ఒకే పార్టీ, ఒకటే జెండా ప్రజల అజెండాగా రాజకీయం చేశారు. అనేక అక్రమ కేసులు పెట్టి వేధించినా అయ్యన్న భయపడలేదు మంత్రి నారా లోకేశ్

**సభ హుందాను పెంచుతారు: మంత్రి సత్యకుమార్**

లోకేష్ తర్వాత మాట్లాడిన బీజేపీ శాసనసభాపక్ష నేత సత్యకుమార్ మాట్లాడుతూ... సుదీర్ఘ రాజకీయ జీవితం ఉన్న వాళ్లు చాలా తక్కువగా ఉంటారు. ఈ అనుభవం సభను హుందాగా నడిపించడానికి ఉపయోగపడుతుంది. తొలిసారి సభకు వచ్చిన వారికి అయ్యన్న రాజకీయ జీవితం పాఠంగా మారుతుంది. అల్లరి పెట్టే పిల్లలను అదుపులో పెట్టే ప్రిన్సిపాల్‌గా ఉంటారని భావిస్తున్నా. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. ఎన్నో అరాచకాలు చేసింది. రాష్ట్ర అభివృద్ధిని తిరోగమనం దిశగా తీసుకొచ్చింది. అలాంటి రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి సిద్ధమైన చంద్రబాబు, పవన్, మోదీ సహకారంతో ముందుకెళ్తారు. ఇలాంటి సందర్భంలో తీసుకొచ్చే బిల్లులపై ఆరోగ్యకరమైన చర్చలు జరుగుతాయని భావిస్తున్నాను. రాజకీయ అనుభవం ప్రజాసమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతుందని అనుకుంటున్నాను. ఇంత ముఖ్యమైన కార్యక్రమంలో ప్రతిపక్షం లేకపోవడం దురదృష్టకరం. వారి బాధ్యతరాహిత్యానికి తార్కాణం. ప్రజలపట్ల, ప్రజాస్వామ్యం పట్ల వారికి ఉన్న నమ్మకం అలాంటిది. అందుకే ప్రజలు తిరస్కరించారని వైసీపీని విమర్శించారు.

## ఈపూరుపాలెం యువతి
# హత్య కేసును ఛేదించిన పోలీసులు



బాపట్ల : బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపూరుపాలెం యువతి అత్యాచారం, హత్య కేసును 48 గంటల్లోపే పోలీసులు ఛేదించారు. కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు దేవరకొండ విజయ్, కారంకి మహేష్, దేవరకొండ శ్రీకాంత్‌లుగా గుర్తించారు. నిన్న(శుక్రవారం) బహిర్భూమికి వెళ్ళిన యువతిపై యువకులు అత్యాచారం చేసి హత్య చేశారు. గంజాయి మత్తులో అఘాయిత్యానికి ఒడిగట్టిన ఇద్దరు యువకులు, వారికి సహకరించిన మరో యువకుడని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువతిని అత్యాచారం చేసిన అనంతరం హత్య చేసినట్లు పోలీసుల విచారణలో తెలిసింది. కేసును స్వయంగా బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ పర్యవేక్షించారు. యువకులు అదే గ్రామానికి చెందిన రౌడీషీటర్లు కాగా.. పోలీసుల విచారణలో హత్యను ఆ యువకులు ఒప్పుకున్నారు. వివరాలను బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ మీడియాకు వెల్లడించారు.

***అసలేం జరిగిందంటే..***

బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపూరుపాలెంలో తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లిన సుచరిత(21) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. కూతురు ఎంత సేపటికి తిరిగి రాకపోవడంతో వెతుకుతూ వెళ్లిన తల్లికి స్థానిక గర్ల్స్ హైస్కూల్ సమీపంలో కుమార్తె సుచరిత మృతదేహం కనిపించింది. ఈ క్రమంలో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనంతరం సుచరిత హత్య గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్‌గా స్పందించారు.

# జగన్ ప్రతిపక్ష పాత్ర పోషించాలి



తుని: గత ఐదేళ్లు వైసీపీ విధ్వంసకర పాలన సాగించిందని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఐదేళ్లలో ప్రజలు, రాజకీయ పార్టీలు, సంస్థలు అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ప్రభుత్వం మారడమే కాకుండా మార్పు రావాలని ఐదేళ్ల నియంతృత్వ పాలన పోవాలని ప్రజలు కోరుకున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో జరిగిన దౌర్జన్యాలు, అకృత్యాల నుంచి విముక్తి కలగాలని ప్రజలు మార్పు తీసుకొచ్చారని యనమల చెప్పుకొచ్చారు. తన 41 ఏళ్ల రాజకీయ జీవితంలో గత ప్రభుత్వం అంత దారుణమైన ప్రభుత్వాన్ని ఇంతకుముందెన్నడు చూడలేదన్నారు. ఇన్నేళ్ల కాలంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఈ రకంగా ప్రవర్తించలేదన్నారు. ప్రజాస్వామ్యంలో చట్టసభలకు చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రజల అవసరాలు తీర్చడానికే చట్టసభలు ఏర్పడ్డాయన్నారు. శాసనసభలో గత ఐదేళ్లు దారుణమైన విధానాలు అవలంభించారని యనమల ఆరోపించారు. ప్రతిపక్షాన్ని అణచివేయాలన్న ఉద్దేశంతోనే మాట్లాడే అవకాశాన్ని కూడా ఇవ్వలేదన్నారు. ప్రతిపక్ష శాసన సభ్యులు మాట్లాడే ప్రయత్నం చేస్తే ప్రతి రోజూ సస్పెండ్ చేసేవారంటూ మండిపడ్డారు. 151స్థానాలు వచ్చాయి కాబట్టి నా ఇష్టం వచ్చినట్లు పాలిస్తా అన్నే విధానమే అప్పటి అధికార పార్టీ కొంపముంచిందన్నారు. ప్రజాస్వామ్యం అంటేనే చట్టసభల్లో ప్రజా సమస్యలపై డిబేట్ జరగాలని అర్థం. ప్రజా సమస్యలను వదిలేసి ఎక్కడికో పోతామనేది సరైన పద్ధతి కాదన్నారు. ప్రతిపక్షాన్ని అవమానపరిచారు కాబట్టే అంత దారుణంగా ఎన్నికల్లో ఓటమి పాలయ్యారని యనమల ఎద్దేవా చేశారు. ఈ ఐదేళ్లు ప్రతిపక్షాలకు జగన్ అవకాశం ఇవ్వలేదన్నారు. కొన్ని మీడియాలను కూడా బ్యాన్ చేశారని... ఇది చాలా దారుణమన్నారు. ఏ ప్రభుత్వమైనా చట్టసభల్లో డిబేట్స్ జరిగే విధానాన్ని అవలంభించాలని కోరారు. మా ప్రభుత్వం దానికి అనుకూలంగా వ్యవహరిస్తుందంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం వ్యవస్థలను వునరుద్ధరించి గాడిలో పెట్టాలన్నారు. అసెంబ్లీలో జగన్ ప్రతిపక్ష పాత్ర పోషించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అలా కాకుండా బాయ్ కాట్ చేయడం సరికాదన్నారు. ప్రతిపక్షం బలంగా ఉంటేనే ప్రజల సమస్యలు తీరుతాయన్నారు. గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు. దోచుకునే నాయకత్వం పోయి, కమిటెడ్ నాయకత్వం వచ్చిందని వ్యాఖ్యానించారు. దివాలా తీసిన రాష్ట్రాన్ని సర్ ప్లస్ రాష్ట్రంగా చెప్పుకునే అవకాశం వచ్చిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అందుకు అనుగుణంగా మోడీ, చంద్రబాబు, పవన్ నాయకత్వం పని చేస్తుందని చెప్పుకొచ్చారు.

# బాబు కక్షసాధింపు చేస్తున్నారు

● వైసిపి కార్యాలయం కూల్చివేత అందులో భాగమే ● కోర్టులు నిర్దేశించినా పట్టని సిఆర్‌డిఏ అధికారులు ● వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు



అమరావతి.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. చంద్రబాబు బెదిరింపులకు, కక్షసాధింపు చర్యలకు వైసీపీ తలొగ్గేది లేదని అన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం సీతానగరం బోట్ యార్డు కాంపౌండ్‌లో నిర్మాణంలో ఉన్న వైసీపీ కేంద్ర కార్యాలయాన్ని ఏపీ సీఆర్‌డీఏ అధికారులు కూల్చివేశారు. సీతానగరం బోట్ యార్డు కాంపౌండ్‌లోని ఆర్ఎస్ నెం. 202-ఏ-1లో అక్రమంగా 870.40 చదరపు మీటర్ల స్థలంలో అక్రమంగా ఆక్రమించబడిందని ఆరోపిస్తూ నిర్మాణంలో ఉన్న వైసీపీ కార్యాలయ భవనం కూల్చివేత చేపట్టారు. శనివారం తెల్లవారుజామున పోలీసుల సమక్షంలో ఏపీసీఆర్‌డీఏ అధికారులు జేసీబీలతో కూల్చివేశారు.
అయితే ఈ పరిణామాలపై జగన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. చంద్రబాబుపై విమర్శలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ కక్షసాధింపు చర్యలకు దిగిన చంద్రబాబు తన దమనకాండను మరోస్థాయికి తీసుకెళ్లారని విమర్శించారు. ఒక నియంతలా తాడేపల్లిలో దాదాపు పూర్తికావొచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని బుల్డోజర్లతో కూల్చివేయించారని అన్నారు. హైకోర్టు ఆదేశాలనూ బేఖాతరు చేశారని.. రాష్ట్రంలో చట్టం, న్యాయం పూర్తిగా కనుమరుగైపోయాయని అన్నారు.
ఎన్నికల తర్వాత చోటుచేసుకుంటున్న హింసాత్మక ఘటనలతో చంద్రబాబు రక్తాన్ని పారిస్తున్నారని ఆరోపించారు. తాజాగా ఈ ఘటన ద్వారా ఈ ఐదేళ్లపాటు పాలన ఏవిధంగా ఉండబోతుందనే హింసాత్మక సందేశాన్ని ఇవ్వకనే ఇచ్చారని అన్నారు. ఈ బెదిరింపులకు, ఈ కక్షసాధింపు చర్యలకు వైసీపీ తలొగ్గేది లేదని, వెన్నుచూపేది అంతకన్నా లేదని జగన్ అన్నారు. ప్రజల తరఫున, ప్రజలకోసం, ప్రజలతోడుగా గట్టిపోరాటాలు చేస్తామని చెప్పారు. దేశంలోని ప్రజాస్వామ్య వాదులంతా చంద్రబాబు దుశ్చర్యల్ని ఖండించాలని కోరుతున్నట్టుగా తెలిపారు.
ఇదిలాఉంటే, మరోవైపు ఈ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే వైసీపీ ఏపీ హైకోర్టును ఆశ్రయించింది. విచారణ పూర్తయ్యే వరకు భవన నిర్మాణంపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వం, సీఆర్‌డీఏలకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఏపీ హైకోర్టులో వైఎస్ఆర్‌సీపీ రిట్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే ఇందుకు సంబంధించి హైకోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా ఈ కూల్చివేత చేపట్టారని వైసీపీ చెబుతోంది. కూల్చివేత కార్యకలాపాలను నిలిపివేయాలని కోర్టు ఆదేశించింది.. ఈ ఉత్తర్వును వైఎస్సార్సీపీ తరవు న్యాయవాది సీఆర్‌డీఏ కమిషనర్‌కు తెలియజేశారు. అయినప్పటికీ సీఆర్‌డీఏ కూల్చివేత చేపట్టింది. ఇది కోర్టు ధిక్కారానికి సమానం అని వైసీపీ ఒక ప్రకటనలో పేర్కొంది.
అయితే నిర్మాణంలో ఉన్న వైసీపీ కేంద్ర కార్యాలయం ఇప్పటికే ఫస్ట్ ఫ్లోర్ శ్లాబ్ పూర్తైందని, రెండో ఫ్లోర్ శ్లాబ్‌కు ముమ్మరంగా ఏర్పాటు జరుగుతున్నాయని.. ఈ సమయంలో ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కూల్చివేత చేపట్టిందని వైసీపీ ఆరోపిస్తుంది. హైకోర్టు ఆదేశాలను ఏపీసీఆర్‌డీఏ అధికారులు బేఖాతారు చేశారని కూడా ఆరోపణలు చేస్తుంది.

# అసెంబ్లీకి వైసీపీ డుమ్మా

● స్పీకర్ ఎన్నికకూ హాజరు కాని సభ్యులు ● ఇప్పటికే పులివెందుల వెళ్లి పోయిన మాజీ సిఎం జగన్ ● జగన్ బాటలోనే పయనించిన వైసిపి సభ్యులు ● మిగిలిన 10 మంది సభ్యులు కూడా సభకు రాని వైనం



అమరావతి ... ఆంధ్రప్రదేశ్ రెండో రోజు అసెంబ్లీ సమావేశాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డుమ్మా కొట్టింది. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో తొలిరోజు మాత్రమే వైసీపీ సభ్యులు హాజరయ్యారు. వైసీపీ అధినేతతోపాటు గెలుపొందిన 11 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వైఎస్ జగన్ అసెంబ్లీలో ఉండకుండా ఆయన చాంబర్కు వెళ్లిపోయారు. అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో తన ఛాంబర్‌లో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో అసెంబ్లీకి వెళ్లాలా? వ్దా? అనే అంశంపై వైసీపీ అధినేత జ్లు తేల్చేశారు. అయితే అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకూడదని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వైఎస్ జగన్ అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకుండా శనివారం పులివెందుల పర్యటనకు వెళ్లిపోయారు. దీంతో రెండోరోజు అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ డుమ్మా కొట్టినట్లు అయ్యింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న రెండోరోజు అసెంబ్లీ సమావేశానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డుమ్మా కొట్టేసింది. రెండు రోజుల అసెంబ్లీ సమావేశాలకు తొలిరోజు హాజరైన వైసీపీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి అనంతరం సభ నుంచి వెళ్లిపోయారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు కేటాయించిన ఛాంబర్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంతరం అసెంబ్లీ సమావేశాలకు వెళ్లే అంశంపై చర్చించగా.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిర్ణయం వైఎస్ జగన్‌కే వదిలేశారు. దీంతో వైఎస్ జగన్ అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకూడదని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే రెండోరోజు అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ సభ్యులు గైర్హాజరైనట్లు తెలుస్తోంది.



# అమరావతికే ప్రాధాన్యత

● ఆర్థిక మంత్రుల సమావేశంలో పయ్యావుల కేశవ్ ● విభజన హామీల అమలుకు నిధులు కేటాయించాలని వినతి ● విభజన చట్టాన్ని గౌరవించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ ● పోలవరం త్వరితగతిన నిర్మాణానికి సహకారించాలి ● కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌ను కోరిన ఏపీ ఆర్థిక మంత్రి

అమరావతి : దేశంలోని అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఈరోజు కీలక సమావేశం నిర్వహించారు. బడ్జెట్‌కు ముందు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి, వారికి కావాల్సిన నిధులు, వేటికి ఎంత నిధులు కావాలని అన్న అంశాలపై చర్చించడానికి కేంద్ర మంత్రి ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాల ఆర్థిక మంత్రులు ఏపీ పయ్యావుల కేశవ్, తెలంగాణ భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడారు. అమరావతికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో 54శాతం ఓట్లతో 164 స్థానాల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది టీడీపీ కూటమి. రాష్ట్ర అభివృద్ధి తమతోనే సాధ్యమని నమ్మ ఎనలేని నమ్మకంతో రాష్ట్ర ప్రజలు మాకు అధికారం అప్పగించారు. కాబట్టి రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత మాపై ఎంతో ఉంది. తూతూ మంత్రంగా ఏ పనులను చేసే యోచన కూడా లేదు. అన్ని రంగాల అభివృద్ధి దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం. కాబట్టి రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం ప్రభుత్వం మాకు పెద్దయెత్తున సహాయ సహకారాలు అందించాలి అని కోరారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గత ఐదేళ్లలో అధఃపాతాళానికి వెళ్లింది. దానిని తిరిగి గాడిలో పెట్టడానికి, రాష్ట్ర ఆర్థిక స్థితిని మెరుగు పరచడానికి కేంద్ర సహకారం ఎంతో అవసరం. రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం. అమరావతి నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. కావున ఆర్థిక సంవత్సరం 2024-2025 బడ్జెట్‌లో అమరావతికి రూ.15 వేల కోట్లు కేటాయించాలి. దాంతో పాటుగా రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేయాలని నిశ్చయించుకున్నాం. ఇందుకు కూడా కేంద్రం సహకరించి నిధులు కేటాయించాలి అని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక రంగం ఉందా అన్న పరిస్థితులు ఉన్నాయి. ఆ రంగాన్ని తిరిగి ప్రగతి బాటలో నడిపించాలి. అందుకు కేంద్రం తోడ్పాటు అందించాలి. విశాఖ-చెన్నై కారిడార్ సహా పారిశ్రామిక నోడ్స్‌ను అభివృద్ధి చేయాలి. మెటా టెక్స్‌టైల్స్ పార్క్, మెగా ఆక్వా పార్క్ అభివృద్ధికి సహాయం అందించాలి. 2014 ఆంధ్రప్రదేశ్ వునర్విభజన చట్టంలో పేర్కొన్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. దాంతో పాటుగా విభజన చట్టంలోని హామీల అమలు కేంద్రం చొరవ తీసుకుని సహకారం అందించాలి అని కోరారు పయ్యావుల కేశవ్.

# అసెంబ్లీలో చర్చలు ప్రజల మనోభావాలను ప్రతిఫలించాలి

● గత ప్రభుత్వం మాదిరి బూతులు, వ్యక్తిగత దూషణలకు తావివ్వని చర్చలు సాగాలి ● గెలుపును తీసుకున్నంత సులభంగా, వైసీపీ ఓటమిని తీసుకోలేకపోయింది ● ప్రజా సమస్యలపై సహేతుక చర్చలతో వాదనలు హద్దు దాటకుండా చూడాలి ● శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగానికి స్ఫూర్తిగా సభ నడవాలి ● స్పీకర్ ఎన్నిక అనంతరం శాసనసభలో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



వెలగపూడి, ప్రతినిధి : ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల ఆమోదం పొంది సభలో కొలువు తీరిన వారంతా శాసనాలు రూపొందించడానికే తప్ప ఉల్లంఘించడానికి కాదు. ఓ విధానం లేదా చట్టం మీద చర్చ సందర్భంగా విభేదించడం, వాదించడం, అర్థవంతంగా దాన్ని ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పడం ఆమోదం పొందడం అనేవి ప్రజాస్వామానికి మౌలికమైన వునాదులు. విబేధించడం అంటే ద్వేషించడం కాదు... వాదించడం అంటే కొట్టుకోవడం కాదు.. విభేదించడం, వాదించడం అనేవి చర్చను మరింత ఉన్నత దశకు తీసుకెళ్లేలా ఉండాల'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. వైసీపీ నాయకులు విజయాన్ని తీసుకున్నంత సులభంగా ఓటమిని తీసుకోలేకపోయారు. అందుకే ప్రజా సమస్యలను పూర్తి స్థాయిలో చర్చించే శాసనసభకు రెండో రోజే హాజరు కాలేదన్నారు. ప్రజా సమస్యలు వినిపించేందుకు వేదిక అయిన శాసనసభను గత ప్రభుత్వం వ్యక్తిగత దూషణలు, బూతులతో అగౌరవపరిచింది. అందుకే ప్రజలు వాళ్లను 11 సీట్లకు పరిమితం చేశారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ 16వ శాసన సభాపతిగా నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికను ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి సభలో అధికారికంగా ప్రకటించారు. అనంతరం ఆయనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సభాపతి స్థానంలో కూర్చో బెట్టారు.
ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ తొలిసారి శాసన సభలో మాట్లాడారు. అయ్యన్న పాత్రుడు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి. నర్సీపట్నం నియోజకవర్గం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఒకసారి లోక్ సభ సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. సాంకేతిక విద్య, రహదారులు-భవనాలు, అటవీ, పంచాయతీరాజ్ శాఖల మంత్రిగా గతంలో పనిచేశారు. పార్లమెంటులో ఉత్తరాంధ్ర గొంతు వినిపించారు. అలాంటి వ్యక్తి స్పీకర్ గా బాధ్యతలు స్వీకరించడం చాలా ఆనందంగా ఉంది. ఇన్ని దశాబ్దాల్లో ఆయనలోని వాడి, వేడి, ఘాటైన వాగ్దాటిని ప్రజలు చూశారు. ఇకపై ఆయన హుందాతనాన్ని రాష్ట్ర ప్రజలంతా చూస్తారు.

***భావంలో ఉండే తీవ్రత భాషలో ఉండాల్సిన అవసరం లేదు***

గత ప్రభుత్వం వ్యక్తిగత దూషణలతో రాష్ట్ర వురోభివృద్ధిని ఆపేసింది. భాషా నియంత్రణ శాసన సభ నుంచే మొదలు కావాలి. గౌరవ స్పీకర్ ఆ బాధ్యతను తీసుకోవాలి. సభలో చిన్నా పెద్ద నాయకుడనే తేడా లేకుండా వ్యక్తిగత దూషణలు గత సభలో చూసి ప్రజలతో పాటు నాకు బాధేసింది. ముఖ్యంగా ఆడబిడ్డలు గత ప్రభుత్వ హయాంలో నలిగిపోయారు. ఏదైనా ప్రజా సమస్య మీద మాట్లాడితే సోషల్ మీడియాలో వ్యక్తిగత జీవితాలపై బురద జల్లే కార్యక్రమం జరిగేది. మీ హయాంలో అలాంటి చర్యలు ఆగిపోవాలి. చర్చల్లో సంస్కారహీనమైన భాష, భావాలు ఉండకూడదని కోరుకుంటున్నాను. దాని నియంత్రణ సభ నుంచే మొదలవ్వాలి. భావంలో ఉండే తీవ్రత భాషలో ఉండాల్సిన అవసరం లేదు. భాష మనుషులను కలపడానికి తప్ప విడగొట్టడానికి కాదు. భాష సమస్యలను పరిష్కరించడానికి తప్ప విద్వేషాలు రేపడానికి కాదు. ఎంతటి జటిలమైన సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కరించ వచ్చు అని ఈ సభ నిరూపించాలి. భావాన్ని బలంగా తెలియజేయాలంటే దానిలో అసభ్యత లేకుండా మానవీయతతో ప్రజలందరికీ అర్థం అయ్యేలా చెప్పాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లు ఈ సభ భవిష్యత్ కు ప్రమాణీకం కావాలి. రాష్ట్ర దిశ మార్చే వేదికగా మారాలి. సభా సమయం రాష్ట్ర వురోభివృద్ధికి ఉపయోగపడాలి
భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు మన ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుతోనే మొదలైంది. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు బలిదానంతో రాష్ట్రం ఆవిర్భవించింది. 56 రోజుల పాటు తిండితిప్పలు మానేసి ఆయన నరకం అనుభవించారు. ఆయన త్యాగాన్ని గుర్తుంచుకుంటూ సభను ప్రతీ నిమిషం రాష్ట్ర వురోభివృద్ధికి ఉపయోగపడేలా ఉపయోగించుకోవాలి. సభలో వాదోపవాదాలు హద్దులు దాటకుండా చూడాలి. ఎట్టి పరిస్థితుల్లో వ్యక్తిగత దూషణకు తావివ్వకూడదు. గత ప్రభుత్వం మాదిరి తిట్లు, బూతులు, వ్యక్తిగత దూషణలకు పరిమితమైతే శ్రీ పొట్టి శ్రీరాములు గారి త్యాగాన్ని అవమానించినట్లే. అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో విలువలతో కూడిన సత్సంప్రదాయాలకు తెరలేపుతూ సభను నడుస్తుందని, ఈ విలువైన ఐదేళ్లు రాబోయే తరాలకు గొప్ప భవిష్యత్తును ఇచ్చేలా, అన్నం పెట్టే రైతులకు అండగా నిలిచేలా, మహిళలకు భద్రత కల్పించేలా, ప్రభుత్వ ఉద్యోగులకు భరోసానిచ్చేలా, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు వేసేలా ఉంటుందని ఆకాంక్షిస్తున్నానన్నారు.



• సీఐకి ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్న ఉప సిఎం • రోడ్డుపై సమస్యలు కనుక్కుని అక్కడే పరిష్కారాలు


## మిస్సింగ్ కేసుపై రంగంలోకి దిగిన మంత్రి పవన్



అమరావతి : ఓ బాలిక మిస్సింగ్ కేసులో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా రంగంలోకి దిగారు. విజయవాడలో చదువుకుంటున్న తన కుమార్తె మైనర్ అని ఆమెను ప్రేమ పేరిట ట్రాప్ చేసి కిడ్నాప్ చేశారని, గత తొమ్మిది నెలలుగా ఆమె జాడ తెలియడం లేదని భీమవరం నుంచి వచ్చిన శివకుమారి అనే బాధితురాలు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముందు కన్నీటితో మొరపెట్టుకుంది. మాచవరం పోలీస్ స్టేషన్‌లో దీనిపై ఫిర్యాదు చేశామని, తమ కూతురు జాడ తెలిసినా పోలీసులు స్పందించడం లేదని వేదన చెందా రు. జాడ తెలిశాక కూడా తమ బిడ్డను తమకు అప్పగించడం లేదని ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని పరిశీలిం చిన వెంటనే, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాచవరం సీఐకి ఫోన్ చేసి కేసు వివరాలు తెలుసుకున్నారు. దీనిపై చర్యలకు ఆదేశించారు. పార్టీ నాయకులను, బాధితులను పార్టీ ఆఫీస్ వాహనంలోనే మాచవరం పోలీస్ స్టేషన్‌కు పంపించారు.

## నా రాజకీయ జీవితంలో
# ఇలాంటి నేతను చూడలేదు

• కనీసం సభ మర్యాద  తెలియని వ్యక్తి జగన్ • స్పీకర్ ఎన్నిక సమయంలో విపక్షం ఉండటం అనేది సభా సాంప్రదాయం • అయినా వైసిపి ఎమ్మెల్యేలు రాకపోవటం వారి విజ్ఞతా వ్యవహారం • మాజీ సిఎంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు షాకింగ్ కామెంట్స్



అమరావతి: మాజీ సీఎం జగన్‌కు కనీసం సభ మర్యాద కూడా లేదని.. తన రాజకీయ జీవితంలో ఇలాంటి నేతను ఎప్పుడు చూడలేదని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు.స్పీకర్ ఎన్నిక సమయంలో విపక్షం ఉండటం అనేది సభా సాంప్రదాయమని తెలిపారు. నిన్న వారి పార్టీ నేతలకు కూడా శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి కేశవ్ కూడా చెప్పారని గుర్తుచేశారు. అయినా ఈ రోజు జగన్, వారి ఎమ్మెల్యేలు రాకపోవడం అతనికి సభ పట్ల ఏం మర్యాద ఉందనేది తెలుస్తుందని అన్నారు. అందుకనే ప్రజలు అతని స్థానం ఏమిటో చూపించారన్నారు. సభకు వచ్చి సంప్రదాయాలను గౌరవించి, ప్రజా సమస్యలను లేవనెత్తి మాట్లాడితే అతనికే మంచిదన్నారు. తాము మాత్రం సభా గౌరవాన్ని పెంచి చూపుతామని పునరుద్ఘాటించారు. ఇది కౌరవ సభ కాదు... సభకు హుందాతనం ఉందని తెలిపారు. కానీ గత సభలో వాళ్లు కౌరవుల్లా వ్యవహరించారని మండిపడ్డారు. అందరి సహకారంతో సభను సజావుగా నడిపి హుందాతనాన్ని, సభా గౌరవాన్ని పెంచుతామని అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి సంతకం అసెంబ్లీలో ఏబీఎన్‌పై ఉన్న నిషేధాన్ని తొలగించడాన్ని సంతోషంగా ఉందని తెలిపారు. తొలగించడం సంతోషంగా ఉందని శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. పత్రికా స్వేచ్ఛను కూడా హరించే విధంగా గత పాలకులు వ్యవహరించారని మండిపడ్డారు. అందుకనే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలో ఆ నిషేధాన్ని తొలగించామని స్పష్టం చేశారు. స్పీకర్ పదవి బాధ్యతతో కూడుకున్నదని తెలిపారు. దీనిని సమర్థవంతంగా నిర్వహించి సభా గౌరవాన్ని పెంచుతామని ఉద్ఘాటించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఈ సభలో కన్నీళ్లు పెట్టిన రోజే వైసీపీ పతనం ప్రారంభం అయిందని చెప్పామని అన్నారు. అందుకనే వై నాట్ 175 అంటే దేవుడు, ప్రజలు కలిసి 11 స్థానాలు ఇచ్చి పక్కన పెట్టేశారని చెప్పుకొచ్చారు. చివరకు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా పక్కన పెట్టేశారన్నారు. జగన్‌కు ప్రతిపక్ష నేత హోదా లేకపోయినా వైసీపీ నేతలు అడిగారని చంద్రబాబు నాయుడు ఔదర్యంగా వ్యవహరించారని చెప్పారు. ఆయన వాహనాన్ని ప్రధాన ద్వారం వద్దకు తీసుకున్నారన్నారు. మంత్రులు తర్వాత ఆయనతో ప్రమాణం చేయించారని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

## రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రిగా గొట్టిపాటి రవి కుమార్



• మూడు కీలకమైన దస్త్రాలపై సంతకాలు • 40,336 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు దస్త్రంపై తొలి సంతకం • ప్రభుత్వ కార్యాలయాలకు దశల వారీగా సోలార్ విద్యుత్ కనెక్షన్లకు రెండో సంతకం • ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకంలో ఇంటింటికి మూడు కిలోవాట్ల సోలార్ విద్యుత్‌పై మూడో సంతకం • దేశంలోనే ఆదర్శవంతమైన విద్యుత్ శాఖగా ఏపీని తీర్చిదిద్దుతాం • గత ప్రభుత్వంలో విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం • మీడియాతో రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవి కుమార్

సూర్యప్రతినిధి, ఒంగోలు : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిగా గొట్టిపాటి రవి కుమార్ బాధ్యతలు స్వీకరించారు. శనివారం అమరావతి రాష్ట్ర సచివాలయంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన గొట్టిపాటి రవి కుమార్ మూడు కీలకమైన దస్త్రాలపై సంతకాలు చేశారు. తొలి సంతకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా 40వేల 336 వ్యవసాయ విద్యుత్ కనక్షన్లు మంజూరుపై, రెండో సంతకం ప్రభుత్వ కార్యాలయాలకు దశలవారీగా సోలార్ విద్యుత్ కనెక్షన్ల మంజూరుపై, మూడో సంతకం ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో ఇంటింటికి మూడు కిలోవాట్ల సోలార్ విద్యుత్ అందించే కార్యక్రమానికి సంబంధించిన దస్త్రంపై సంతకాలు చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ తనకు విద్యుత్ శాఖ మంత్రిగా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రీతిలో విద్యుత్‌ను అందించేందుకు విద్యుత్ సరఫరా డిమాండ్లపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని స్పష్టం చేశారు. దేశంలో విద్యుత్ సంస్కరణలకు ఆద్యుడు చంద్రబాబు నాయుడని ఆయన తీసుకు వచ్చినన్ని విద్యుత్ సంస్కరణలు మరెవరూ తీసుకురాలేదని అన్నారు. దేశంలోనే ఉత్తమ విద్యుత్ శాఖగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖను తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా ప్రయత్నం చేస్తానని విద్యుత్ శాఖ గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి విద్యుత్ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన రీతిలో సేవలు అందించే విధంగా పనిచేయాలని మంత్రి రవికుమార్ ఆకాంక్షించారు. గత ప్రభుత్వం విద్యుత్ శాఖను నిర్వీర్యం చేయడమే గాక 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిందని ఆరోపించారు. ముఖ్యమంత్రితో చర్చించి అవసరాన్నిబట్టి విద్యుత్తు చార్జీల పెంపుదలపై నిర్ణయం తీసుకుంటామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అనంతరం ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసన సభ్యులు, మంత్రులు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, బంధుమిత్రులు పుష్పగుచ్చాలతో అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమచ సచివాలయాలు, వాలంటీర్ల శాఖామంత్రి డాక్టర్ డోల బాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ మంత్రి అనగాని సత్య ప్రసాద్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల ఎమ్మెల్యే వి. నరేంద్ర వర్మ, ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసన సభ్యులు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, కందుకూరు శాసన సభ్యులు నాగేశ్వరరావు, సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్, పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, కనిగిరి శాసన సభ్యులు డా. ఉగ్ర నరసింహారెడ్డి, చీరాల శాసన సభ్యులు ఎంఎం కొండయ్య, ప్రకాశం జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, పలువురు ఇతర ప్రజాప్రతినిధులు, ఇంధనశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ కాన్వాయ్‌కి తృటిలో తప్పిన ప్రమాదం

• నరసరామ్ పల్లి వద్ద కాన్వాయ్‌లో వాహనాలు ఢీ • ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు



కడప.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ కాన్వాయ్‌కి తృాఎటిలో ప్రమాదం తప్పింది. కడప విమానాశ్రయం నుంచి పులివెందులకు వెళ్ళుతుండగా నరసరామ్ పల్లి వద్ద కాన్వాయ్‌లో వాహనాలు ఢీ కొన్నాయి. ప్రజల కోసం అకస్మికంగా జగన్ కాన్వాయ్ ఆపారు. ఈ క్రమంలోనే కాన్వాయ్‌లో ఉన్న ఫైర్ ఇంజన్ వాహనాన్ని ప్రైవేట్ వాహనం ఢీ కొట్టింది. అయితే ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత తిరిగి మళ్లీ పులివెందులకు బయలు దేరారు మాజీ సీఎం జగన్. అయితే ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇకపోతే వైసీపీ అధినేత వైఎస్ జగన్ తన సొంత నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా తాడేపల్లిలోని తన నివాసం నుంచి ఉదయం 10.30 గంటలకు గన్నవరం విమానాశ్రయం బయలుదేరారు. అక్కడ నుంచి కడప విమానాశ్రయం చేరుకున్నారు. అక్కడ నుంచి కాన్వాయ్‌గా సొంత నియోజకవర్గం పులివెందులకు బయలుదేరారు. ఇకపోతే సీఎం వైఎస్ జగన్ మూడు రోజులపాటు పులివెందులలోనే ఉండనున్నారు.

# వైఎస్ షర్మిలను మార్చండి



• షర్మిల నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి • కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలి  పోస్ట్ మారే అవకాశాలు • పార్టీలోనూ షర్మిల, ఆమె అనుచరులు క్విడ్ ప్రోకో తరహా వ్యవహారాలు • అధిష్టానం అందించిన నిధుల్లో కూడా భారీగానే గోల్‌మాల్ ఆరోపణలు • పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, రాకేష్ రెడ్డి ఫిర్యాదులు

అమరావతి.. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామాలు చోటు చేసుకోనున్నాయా? పార్టీని అసంతృాఎప్తి జ్వాలలు అతలాకుతలం చేస్తున్నాయా? షర్మిల నాయకత్వంపై తీవ్ర అసంతృాఎప్తి వ్యక్తం అవుతుందా? ఈ వ్యవహారం పార్టీ పెద్దల దాకా వెళ్లిందా? అంటే అవుననే చెప్పాల్సిన పరిస్థితి ఉంది. దానికి తోడు తాజాగా పార్టీలో సంభవిస్తున్న పరిణామాల దృాఎష్ట్యా అతి త్వరలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ షర్మిల పోస్ట్ మారే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. రాష్ట్ర అధ్యక్షురాలి పోస్ట్ నుంచి తొలగించి షర్మిలకు ఏ బాధ్యతలు కట్టబెట్టచ్చు అన్న అంశాలపైన పార్టీ వర్గాల్లో కూడా తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ వాదనలను తాజాగా షర్మిల నాయకత్వంపై అసంతృాఎప్తి వ్యక్తం చేస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, రాకేష్ రెడ్డి.. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు ఫిర్యాదు మరింత బలోపేతం చేస్తోంది. ఇందులో షర్మిల తీరు ఏమాత్రం బాగోలేదని వారు వివరించారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో కూడా ఆమె, ఆమె అనుచరగణం వివక్షను చూపారాని ఆరోపించారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల అభ్యర్థుల ఎంపిక అంశంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లో ఏమాత్రం పాదర్శకత లేదు. ఈ విషయంలో షర్మిల, ఆమె అనుచరులు క్విడ్ ప్రోకో తరహాలో వ్యవహరించారు. వీరి ఒంటెద్దు పోకడల ప్రభావం ఎన్నికల్లో పార్టీ పర్ఫార్మెన్స్‌పై తీవ్రంగానే పడింది. అందుకే ఒక్క స్థానంలో కూడా గెలవడం తర్వాత ఆధిక్యంలోకి వచ్చిన దాఖలాలు కూడా లేవు అని తమ ఫిర్యాదులో ఆక్రోశం వ్యక్తం చేశారు. అంతేకాకుండా అభ్యర్థులకు కాంగ్రెస్ అధిష్టానం అందించిన నిధుల్లో కూడా భారీగానే గోల్‌మాల్ జరిగిందని ఆరోపించారు.

వైఎస్ షర్మిల రెడ్డిని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఎంపిక చేసినట్లు పార్టీ ప్రకటిస్తే రాష్ట్రంలో పార్టీ బలోపేతం సాధ్యమవుతుందని, ఆ దిశగా పార్టీని నడిపించడంలో షర్మిల నిర్ణయాలు సహాయ పడతాయని ఎంతో నమ్మకం పెట్టుకున్నామని చెప్పారు వారు. కానీ షర్మిల సొంత నిర్ణయాలు తీసుకుంటూ ఒంటెద్దు పోకడతో పార్టీకి తీవ్ర నష్టం కలిగించారని విమర్శించారు. ఆఖరికి బీఫామ్‌ల విషయంలో కూడా షర్మిల అవినీతి చేశారని, పార్టీని నమ్ముకుని పని చేసిన వారికి అన్యాయం చేస్తూ తనపై పార్టీ హైకమాండ్ పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేశారని మండిపడ్డారు.

సమర్థులైన నేతలకు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో అవకాశం దక్కలేదు. రాష్ట్రంలో పార్టీకి తీవ్ర నష్టం జరగడానికి షర్మిల ప్రధాన కారణం. షర్మిల అవగాహన రాహిత్యం పార్టీ కేడర్, నేతలు అందరినీ నిరాశకు గురి చేసింది. షర్మిల అనునాయుల్లో తెలంగాణకు చెందిన కొందరు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అభ్యర్థులకు టికెట్లు ఇచ్చే విషయంలో జోక్యం చేసుకున్నారు. తమకు డబ్బులు ఇచ్చిన వారికే బీఫామ్‌లను కేటాయించేలా పావులు కదిపారు. సమర్థులైనా వారు కోరినంత డబ్బు చెల్లించకుంటే మూల కూర్చోవడమే అని సుంకర పద్మశ్రీ ఆరోపించారు. టికెట్ల ఎంపిక విషయంలో సీడబ్ల్యూసీ సభ్యులు, సీనియర్లు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, డీసీసీ ప్రెసిడెంట్ల సూచనలను షర్మిల తుంగలోతొక్కారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీలో నిజమైన కార్యకర్తలకు తీవ్ర అన్యాయం జరిగింది. అధిష్టానం అభ్యర్థుల కోసం ఇచ్చిన నిధులు దారి మళ్లాయి అని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. పార్టీకి షర్మిల నమ్మక ద్రోహం చేశారు. కాబట్టి ఆమె వెంటనే అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలిఅని వారు డిమాండ్ చేశారు. కష్టకాలంలో కూడా పార్టీ జెండాను భుజాన మోసిన కార్యకర్తలను టికెట్లు ఇవ్వకుండా రోడ్డున పడేశారు అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహానేత వైఎస్ఆర్ కడుపున పుట్టిన జగన్, షర్మిల ఇద్దరూ తమ వ్యవహార శైలితో కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేశారని ధ్వజమెత్తారు పద్మశ్రీ. షర్మిల వ్యవహార శైలితో పార్టీకి ఒరిగిందేమీ లేదని, అంతా నష్టమే జరిగిందని మండిపడ్డారు.




## అధికార పక్షం, ప్రతిపక్షం రెండూ మనమే



అమరావతి ముగిసిన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తొలిసారి శాసనసభలో ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ప్రసంగించారు. ఈ సందర్భంగా లోకేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన తొలి స్పీచ్ లోనే లోకేష్ అద్భుతంగా మాట్లాడిన వైనంపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఈ సభలో ప్రతిపక్షం లేదని, స్వపక్షమే ప్రతిపక్షంలా మారి ప్రజా సమస్యలపై సభ లోపల, బయట చర్చించాలని లోకేష్ చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. 43 ఏళ్లుగా టీడీపీలోనే కొనసాగుతూ అయ్యన్న పాత్రుడు రాజకీయాల్లో ఉన్నారని, ఆయన ఆధ్వర్యంలో సభను గౌరవప్రదంగా నడుపుదామని పిలుపునిచ్చారు. అయ్యన్నపాత్రుడితో కలిసి పనిచేసే అవకాశం తనకు దక్కడం తన అదృాఎష్టం అని అన్నారు. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవాలని, తనకు ఆయన ఎన్నోసార్లు అమూల్యమైన సలహాలు సూచనలు ఇచ్చారని అన్నారు. అయ్యన్నపాత్రుడు అంటే అందరి పాత్రుడు అని, ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి అని చెప్పారు. వైసీపీ పాలనలో అయ్యన్నపై కక్ష సాధించారని, 23 కేసులు పెట్టినా ఆయన భయపడలేదని ప్రశంసించారు. అలుపెరగకుండా పోరాటం చేశారని ప్రశంసించారు. 7 సార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎంపీగా గెలిచి టీడీపీ సీనియర్ నేతగా ఉన్నారని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో సభా గౌరవం మసకబారిందని, సభ ప్రతిష్ట పెరిగేలా సభ్యులకు దిశా నిర్దేశం చేయాలని అయ్యన్నపాత్రుడును లోకేష్ కోరారు.

## 24న ఏపీ కేబినెట్ సమావేశం



అమరావతి: ఈ నెల 24వ తేదీన ఏపీ కేబినెట్ సమావేశం జరుగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు తొలి కెబినెట్ సమావేశాన్ని ఎన్డీఏ ప్రభుత్వం నిర్వహించనుంది. ప్రభుత్వ ప్రాధాన్యతలపై సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేయనున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు, రాజధాని, పోలవరం నిర్మాణాలపై తొలి కెబినెట్‌లో కీలక చర్చ నిర్వహించారు.మొత్తం ఎనిమిది శాఖలపై శ్వేత పత్రాల విడుదలపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రత్యేకంగా కేబినెట్ చర్చించనున్నట్టు సమాచారం. ఇప్పటికే ఏపీకున్న అప్పులపై కొత్త ప్రభుత్వం ప్రాథమిక సమాచారం తెప్పించుకుంది. రూ. 14 లక్షల కోట్లపైగా ఏపీకి అప్పుల భారం ఉందని ప్రభుత్వానికి సమాచారం వచ్చింది. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి వ్యవహారాలపై విచారణ చేపట్టే అంశంపై కేబినెట్లో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## పెండింగ్ విమానాశ్రయాలను రెండేళ్లలో పూర్తి చేస్తాం



అమరావతి: ఏపీ అసెంబ్లీ లాబీలో మంత్రి నారా లోకేశ్‌ను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కలిశారు. ఇరువురు నేతలు అప్యాయంగా ఆలింగనం చేసుకుని కొద్దిసేపు ముచ్చటించుకున్నారు. ఏపీలో పెండింగ్‌లో ఉన్న ఎయిర్‌పోర్టుల పని ఎప్పటిలోగా పూర్తి చేస్తారని రామ్మోహన్ నాయుడుని మంత్రి లోకేశ్ అడగ్గా.. రెండేళ్లలో పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి చెప్పారు. రెండేళ్లా.. ఇంకా త్వరగా పూర్తి చేయాలని లోకేశ్ కోరగా ప్రయత్నిస్తామని తెలిపారు.

## రాష్ట్ర భవిష్యత్ ధ్యేయంగా పని చేద్దాం



అమరావతి..2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అత్యధిక మెజార్టీ ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకునే విధంగా రాష్ట్ర భవిష్యత్ ధ్యేయంగా పని చేసి ఉమ్మడి నెల్లూరు జిల్లాను సమగ్రాభివృాఎద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. తాడేపల్లిలోని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి నివాసంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాల మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, అన్నీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలంతా కలిసి శనివారం వీపీఆర్తో బేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా సమగ్రాభివృాఎద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ఉమ్మడి జిల్లాలో చేపట్టాల్సిన అభివృాఎద్ధి కార్యక్రమాలపై మాట్లాడుకున్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, వారి ద్వారా కూడా సూచనలు, సలహాలు తీసుకుని ఆయా సమస్యల పరిష్కారంతో పాటు సుపరిపాలన అందించేదిశగా ముందుకు సాగాల్సిన ఆవశ్యకతపై డాక్టర్ పొంగూరు నారాయణ చర్చించారు. తాడేపల్లిలో ఎంపీ వీపీఆర్ నివాసంలో బేటీ అయిన వారిలో వేమిరెడ్డితో పాటు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృాఎష్ణారెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృాఎష్ణ, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఉన్నారు.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

పటాన్‌చెరు & రామచంద్రాపురం సర్కిల్ - 23 శేరిలింగంపల్లి జోన్
సంక్షిప్త టెండరు ప్రకటన

నిట్ నెం.Engg-04/GHMC/PTC-C-22/2024-25, తేదీ: 22-06-2024
**పని పేరు:** 1 నం. చైన్‌లింక్ మెష్ 1 నెం. మాన్‌సూన్ స్టాటిక్ టీమ్ కోసం లేబర్ ఎక్విప్‌మెంట్‌ని నిమగ్నం చేయడం. **అంచనా వ్యయం :18.50 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ మరియు సమయం :** 23-06-2024 ఉ॥ 10.30 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం:** 26-06-2024 మ॥ 3.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పటాన్‌చెరు సర్కిల్ - 22, ఫోన్ నెం.: 7995007417. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in పటాన్‌చెరు సర్కిల్-22 చూడవచ్చును. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పటాన్‌చెరు సర్కిల్-22 ఎస్ఎల్‌పి జోన్, GHMC
DIPR.RO.No.1022-PP/CL/Advt/1/2024-25 , Dt : 22-06-2024

**తెలంగాణ ప్రభుత్వం**
మిషన్ భగీరథ డిపార్ట్‌మెంట్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, యంబి ఇంట్రా డివిజన్, ఆదిలాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

నిట్ నెం. 01/EE/MB/ADBD/2024 -25, తేదీ: 21-06-2024
మొత్తం పనుల సంఖ్య **(02)** పనుల పేరు: **భీమ్‌సారి** (H) **వద్ద డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌కు పెంపుదల మరియు ఆదిలాబాద్ మండల** GP గ్రాంట్- **SDF 2023-24**, ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం ECV: 6.67 లక్షలు మరియు 8.16 లక్షలతో టెండరు ఆహ్వానించారు సంతకం. టెండరుదారులు 23.06.2024 సా॥05.00 గంటల నుండి టెండర్ షెడ్యూల్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు మరియు ప్రతి NIT ఆన్‌లైన్‌లో ప్రచురించబడిన తేదీ నుండి చివరి తేదీ (14) పనిదినాలు. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, MB ఇంట్రా డివిజన్, ఆదిలాబాద్
DIPR.RO.No.149-DP/CL/Advt/1/2024-25 , Dt : 22-06-2024

ప్రపంచవ్యాప్తంగా 258 మిలియన్లకు పైగా వితంతువులుగా అమానవీయ పరిస్థితుల్లో జీవితాలను గడుపుతున్నారు. భారత్లోనే దాదాపు 40 మిలియన్ల వితంతువులు ఉన్నారని అంచనా. వితంతువు ఎదురైతే అశుభమని చీదరించుకునే సమాజం మనది. దురదృష్టవశాత్తు భర్తలను అకాలంలో కోల్పోయి వితంతువులుగా మారిన మహిళలు సమాజంలో మానవ హక్కుల హననం, చిన్నచూపు, సాంఘీక ఉత్సవాల నుంచి బహిష్కరణలు, పూజకు పనిరాని విధవలు, లైంగిక దాడి సమస్యలు, ఆస్తి హక్కు సమస్యలు, నిరాదరణలు, పేదరికం, ఆరోగ్య సమస్యలు, గృహ హింస, వేదింపులు, వివక్ష, న్యాయ చిక్కులు, ఆర్థిక బలహీనతలు, సామాజిక

## వితంతువుల సాంఘీక భహిష్కరణ అమానవీయం

కళంకాలు, వస్త్రధారణ పరిమితులు, కట్టు బొట్టుకు దూరం కావడం లాంటి పలు సమస్యల వలయంలో చిక్కి జీవచ్ఛవాల వలె కాలం గడపడం చూస్తున్నాం. చిన్న వయస్సులోనే భర్తలను కోల్పోయిన వితంతువుల సమస్యలు మరింత బాధాకరంగా మారాయి. భార్యను కోల్పోయిన భర్తలకు వర్తించని కట్టుబాట్లు భర్తను కోల్పోయిన భార్యకు శాపంగా మారడం మన పురుషాధిక్య సమాజంలో కొనసాగుతున్న తీవ్రమైన దురాచారమే.

వితంతువులు ఎదుర్కొంటున్న అదృశ్య సమస్యలను తీవ్రంగా భావించిన ఐరాస 2010లో నిర్వహించిన సర్వసభ్య సమావేశం తీసుకున్న ఏకగ్రీవ తీర్మానం ప్రకారం ప్రతి ఏట 23 జూన్ రోజున ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ వితంతువుల దినం (ఇంటర్నేషనల్ విడోస్ డే)" పాటించుట 2011 నుంచి ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ వితంతువుల దినం-2024 థీమ్గా "వేగవంతంగా లింగ సమానత్వ సాధన(ఆక్సిలర్టింగ్ ది అచీవ్మెంట్ ఆఫ్ జెండర్ ఈక్వాలిటీ)" పలు ప్రపంచ దేశాలకు చెందిన వితంతువులు కనీస మానవ హక్కులకు, సమాజానికి దూరంగా సమస్యలతో నిత్య సంసారం చేస్తూ, భయంకర ఒంటరితనంతో దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారు. కొందరు వితంతువులు ధైర్యంతో సమాజ కట్టుబాట్లను ఛేదించి తమ తమ రంగాల్లో రాణించి, దేశాభివృద్ధికి దోహదం చేసిన మహిళలు మన ముందు గౌరవంగా, ఆదర్శంగా నిలబడి ఉన్నారు. వితంతువుల సమస్యలు సమాజానికి కనబడవు, వారి గోడు ఎవరికీ వినబడవు. వితంతువుల పట్ల నెలకొన్న దురాచారాలు, అనారోగ్యకర హానికరమైన దురాచారాలు, అనంత అమానవీయ వివక్షలను చర్చించి సమాజాన్ని జాగృత పరచడానికి 'అంతర్జాతీయ వితంతువుల దినం' వేదికగా మారుతున్నది. వితంతువులకు చేయూత ఇవ్వడం, మేమున్నామని భరోసా గొడుగు కప్పడం, మానవ హక్కులను కల్పించడం, వివక్షను బొంద పెట్టడం, సాధారణ మహిళగా గుర్తించి మానవీయ కోణంలో పెద్ద పీట వేయడం, ఆర్థిక వెసులుబాటు కలిపించడం, విధవల ఒంటరితనాన్ని ఛేదించడం, ఉద్యోగ ఉపాధుల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించడం, విధవల మనోగతానికి విలువ ఇవ్వడం, వితంతువుల సలహాలకు విలువ ఇవ్వడం, ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం, వితంతువు యువతులకు విద్య అవకాశాలు కల్పించడం, సాధారణ ముత్తైదువ మహిళ వలె సమాన గౌరవం ఇవ్వడం, సామాజిక భద్రత కల్పించడం, కుటుంబ సభ్యులు ఆదరించడం, పునర్వివాహానికి దారులు వెతకడం, ఒంటరితనాన్ని దూరం చేయడం లాంటి అంశాలను ఊరు వాడల్లో ప్రచారం చేయడం మన కనీస బాధ్యతగా తీసుకోవాలి. నాన్నను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో మునిగి పసుపు పారాణి, మంగళ సూత్రంతో పాటు సగం బలాన్ని కోల్పోయిన అమ్మను ఆది దేవతగా చూసుకోవడం కన్న బిడ్డల బాధ్యత, ఇరుగుపొరుగు ఇంగిత జ్ఞానం అని గుర్తించాలి. వితంతువుల హక్కుల పరిరక్షణ, సామాజిక భద్రత, సమ్మిళిత అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వాలు కూడా అవసర చట్టాలు చేయడం, కఠినంగా అమలు చేయడం నిరంతరం కొనసాగాలి. వితంతువుల పిల్లలు సహితం సమాజ చిన్న చూపుకు లోను కావడం, పేదరికంలో మగ్గడం, స్థిరచరాస్తుల సమస్యలతో న్యాయ స్థానాల మెట్లు ఎక్కడం అనాదిగా మన కళ్ల ముందు జరగడం చూస్తున్నాం. యుక్త వయస్సులో భర్తలను కోల్పోయిన వితంతు యువతులకు వివాహాలకు ప్రోత్సహించడం ఒక సదాచారంగా తీసుకోవాలి. భర్తను కోల్పోయి అనంత దుఃఖంలో మునిగిన మహిళకు గోరుచుట్టుపై రోకలి పోటు వలె వితంతువని ముద్ర వేసి సమాజానికి దూరం చేయడాన్ని ముక్తకంటంతో ఎదిరించడం మన కనీస కర్తవ్యం కావాలి.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# రైలు ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు

● డార్జిలింగ్ జిల్లాలో ప్రమాదంలో పలువురు సిబ్బంది, ప్రయాణికుల మరణం ● ఆగని రైల్వే ప్రమాదాలు - ప్రయాణికుల భద్రతకై నేర్వాల్సిన పాఠాలు. ● రైల్వేలో 3,15,780 సాంక్షనై ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయండి ● బడ్జెట్ లో కోతలు, చార్జీల పెంపు, స్లీపర్ కోచ్ ల తగ్గింపు ● రైళ్ళలో రద్దీ, జాప్యం, రాయితీల ఎత్తివేత, శానిటేషన్, పార్కింగ్ దోపిడీ ● కాగ్, పార్లమెంటరీ ప్యానెల్, నిపుణుల సిఫార్సులను అమలు ఎన్నటికీ



వి. కృష్ణ మోహన్
9182189533

జూన్ 2023లో అత్యంత ఘోరమైన కోరమండల్ ఎక్స్ ప్రెస్ రైలు ప్రమాదంలో 296 మంది మరణించి 1100 మందికి పైగా గాయపడిన ఘటన మరువక ముందే దేశవ్యాప్తంగా జరుగుతున్న పలు దుర్ఘటనలను ఉద్యోగుల, ఆఫీసర్ల, పెన్షనర్ల జాతీయ నేత వి. కృష్ణ మోహన్ ప్రధాన మంత్రికి తాజాగా వ్రాసిన లేఖలో పేర్కొంటూ భద్రతా లోపాలను ఎత్తి చూపారు. నిర్వహణా లోపాలు కారణంగా రైలు ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాక్ లపై ఒత్తిడి పెరుగుతుందని, భద్రతా చర్యలు చేపట్టడం లేదని, ఒడిషా రైలు ప్రమాదం నుండి తేరుకోకముందే 40 ప్రమాదాలు జరిగాయని వివరించారు. కాంచన్జంగ ప్రమాదానికి కూడా సిగ్నల్ వ్యవస్థ పని చేయకపోవడం, కవచ్ రక్షణ వ్యవస్థ లేకపోవడమే ప్రధాన కారణాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫెడరేషన్ (సీసీజీజీఓఓ), దాని అనుబంధ గుర్తింపు పొందిన ఇండియన్ రైల్వే ప్రమోటీ ఆఫీసర్స్ ఫెడరేషన్ (ఐఆర్ పిఓఎఫ్) తదితరులు పలుమార్లు వివిధ అంశాలపై సమర్పించిన వినతి పత్రాలను, కాగ్ నివేదికలను జత చేశారు. రైల్వే భద్రతకు సంబంధించిన అన్ని అంశాలను పరిష్కరించాలని, వ్యవస్థాగత లోపాలను సరిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. ఇండియన్ రైల్వే మేనేజ్మెంట్ సర్వీస్ (ఐఆర్ఎమ్ఎస్) పేరిట ప్రవేశపెట్టిన స్కీం పట్ల పునరాలోచన చేయాలని కోరారు. 2011-12 లో అభివృద్ధి చేసిన ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ 'కవచ్' నెలకొల్పక పోవడం, సిగ్నలింగ్ టెలీ కమ్యూనికేషన్ కింద కేటాయించిన బడ్జెట్లో అత్యధికంగా ట్రాఫిక్ ఉన్న రైల్వే మార్గంలో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్, సెంట్రలైజ్డ్ ట్రాఫిక్ కంట్రోల్ తదితరములకు ఒక్క పైసా కూడా ఖర్చు చేయక పోవడం, రైల్వే లైన్లు, సిగ్నల్ వ్యవస్థ, ట్రాకుల ఆధునీకరణ చేపట్టకపోవడం శోచనీయమన్నారు. రైల్వేలలో కనీస అవసరాలకు ప్రాధాన్యత నివ్వకుండా, సాధారణ ప్రయాణికుడిని విస్మరిస్తూ ఆదాయాన్ని గడిస్తున్న రైల్వే శాఖలో 3.11 లక్షల గ్రూప్ సి పోస్టులు, 3,018 గెజిటెడ్ క్యాడర్ సాంక్షన్ అయిన పోస్టులు ఖాళీగా వున్నా భర్తీకి నోచుకోకపోవడంతో సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటంతో మిగిలిన ఉద్యోగులపై తీవ్రమైన పనిభారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేసారు. దీంతో చాలా మంది మహిళా లోకో పైలట్లు, ఇతర సిబ్బంది రోజుకు 12 గంటలకు మించి సెలవు లేదా విశ్రాంతి లేకుండా నిద్రలేమి, బిజీ షెడ్యూల్స్ తో పని చేస్తున్నారని తెలిపారు. రైల్వేలో పని చేస్తున్న సుమారు 8 లక్షల మంది కాంట్రాక్ట్ కార్మికులు కనీస వేతనాలు, సురక్షిత పని పరిస్థితులు, చట్టబద్ధ హక్కులు కోల్పోయారని, ప్రశ్నిస్తే సస్పెషన్లు, బదిలీలు, శిక్షలు వంటి సమస్యల మధ్య రైల్వే సిబ్బంది పని చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ వాదనలు దాని స్వంత ఆడిటర్ అయిన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికలో చెప్పిన దానికి విరుద్ధంగా ఉన్నాయి. రైలు భద్రతపై కాగ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ట్రాక్ల పునరుద్ధరణకు నిధుల కేటాయింపు తగ్గిందనీ, కేటాయించిన నిధులను కూడా పూర్తిగా వినియోగించడం లేదని పేర్కొన్నది. 2017-2021 మధ్య జరిగిన రైల్వే ప్రమాదాలపై కాగ్ విశ్లేషణ ప్రకారం.. ఈ కాలంలో మొత్తం 2017 ప్రమాదాలు జరిగాయి. అందులో పట్టాలు తప్పినవి 1392 ప్రమాదాలు (69 శాతం). అంటే పట్టాలు తప్పి ఢీ కొనటం వంటి రైల్వే ప్రమాదాలే అధికంగా ఉండటం గమనార్హం. అయితే ఈ ప్రమాదాలకు కారణం 'మానవ తప్పిదం' అని నిందించటం ఏండ్లుగా ఒక సాధారణ ధోరణిగా మారిందనీ, అయితే కాగ్ నివేదిక ప్రభుత్వ వాదనలు తప్పని నిరూపిస్తున్నదని తెలిపారు. ట్రాక్ ల నిర్వహణ, బడ్జెట్ కేటాయింపులు, వ్యయం, పోస్టుల ఖాళీలపై కేంద్రానిది తీవ్ర నిర్లక్ష్యమని కాగ్ 2022 సెప్టెంబర్ నివేదికలో అక్షింతలు వేసినా, రైలు భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినా, లోపాలు ప్రస్తావించినా ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. 2017-18లో ప్రవేశపెట్టిన రాష్ట్రీయ రైల్ సంరక్ష కోష్ (ఆర్ఆర్ఎస్కే) రైల్వే భద్రతా నిధి గురించి కాగ్ ఉటంకించింది. 1127 పట్టాలు తప్పగా 289 (26 శాతం) మాత్రమే పునరుద్ధరణ పనులకు నోచుకున్నాయని వివరించింది. ఆర్ఆర్ఎస్కే నుంచి ప్రాధాన్యత-1 పనులపై మొత్తం వ్యయం 2017-18లో 81.55 శాతం నుంచి 2019-20లో 73.76 శాతానికి తగ్గుదల ధోరణిని చూపించిందని పేర్కొన్నది. ట్రాక్ పునరుద్ధరణ పనులకు 2018-19లో నిధుల కేటాయింపు రూ.9607.65 కోట్ల నుంచి 2019-20లో రూ.7417 కోట్లకు తగ్గిందని కాగ్ వివరించింది. అత్యంత రద్దీగా ఉండే పశ్చిమ రైల్వే కోసం 2019-20లో మొత్తం వ్యయంలో ట్రాక్ పునరుద్ధరణ కోసం ఖర్చు చేసినది 3.01 శాతమే కావటం గమనార్హం. భద్రతకు సంబంధించిన పనులకు ఆర్థిక సాయం అందించటానికి ప్రత్యేక నిధిని సృష్టించే ఏకైక ఉద్దేశ్యం విజయం సాధించ లేకపోయిందని కాగ్ పేర్కొన్నది. పట్టాలు తప్పడానికి ప్రధాన కారణం ట్రాక్ నిర్వహణ అని వివరించింది. భారత రైల్వే లక్షలాది ఖాళీలతో, నామ మాత్రపు అవుట్సోర్సింగ్తో కార్యకలాపాలను నిర్వహించిందని కాగ్ వెల్లడించింది. ట్రాక్ ల సమర్థవంతమైన నిర్వహణ, సిగ్నలింగ్ వ్యవస్థ, రోలింగ్ స్టాక్ మొదలైన వాటితో పాటు తగిన సంఖ్యలో నైపుణ్యం కలిగిన సిబ్బందిని నియమించడం మరియు అన్నింటికంటే ముఖ్యంగా రైల్వే ఆపరేషన్ యొక్క వివిధ విధుల మధ్య సమర్థవంతమైన సమన్వయంపై ఆధారపడి ఉంటాయి. వీటన్నింటినీ నిర్లక్ష్యం చేయబడ్డాయని తెలిపారు. 2017 లో సమర్పించిన భద్రతపై టాస్క్ ఫోర్స్ సిఫార్సులను, 2015 లో రైల్వే మంత్రిత్వ శాఖ 'శ్వేతపత్రం'ను అమలు చేయలేదు. పాత ట్రాక్ ను యుద్ధ ప్రాతిపదికన మార్చాల్సి ఉంటుందని, కానీ ఆర్థిక వనరులు లేమి సాకుతో చేయకపోవడంతో బ్యాక్ లాగ్ పెరుగుతూనే ఉన్నదని, అదే సాకుతో పాతబడి పోయిన సిగ్నల్ గేర్ ను కూడా మార్చటం లేదని అన్నారు. రైల్వేలు ప్రజల ఆస్తియని, మన ప్రజల సొమ్ముతో భారత కార్మికుల కష్టాలతో భారతీయ రైల్వేలు నిర్మించబడ్డాయని పేర్కొన్నారు. రైళ్ళు, రోడ్లు సామాన్య ప్రజలకు సరసమైన రవాణాను అందించడానికి ఉద్దేశించబడినవని, ఇవి ఏ ప్రభుత్వమైనా తన పౌరులకు సరసమైన ధరలకు భద్రతతో అందించాల్సిన సేవలని గుర్తు చేశారు. ప్రైవేటు కార్పొరేట్లకు లాభాలను ఆర్జించే మార్గాన్ని సృష్టించేందుకు భారతీయ రైల్వేలను ప్రైవేటీకరించవద్దని కోరారు. బృహత్తరమైన రైల్వే వ్యవస్థలో అంతా సవ్యంగా సాగడం లేదు. రైళ్ళు ప్రయాణించే ట్రాక్లు, సిగ్నలింగ్ వ్యవస్థను నియంత్రించే ఇంటర్ లాకింగ్ వ్యవస్థలో పొరపాటు కారణంగా బాలాసోర్ ప్రమాదం జరిగిందని రైల్వేబోర్డు, రైల్వే మంత్రి పేర్కొన్నారు. 2017-21 మధ్య కాలంలో రైల్వేస్లో రైళ్ళు పట్టాలు తప్పిన ఘటనలపై కాగ్ ఇచ్చిన నివేదిక వ్యవస్థలో ఉన్న కొన్ని ప్రమాదకరమైన లోపాలను ప్రముఖంగా ఎత్తిచూపింది. రైల్వే ట్రాక్లో నిర్మాణపరమైన లోపాలను, అలాగే పాయింట్లు, లైన్లు, కర్వ్లు వంటి అంశాలను తనిఖీ చేసి అంచనా వేసే ట్రాక్ రికార్డింగ్ కార్ల సోదాలు 30-100 శాతం తగ్గాయని ఆ నివేదిక పేర్కొంది. పట్టాలు తప్పిన 1129 ఘటనల్లో 422 ఘటనలు ఇంజనీరింగ్ సమస్యలు (ట్రాక్ల నిర్వహణ సరిగా లేక పోవడం (171 కేసులు), ట్రాక్ ప్రామాణికాలు పాటించకపోవడం (156 కేసులు) వల్లే జరిగాయని పేర్కొంది. బోగీల చక్రాల్లో లోపాల వల్ల జరిగిన ప్రమాదాలు 182 ఉండగా, పాయింట్లు సరిగా నిర్దేశించక పోవడం, ఇతర పొరపాట్ల కారణంగా 275 ప్రమాదాలు జరిగాయని నివేదిక పేర్కొంది. జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్సీఆర్బీ) రికార్డుల ప్రకారం గడిచిన పదేళ్లలో జరిగిన రైలు ప్రమాదాల్లో 2.6 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 70 శాతం మంది 2017- 21 మధ్య కాలంలో మరణించారని పేర్కొన్నారు. ప్రారంభించిన రైలునే అట్టహాసంగా మళ్ళీ ప్రారంభించే బదులు సామాన్యులు ప్రయాణించే రైళ్ల బాగోగులు పట్టించుకోవాలని, కార్పొరేటీకరణ, ప్రయివేటీకరణే అన్నింటికీ పరిష్కారం అనే మానసిక స్థితి నుండి బయటపడి వాస్తవాలను ఆలోచించి ప్రజల భద్రతకు ఏం చేయాలో తెలుసుకుని ఇప్పటికైనా పూనుకోవాలని, దుఃఖితులకు ఓదార్పునివ్వాలని కోరారు. ప్రతి వందేభారత్ కోసం రైల్వే రూ. 115 కోట్లు పైగా వెచ్చిస్తున్నదని, 2027 తర్వాత ప్రారంభమయ్యే బుల్లెట్ ట్రైన్ వంటి అసాధారణ రేట్లుండే రైళ్ళతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఒరిగేదేముంటుందని ప్రశ్నించారు. గతంలో రైల్వే అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించే వారని, ఇప్పుడు ఆ పద్ధతీ నిర్వీర్యమైపోయిందని, వీటన్నింటి ఫలితంగా ప్రజల భద్రత మరింత ప్రమాదంలో పడిందని తెలిపారు. తమ వైఫల్యం, అసమర్థతలను, చేతగానితనాన్ని కప్పి పుచ్చుకునేందుకు, ప్రజల దృష్టి మళ్లించేందుకే ఘోర రైలు ప్రమాదాల్లో కుట్ర కోణాన్ని తెరపైకి తెచ్చారని, ఎక్కడ పెద్ద ప్రమాదం జరిగినా రైల్వే మంత్రిత్వ శాఖకు ఇది అలవాటేనని ఆయన పేర్కొన్నారు. ఐటీ సెల్ లోని పెయిడ్ ఆర్టిస్టులు దానికి అన్ని రకాల అబద్ధాలూ గుప్పించి, మతపరమైన మసాలా జోడించి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని, దర్యాప్తు నివేదిక బయటకు వచ్చేసరికి ప్రజలు దాన్ని మర్చిపోతారని ఆయన పేర్కొన్నారు. 2023 మార్చిలో రైల్వే భద్రతపై పార్లమెంటరీ ప్యానెల్ సమర్పించిన నివేదికలో రైల్వే మంత్రిత్వ శాఖ అలసత్వాన్ని ఎత్తి చూపిందని, రైల్వే భద్రతకు సంబంధించిన నివేదికలు విస్మరించబడుతున్నాయని వివరించిందని తెలిపారు. కమిషన్ ఆఫ్ రైల్వే సేఫ్టీ (సీఆర్ఎస్) చేసిన సిఫారసులు రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి అత్యంత ప్రాముఖ్యతను పొందవల్సి ఉన్నప్పటికీ అది వాస్తవానికి భిన్నంగా ఉన్నదనీ, తక్కువ శ్రద్ధను కలిగి ఉన్నదని పేర్కొన్నది. రైలు ప్రమాదాలు పునరావృతం కాకుండా ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా ఏటీఆర్లను సమర్పించడానికి కాలపరిమితిని నిర్ణయించాలని ప్యానెల్ ఆ నివేదికలో సిఫారసు చేసిందని గుర్తు చేశారు. రైల్వే ప్రయాణికుల భద్రతకు విఘాతం కలిగించే విధానాలను విడనాడాలని, కాగ్, పార్లమెంటరీ ప్యానెల్, నిపుణుల సిఫార్సులను అమలు పరచాలని వి. కృష్ణ మోహన్ ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# పార్లమెంటుకు లిబరేషన్ నేతలిద్దరూ...

● పార్లమెంటరీ మార్గంలో... అపూర్వ విజయాలు సొంతం.. ● ప్రజా ఉద్యమాలు పునాదిగా పార్టీ నిర్మాణం ● అరా విజేత సుధామ ప్రసాద్ ● కరాకట్ విజేత రాజారామ్ సింగ్ ● ప్రతిధ్వనించనున్న యంయల్ వాయిస్...



- మామిండ్ల రమేష్ రాజా,
78932 30218

పార్లమెంటు ఎన్నికలలో సీపీఐ (యంయల్) లిబరేషన్ గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. రెండు సీట్లు గెలుపొంది వామపక్ష శ్రేణులకు నూతనుత్తేజాన్ని కలిగించింది. బీహార్ రాష్ట్రంలోని అరా, కరాకట్ పార్లమెంటు నియోజకవర్గాల నుండి లిబరేషన్ అభ్యర్థులు సుధామ ప్రసాద్, రాజారామ్ సింగ్ లు విజయం బావుట ఎగురవేశారు. భారత గడ్డపై ఫాసిస్టు శక్తుల పెరుగుదల అత్యంత ప్రమాదకారిగా పరిణమించిన నేపథ్యంలో ప్రతిపక్షాలను ఒకతాటిపైకి తెచ్చేందుకు లిబరేషన్ తనవంతు కృషి చేస్తూ ఇండియా కూటమిలో భాగస్వామిగా మారింది. అరా, కరాకట్, నలంద, కొడర్మ సీట్లలో బరిలో నిలిచింది. నలంద నియోజకవర్గంలో గట్టి పోటీ ఇచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే సందీప్ సౌరబ్ రెండో స్థానంలో నిలిచాడు. జార?ండ్ రాష్ట్రంలో కొడెర్మలో వినోద్ సింగ్ (బాగోదర్ ఎమ్మెల్యే) రెండో స్థానంలో నిలిచాడు. బీహార్ లో అజియాన్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరుగగా దానిని లిబరేషన్ నిలబెట్టుకుంది. ఇక్కడ శివ్ ప్రకాష్ రంజన్ విజయం సాధించాడు. మొదట సాయుధ మార్గాన్ని అనుసరించిన లిబరేషన్ పార్టీ కాలానుక్రమంలో తన పంథాను మార్చుకుంది. ఇండియన్ పీపుల్స్ ఫ్రంట్ (ఐపీఎఫ్)ను ఏర్పాటు చేసి 1985 ఎన్నికల్లో తొలిసారిగా పాల్గొంది. 1989 పార్లమెంటు, 1990 అసెంబ్లీ ఎన్నికలలో బరిలో నిలిచి ఆశ్చర్యకరమైన ఫలితాలు సాధించింది. 1989 తొలిసారిగా రామేశ్వర ప్రసాద్ ను అరా నియోజకవర్గం నుంచి పార్లమెంటుకి పంపింది. ఆ తర్వాత అస్సాంలోని కర్బీ అంగ్లాంగ్ నుంచి పలుమార్లు జయంత రోంగ్పి లిబరేషన్ నుంచి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. సుదీర్ఘకాలం తర్వాత మళ్లీ ఇద్దరు ఎంపీలను బీహార్ రాష్ట్రంలో గెలిపించుకుంది. 1995 అసెంబ్లీ నాటి నుండి సీపీఐ (యంయల్) లిబరేషన్ పేరుతో పోటీ చేస్తుంది. 2010 మినహా ఆ పార్టీ ప్రతినిధులు అసెంబ్లీలో తమ గళాన్ని వినిపించారు. గతంలో ఒంటరిగా పోటీ చేసి పదకొండు మంది సభ్యులను అసెంబ్లీకి పంపిన చరిత్ర లిబరేషన్ కు ఉంది. జైలులో ఉండి శాసన సభ్యులుగా గెలుపొందిన ఘన చరిత్రను సొంతం చేసుకుంది. 2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో లిబరేషన్ అపూర్వ విజయాల్ని సొంతం చేసుకుంది. 19 స్థానాలలో పోటీ చేసి 12 ఎమ్మెల్యేలు గెలుపొందారు. ఒక మహిళ ఎమ్మెల్సీ శాసన మండలిలో ప్రాతినిధ్యం కలిగి ఉంది. సీట్ల సంఖ్య తరుగుదల పెరుగుదల ఉన్నప్పటికీ నికరమైన స్థిరమైన ఓటు బ్యాంకు, బలమైన ప్రజా పునాది కలిగి ఉండటం విశేషం. జార?ండ్ రాష్ట్రంలోనూ ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం సుదీర్ఘ కాలంగా ఉంది. గతంలో అస్సాం, పంజాబ్ రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించారు. 25 రాష్ట్రాలలో పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణం కలిగి ఉంది. ఎన్నికల సంఘంచే రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొందింది. మూడు నక్షత్రాల జెండా ఎన్నికల గుర్తు. ప్రజా ఉద్యమాలు పునాదిగా పార్టీ నిర్మాణంగా నిలిచింది. గ్రామీణ పేదలు ఈ జెండాను గుండెల హత్తుకున్నారు. దళితులు, భూమిలేని నిరుపేదలు, అణగారిన తరగతులు పార్టీని అమితంగా ప్రేమిస్తారు. రణవీర్ సేన లాంటి ప్రైవేటు సైన్యాలను ఎదుర్కొన్న వీరోచిత చరిత్ర లిబరేషన్ ది. అణచివేతలపై, సామాజిక న్యాయం కోసం దశాబ్దాల తరబడి పోరాటాలు కొనసాగిస్తూ వస్తుంది. విద్యా వైద్యం, భూమిలేని పేదల కోసం రైతుల హక్కుల కోసం, ప్రాజెక్టుల కోసం, కార్మికులు, దళితులు, మహిళలు, మైనారిటీ, స్కీమ్ వర్కర్స్ హక్కుల కోసం సమరశీల ఉద్యమాలు నడిపింది. ముఖ్యంగా పీడనకు గురవుతున్న వర్గాలకు పార్టీ నాయకత్వాన్ని అప్ప చెప్పి అభివృద్ధి చేసింది. యువతకు, మహిళలకు ప్రాధాన్యత ఇస్తుంది. నిరాడంబర జీవితం, క్రమశిక్షణ కలిగి ఉండడం ద్వారా ప్రజలకు చేరువయ్యారు. ప్రజల విరాళాలపై ఆధారపడి పార్టీ నడుపుతారు. ఎన్నికల ప్రచారం కోసం ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరిస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తారు. 63 ఏళ్ల సుధామ ప్రసాద్ భోజపురి జిల్లా పావ్నా గ్రామంలోని స్వీట్ హౌస్ దుకాణదారుడు గంగా దేయల్ సాహ్ కుమారుడు. గ్రాడ్యుయేషన్ చేసి 1980 దశకంలో జన సాంస్కృతిక మంచ్, విప్లవ యువజన సంఘం ద్వారా రాజకీయ జీవితాన్ని ప్రారంభించాడు. షెడ్యూల్ తరగతికి చెందిన శోభ మండల్ ను ఆదర్శ వివాహం చేసుకున్నాడు. భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో కీలకంగా ఉన్నాడు. దశాబ్దాల తరబడి అనేక పోరాటాలకు నాయకత్వం వహించాడు. అక్రమ కేసులను ఎదుర్కొని జైలు జీవితం గడిపాడు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, ఆల్ ఇండియా కిసాన్ మహాసభ జాతీయ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. 2015, 2020లో తరారి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. పలుమార్లు లోక్ సభకు పోటీ చేసి ఓడిపోయాడు. గత ఎన్నికల్లో అరా నుంచి పోటీ చేసిన లిబరేషన్ అభ్యర్థి రాజు యాదవ్ నాలుగు లక్షలపైగా ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచాడు. 2024 ఎన్నికలలో సుధామ ప్రసాద్ అభ్యర్థిగా నిలిచాడు. రెండుసార్లు కేంద్రమంత్రిగా పనిచేసిన బీజేపీ అభ్యర్థి రాజ్ కుమార్ (ఆర్కే) సింగ్ పై పోటీ చేసి 59, 808 ఓట్ల తేడాతో గెలుపొందాడు. 48.28% ఓట్లను సాధించాడు. 66 ఏళ్ల రాజారామ్ సింగ్ రైతు సంఘం నాయకుడుగా ప్రసిద్ధి. ఔరంగాబాద్ జిల్లా ఏకౌని గ్రామం ముందు వచ్చిన రాజారామ్ బీఎస్సీ ఇంజనీరింగ్ చేశాడు. 1980ల నాటి ఐపీఎఫ్ ముఖ్య నాయకుడు. స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడిగా మొదట పనిచేశాడు. విప్లవ యువజన సంఘానికి (ఆర్వైఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు. ప్రస్తుతం అఖిలభారత కిసాన్ మహాసభ ప్రధాన కార్యదర్శి, సీపీఐ (యంయల్) పొలిట్ బ్యూరో సభ్యుడిగా కొనసాగుతున్నాడు. ఓబ్రా నియోజకవర్గ నుంచి 1985లో తొలిసారి పోటీ చేసి ఓడిపోయాడు. 1995, 2000 ఎన్నికలలో రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించాడు. తర్వాత కాలంలో పలుమార్లు ఎన్నికల్లో పాల్గొన్నాడు. ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాది పాటు సాగిన రైతు ఉద్యమానికి బీహార్ నుంచి నాయకత్వం వహించాడు. ప్రస్తుత ఎన్నికల్లో కరాకట్ నియోజకవర్గంలో ఎన్డీయే అభ్యర్థి, మాజీ మంత్రి ఉపేంద్ర కుష్వాహ, భోజ్పురి గాయకుడు నటుడు పవన్ సింగ్ లను రాజారామ్ సింగ్ ఎదుర్కొన్నాడు. 1, 05, 858 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించి ఆశ్చర్యపరిచాడు. సుదీర్ఘకాలం తర్వాత రెండు ఎంపీలు గెలిచిన లిబరేషన్ పార్టీ వాయిస్ ను పార్టీ ప్రతినిధులు సుధామ ప్రసాద్, రాజారామ్ సింగ్ లు వినిపించనున్నారు. నిరంతరం పేదల కోసం పోరాడిన ఈ నేతలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడం కోసం, పేదల హక్కుల్ని కాపాడడం కోసం తమ గళాన్ని బలంగా వినిపిస్తారు. ఫాసిస్టు బీజేపీని ఎదుర్కోవడం కోసం నిరంతరం పార్లమెంటు లోపల బయట పోరాడుతారు. ప్రస్తుతం పార్లమెంట్లో సీపీఎంకు నలుగురు, సీపీఐకి ఇద్దరూ, లిబరేషన్ కు ఇద్దరూ, ఆర్ఎస్పీకి ఒకరు, మొత్తం తొమ్మిది మంది ఎంపీల సంఖ్య లెఫ్ట్ పార్టీలకు ఉంది.

# సింగరేణికి గొడ్డలిపెట్టు ఎవరు ?



సింగరేణిలో మరల అలజడి మొదలైంది. సింగరేణిలో అలజడులు కొత్త కాదు. 1889 లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైన 135 ఏండ్ల సుదీర్ఘ చరిత్రలో హక్కుల పరిరక్షణకై పోరాడుచునే ఉన్నారు. ఆర్థిక పోరాటాలకే పరిమితమవుతారన్న అపోహలను బద్దలు కొట్టి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రధాన భాగస్వామ్యమైనారు. అలాగే బాధ్యతలకు కూడా నిలబడుతూ సింగరేణిని బి.ఐ.ఎఫ్.ఆర్ (బోర్డాఫ్ ఇండస్ట్రీయల్ ఫైనాన్సిల్ రీకన్ స్ట్రక్చన్) పరిధి నుండి కాపాడుకున్నారు. 1998 ౼ 1999 ఆర్థిక సంవత్సరం నుండి నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించుచు లాభాలను సాధించుచున్నారు. గడచిన 2023 ౼24 ఆర్థిక సంవత్సరంలో కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 780 మిలియన్ టన్నులకు గాను 773.64 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. కాని సింగరేణి నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి 70 మిలియన్ టన్నులకు గాను 70.02 మిలియన్ టన్నులతో రికార్డ్ సాధించించింది. అయినగాని సింగరేణి భవిష్యత్తుపై 2014 నుండి ఆందోళనలు కొనసాగుచునే ఉన్నవి. 2015 మార్చి 4 మరియు 20 తేదిలలో పార్లమెంటు ఉభయసభల్లో ""బొగ్గు గనుల నిబంధనల ప్రత్యేక చట్టం 2015 ""ఆమోదించారు. ప్రభుత్వ బొగ్గు పరిశ్రమకు రక్షణగా ఉన్న ""బొగ్గు గనుల జాతీయకరణ చట్టం 1973"" ను 2018 జనవరి 18న రద్దు చేశారు. సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2020 జూన్ 18న ""కమ్మర్షియల్ మైనింగ్ ప్రాతిపదికన బొగ్గు గనులను కేటాయించడానికి వేలం పాటను ప్రారంభించిన నుండి ప్రభుత్వ బొగ్గు పరిశ్రమ భవిష్యత్తుపై ఆందోళనలు ఎక్కువైనవి.

గతంలో జరిగిన బొగ్గు గనుల వేలం పాటలో సింగరేణికి చెందిన కోయగూడెం, సత్తుపల్లి 3 గనులు వేలం పాటలో ప్రైవేటు పరం అయినవి. సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనుల వేలం పాటలో పాల్గొనకుండా ఒరిస్సాలోని నైనీ బొగ్గు గనిని వేలం పాటలో దక్కించుకుని తవ్వకాలను ప్రైవేటుకు ఇచ్చిందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ విమర్శలు చేసుకున్నారు. అలాగే అవిభక్త ఆంధ్రప్రదేశ్ లో సింగరేణికి కేటాయించిన తాడిచర్ల బ్లాక్ ను స్వరాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటుకు ఇచ్చింది. ప్రభుత్వ బొగ్గు పరిశ్రమలో కమ్మర్షియల్ మైనింగ్ ,విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల వలన కార్మికుల ఉపాధి,సామాజిక అభివృద్ధికే కాకుండా ప్రజలకు కూడా నష్టం కలిగే ప్రమాదం ఉన్నది. భారతదేశం పురోగమించడానికి ""ఆత్మనిర్భర్ భారత్ కోసం ఇంధన స్వాతంత్ర్యంకై 2016 ఫిబ్రవరి 13న ముంబైలో ""మేకిన్ ఇండియా"" ప్రారంభోత్సవంలో అత్యధిక బొగ్గు ఉత్పత్తిని చేసి ఆత్మనిర్భర్ ను సాధించాలని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. విదేశీ బొగ్గు దిగుమతిని తగ్గించడం ద్వారా బొగ్గు రంగంలో ఆత్మనిర్భర్ ను సాధించాలని హితవు చెప్పారు. గడచిన 2023 24 ఆర్థిక సంవత్సరంలో భారత్ లో 997.25 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. అయినగాని ఇంకా 268.24 మిలియన్ టన్నుల బొగ్గును దిగుమతి చేసుకోవడం జరిగింది. పారిశ్రామిక అభివృద్ధికి అలాగే థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు ప్రధాన ఇంధనం. దేశంలో 2,21,802.59 మెగావాట్ల స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన 106 కేంద్రాలు ఉన్నవి. అందులో బొగ్గు ఆధారిత కేంద్రాలు 53,గ్యాస్ ఆధారితవి 24,ఆయిల్ ఆధారితవి 11,మిక్స్ ఫ్యూయల్ ఆయిల్ ఆధారితవి 9 కాగ,2 సోలార్ బయో విద్యుత్ కేంద్రాలు ఉన్నవి. దాదాపుగా 73 శాతం బొగ్గును విద్యుత్ ఉత్పత్తికి వినియోగించడం జరుగుతుంది. అంటే? దేశీయంగా బొగ్గు ఉత్పత్తిని పెంచుకోవలసిన అవసరం ఉన్నది. కాని ప్రభుతం అనుసరించుచున్న 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులతో, కమ్మర్షియల్ మైనింగ్ తో ప్రైవేటుగా బొగ్గు ఉత్పత్తి సాధించడం వలన ప్రభుత్వ పరిశ్రమలకు ముప్పు ఏర్పడుతుంది. బొగ్గు ధరల స్థిరీకరణ దెబ్బతింటుంది. దానితో విద్యుత్ ఛార్జీలతో పాటుగా ఇనుము,ఉక్కు,సిమెంట్ ఇతర అనేక రంగాలలో ధరలు పెరిగి ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది. కార్మికుల నిజ వేతనాలు తగ్గి సామాజిక అభివృద్ధి కుంటుపడుతుంది. 2014 నుండి బొగ్గు పరిశ్రమకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ సపోర్ట్ ను ఉపసంహరించుకున్నవి. పైగా డి. ఎం.ఎఫ్.టి (డిస్టిక్ మినరల్ ఫండ్ ట్రస్ట్) ,సి.ఎస్.ఆర్( కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ) పేర వందల కోట్ల రూపాయలను కోల్ బెల్ట్ పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఖర్చు పెట్టిస్తున్నవి. ఇంకా ఎంట్రీ టాక్స్,క్లీన్ ఎనర్జీ టాక్స్,సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ,రాయల్టీ టాక్స్,స్టేట్ సేల్స్ టాక్స్,జిఎస్టీ,కోల్ సెస్,స్టవింగ్ ఎక్సైజ్ డ్యూటీ, పన్నుల పేర అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం 2022 ౼ 2023 లో కోల్ ఇండియా లిమిటెడ్ రూ.9,876 కోట్లు చెల్లించింది. అధికారిక లెక్కల ప్రకారం సింగరేణి కంపెనీ 2018 ౼ 2019 ఆర్థిక సంవత్సరం నుండి 2022 ౼ 2023 వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రూ.13,381.62 కోట్లు,కేంద్ర ప్రభుత్వానికి రూ.15,267.14 కోట్లు,ఒడిశా ప్రభుత్వానికి 12.54 కోట్లు ఖజానాకు చెల్లించింది. అలాగే స్వయం కృషితో కోల్ ఇండియా 2014 ౼- 2015 లో 494.24 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నుండి 2023 ౼2024 నాటికి 773.64 మిలియన్ టన్నులకు పెంచుకుంది. అలాగే సింగరేణి కంపెనీ 52.54 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నుండి 70.02 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఎదిగింది. అయినప్పటికీ ప్రభుత్వం కనీస చేయూతను ఇవ్వడం లేదు. పైగా వేలం ప్రక్రియ ప్రాతిపదికన బొగ్గు గనుల కేటాయింపు చేసి ప్రభుత్వ బొగ్గు పరిశ్రమ అభివృద్ధికి గొడ్డలి పెట్టుగా పరిణమించే ప్రమాదానికి కారణమవుతుంది. ఇప్పటికే బొగ్గు తవ్వకాలకు సిద్ధంగా ఉన్న సత్తుపల్లి ౼3,కోయగూడెం గనులు ఓపెన్ బిడ్డింగ్ కమ్మర్షియల్ మైన్స్ ప్రక్రియ వలన సింగరేణి కంపెనీ కోల్పోయింది. ఇప్పుడు 10వ విడత జరుగబోయే వేలం పాటలో శ్రావణపల్లి బ్లాక్ ౼1 %ౌ%2 లను కూడా కోల్పోతామనే ఆందోళనలు మొదలైనవి. మంచిర్యాల జిల్లా,మందమర్రికి కేవలం 10కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ లకు రైల్వే రవాణా కూడా అందుబాటులో ఉన్నది. సింగరేణి యాజమాన్యం దాదాపు రూ.55 కోట్లు ఖర్చు చేసి 15.05 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో చదరపు కిలో మీటరుకి 10.16 డెన్సిటీతో 129 బోర్లు వేసింది. జి ౼6,జి10 నాణ్యత బొగ్గు దాదాపు 10 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లుగా 1999లోనే వివరణాత్మక అన్వేషణ పూర్తి చేసి అనుమతుల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే సింగరేణికి వేలం ప్రక్రియలో కాకుండ నేరుగా గనులను కేటాయించి సహకరించాలని కార్మిక సంఘాలు కోరుతున్నవి. ఎందుకంటే ? 2022 నవంబర్ 12 న రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ ను జాతికి అంకితం చేసిన సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ సింగరేణిని ప్రైవేటు పరం చేయమని భరోసా ఇచ్చాడు. అలాగే అప్పటి హోమ్ శాఖ సహాయ మంత్రి, ఇప్పటి బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి కూడా ప్రైవేటు ప్రసక్తే లేదని చెప్పాడు. సింగరేణిలో 51 శాతం వాటా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వముకు ఉన్నదని,కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా తక్కువగా ఉన్నందున సింగరేణి భవిష్యత్తు తెలంగాణ రాష్ట్రందే నని నొక్కి చెప్పారు. అందుగురించి హైదరాబాద్ లో జూన్ 21 న జరుగబోయే కమ్మర్షియల్ మైన్స్ ఓపెన్ బిడ్డింగ్ ప్రక్రియలో సింగరేణి బొగ్గు గనులను వేలం పాటలో పెట్టకుండా నేరుగా సింగరేణికే కేటాయించి సింగరేణి ఆత్మనిర్భర్ కు సహకరించాలని కార్మికులు కోరుకుంటున్నారు.

మేరుగు రాజయ్య
9441440791.

# భారీగా తగ్గిన బంగారం ధరలు



బంగారం కొనుగోలుదారులకు గుడ్న్యూస్. వరుసగా రెండు రోజులు భారీగా పెరిగిన పసిడి ధరలు.. నేడు ఊహించని రీతిలో తగ్గాయి. గత రెండు రోజుల్లో వరుసగా రూ.220, రూ.810 పెరగగా.. నేడు రూ.870 తగ్గింది. శనివారం (జూన్ 22) బులియన్ మార్కెట్లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,350 ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.72,380గా ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో నేటి పసిడి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,500 కాగా.. 24 క్యారెట్ల ధర రూ.72,530గా నమోదైంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.66,350గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.72,380గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.66,950గా.. 24 క్యారెట్ల ధర రూ.73,040గా నమోదైంది. బెంగళూరు, కోల్కతా, పూణే, కేరళ, హైదరాబాద్లలో 22 క్యారెట్ల ధర రూ.66,350 కాగా.. 24 క్యారెట్ల ధర రూ.72,380గా ఉంది.

నేడు వెండి ధరలు కూడా బంగారం బాటలోనే నడిచాయి. బులియన్ మార్కెట్లో కిలో వెండిపై రూ.2,000 తగ్గి.. రూ.92,000గా నమోదైంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.92,000గా ఉండగా.. ముంబైలో రూ.92,000గా ఉంది. చెన్నైలో కిలో వెండి రూ.96,500లుగా నమోదవగా.. బెంగళూరులో రూ.92,950గా నమోదైంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ధర రూ.96,500లుగా నమోదైంది.

## మహిళల భద్రత, సాధికారతే లక్ష్యం

### శంషాబాద్లో నిర్మాణంలో భరోసా కేంద్రం



హైదరాబాద్, జూన్ 22, 2024: మహిళల భద్రత, సాధికారతే లక్ష్యంగా శంషాబాద్లో భరోసా కేంద్రాన్ని నిర్మిస్తున్నట్లు బిల్డింగ్ బ్లాక్ గ్రూప్ (బీబీజీ) చైర్మన్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ 449వ టాలెంట్ ఫ్యాక్టరీ కార్యక్రమానికి తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ మహిళా, శిశు భద్రతా విభాగానికి చెందిన డీసీపీ సృజన కర్ణం హాజరయ్యారు. బంగారు తల్లికి సాధికారత కల్పించే లక్ష్యంతో బీబీజీ నుంచి బీబీజీ ఫౌండేషన్కు డీసీపీ సృజన చేతుల మీదుగా 15 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు, మహిళల కోసం సురక్షితమైన కమ్యూనిటీలను రూపొందించడంతో బీబీజీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. మహిళలు, పిల్లలకు అవసరమైన నమ్మకాన్ని, మద్దతును పెంపొందించడంలో ఒక ముఖ్యమైన మైలురాయి అన్నారు. డీసీపీ సృజన ఆదర్శప్రాయమైన పని ఒక ప్రేరణగా పని చేస్తుందన్నారు. బీబీజీ ఫౌండేషన్ 1.7 లక్షల మంది బాలికలకు సాధికారత కల్పించిందన్నారు. 2040 నాటికి 20 లక్షల మంది బాలికలకు సాధికారత కల్పించాలని సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. శంషాబాద్లో త్వరలో ప్రారంభం కానున్న భరోసా కేంద్రం.. సమాజంలోని మహిళల అవసరాలను తీర్చడంలో బీబీజీ బంగారుతల్లి, వాటాదారుల సమిష్టి కృషికి నిదర్శనమన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో, శిక్షణ పొందిన నిపుణులతో కూడిన ఈ కేంద్రం, మహిళలు సంక్షోభ సమయాల్లో ఆశ్రయం, మద్దతు, సహాయం పొందే సురక్షితమైన స్వర్గధామంగా ఉపయోగపడుతుందని తెలిపారు. భరోసా కేంద్రం : హింస, లైంగిక వేధింపుల బారిన పడిన మహిళలు, పిల్లలను తిరిగి బలి పశువులను తగ్గించే లక్ష్యంతో ఈ మద్దతు కేంద్రం బాధలో ఉన్న బాధితులకు చక్కటి పరిష్కారాన్ని అందిస్తుంది. హైదరాబాద్లో భరోసా కేంద్రం విజయవంతం కావడంతో, ఈ నమూనా తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పునరావృతమవుతోంది.

భరోసా కేంద్రాల ముఖ్య లక్షణాలు:

- పోలీసు అధికారి గది: చట్ట అమలుకు తక్షణ సాయం
- లీగల్ సపోర్ట్ ఆఫీస్: అవసరమైనప్పుడు చట్టపరమైన సహాయం
- స్టేట్మెంట్ రికార్డ్ రూమ్: సంఘటనల డాక్యుమెంటేషన్ను సులభతరం చేస్తుంది
- సమావేశ గదులు: సమన్వయం, ప్రణాళిక కోసం ఖాళీలు.
- కౌన్సెలింగ్ గదులు: మానసిక మద్దతు కోసం ప్రత్యేక ఖాళీలు.
- మెడికల్ కౌన్సెలింగ్ గది: సంపూర్ణ వైద్య సంరక్షణ, మద్దతును అందిస్తుంది. ఆశ, మద్దతు శంషాబాద్లో భరోసా కేంద్రం నిర్మాణం మహిళల కోసం సురక్షితమైన, మరింత కలుపుకొని పోయే కమ్యూనిటీలను రూపొందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. బీబీజీ బంగారుతల్లి నుంచి మద్దతు మల్లికార్జున్ రెడ్డి ఔదార్యంతో ఈ కేంద్రాలు ఆశాకిరణాలుగా కొనసాగుతాయి. మహిళలు గౌరవంగా జీవించడానికి శక్తివంతం అవుతాయి. శంషాబాద్లో త్వరలో పూర్తికానున్న భరోసా కేంద్రం ఈ ఉదాత్త ప్రయాణంలో ఒక మైలురాయి, ప్రతి మహిళ తన కలలను సాకారం చేసుకునేందుకు సురక్షితమైన, మద్దతు, శక్తితో కూడిన ప్రపంచాన్ని పెంపొందించడం లక్ష్యం.

## సెంచరీ కొట్టిన కిలో టమాటా



టమాటా ధరలు మళ్లీ కొండెక్కాయి. ఆ మధ్య కాలంలో ఆకాశాన్నింటిన ధరలు.. గత కొంతకాలంగా తక్కువ ధరలోనే దొరికాయి. ఎన్నికల సీజన్ వరకు బాగానే ధరలు ఉన్నాయి. అలా ఎలక్షన్స్ ముగిశాయో లేవో.. ధరలకు రెక్కలొచ్చిపడ్డాయి. మార్కెట్కు వెళ్లాలంటేనే సామాన్యులు భయపడుతున్నారు. ఇక పేదల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. కొనాలంటేనే ఒకటికి పది సార్లు ఆలోచించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో కిలో టమాటా రూ.100లకు చేరింది. తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో టమోటా ధరలు మరోసారి పెరిగి కిలో వంద రూపాయలకు చేరుకుంది. వాతావరణ పరిస్థితుల కారణంగా సాగుబడి తగ్గినట్లుగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ధర మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు వ్యాపారులు. టమాటాతో పాటు ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, ఆకు కూరలు, ఇతర కూరగాయల ధరలు కూడా మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారుఇదిలా ఉంటే వర్షాకాలంలో సాగుబడి పెరుగుతుంది. దీంతో ధరలు తగ్గుముఖం పడతాయి. కానీ రుతుపవనాలు ప్రవేశించినా ఇంకా వర్షాలు మాత్రం పడడం లేదు. దీంతో ఆయా రాష్ట్రాల్లో హీట్వేవ్ పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో కూరగాయల ధరలు మరింత కాలం ఎక్కువగానే ఉండే సూచనలు కనిపిస్తున్నాయి.

## అక్షర యోగా కేంద్రం 5 గిన్నిస్ ప్రపంచ రికార్డు




అక్షర యోగ కేంద్రం, దాని వ్యవస్థాపకుడు మరియు గౌరవనీయమైన యోగి హిమాలయన్ సిద్ధా అక్షర్ యొక్క నాయకత్వంలో, ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేళ 5 కొత్త గిన్నిస్ ప్రపంచ రికార్డులను సృష్టించడం ద్వారా చరిత్రను లిఖించింది. బెంగళూరులోని అక్షర యోగ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ప్రపంచ రికార్డులను నెలకొల్పేందుకు వివిధ రంగాలకు చెందిన వేలాది మంది యోగా అభ్యాసకులు మరియు ఔత్సాహికులు నౌకాసనం, కౌండిన్యాసనం, హనుమానాసనం, చక్రాసనం, నటరాజసనం, ఏకపాదాసనం మరియు సూర్య నమస్కారంతో సహా 5 విభిన్న యోగాసనాలను ప్రదర్శించారు. ఇండియన్ ఆర్మీ, ఎన్ సిసి , ఎయిర్ ఫోర్స్, కర్నాటక రాష్ట్ర పోలీసు సభ్యులు, అలాగే ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తులు, అనాథ శరణాలయాల నుండి పిల్లలు మరియు వ్యాపార , కార్పొరేట్ కమ్యూనిటీ సభ్యులతో సహా పెద్ద సంఖ్యలో యోగాభ్యాసకులు పాల్గొనడం ద్వారా ఈ రికార్డ్ లను నెలకొల్పారు. "ఆసనాలు మరియు టెక్నిక్స్ తో పాటు, యోగా అనేది ఒక వ్యక్తి యొక్క మానసిక మరియు శారీరక ఆరోగ్యం యొక్క మొత్తం శ్రేయస్సు కోసం ఒక సంపూర్ణ భావన. యోగా దినోత్సవం సందర్భంగా 20 విభిన్న దేశాల ప్రజల భాగస్వామ్యంతో 5 కొత్త గిన్నిస్ ప్రపంచ రికార్డులను సృష్టించడం యోగా యొక్క అసమానమైన శక్తికి నిదర్శనం. యోగాసనాలు, ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా మహిళలకు, రోజువారీ జీవితంలో అనేక సవాళ్లను ఎదుర్కొనేందుకు తోడ్పడుతూనే అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి "అని హిమాలయన్ సిద్ధా అక్షర్ అన్నారు. ఏడు గిన్నిస్ ప్రపంచ రికార్డుల సాధనకు అధికారిక ప్రకటన తర్వాత, కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పోస్టల్ శాఖ ప్రత్యేక కవర్ మరియు పోస్ట్మార్క్ను జారీ చేయనుందని అక్షర్ తెలిపారు. వారాలపాటు సమగ్ర శిక్షణను అనుసరించి, ఈ రికార్డ్ ఫీట్ లలో పాల్గొన్నవారు 30 సెకన్ల నుండి 5 నిమిషాల వరకు 5 వేర్వేరు ఆసనాలను నిర్వహించారు. విజయవంతమైన ఈవెంట్ యోగా పట్ల అక్షర యోగ కేంద్రం యొక్క నిబద్ధతకు నిదర్శనం. అక్షర యోగ కేంద్రం గత సంవత్సరం వరుసగా 45 సెకన్లు, 60 సెకన్లు మరియు 90 సెకన్ల వ్యవధిలో వశిష్టాసనం, ఉష్ట్రాసనం మరియు హలాసనం అనే మూడు వేర్వేరు యోగా ఆసనాలను ప్రదర్శించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్లోకి ప్రవేశించింది.

## ఎకోఫై తో ఎంజి మోటార్ ఇండియా భాగస్వామ్యం



మోటార్ ఇండియా తన టెక్నాలజీ %ఐ% లీజింగ్ ఆర్మ్ ఆటోవర్ట్తో పాటు భారతదేశం యొక్క గ్రీన్ ట్రాన్సిషన్కు ఫైనాన్సింగ్ చేయడానికి కట్టుబడి ఉన్న ఎవర్సోర్స్ క్యాపిటల్ మద్దతుతో ప్రముఖ ఎన్బిఎఫ్సి ఎకోఫై తో ఒక అవగాహన ఒప్పందాన్ని ప్రకటించింది. ఈ సహకారం జెఎస్డబ్ల్యూ ఎంజి యొక్క ఎలక్ట్రిక్ వాహనాల కోసం కొత్త ఫైనాన్సింగ్ ఎంపికలను అన్లాక్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది, సెమీ అర్బన్ మరియు గ్రామీణ ప్రాంతాలతో సహా భారతదేశం అంతటా కస్టమర్లకు వాటిని మరింత అందుబాటులో ఉంచుతుంది. రాబోయే మూడు సంవత్సరాల్లో, ఎకోఫై తో భాగస్వామ్యం 10,000 జెఎస్డబ్ల్యూ ఎంజి ఈవీల కోసం వినూత్న ఫైనాన్సింగ్ మరియు లీజింగ్ సొల్యూషన్లను (ఆటోవర్ట్ ద్వారా అందించబడుతుంది) అందిస్తుంది. ఇది జెఎస్డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా యొక్క ప్రస్తుత మరియు రాబోయే ఎలక్ట్రిక్ వాహనాల కోసం రిటైల్ కస్టమర్లు మరియు బి2బి ఆపరేటర్లలో ఆకర్షణీయమైన లోన్ ఎంపికలు మరియు లీజింగ్ ఏర్పాట్లను కలిగి ఉంటుంది.

భాగస్వామ్యం గురించి ఎకోఫై సహ వ్యవస్థాపకుడు, ఎండి సిఈఓ రాజశ్రీ నంబియార్ మాట్లాడుతూ, "స్థిరమైన చలనశీలతకు మా నిబద్ధతను పంచుకునే దూరదృష్టి గల సంస్థ జెఎస్డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియాతో భాగస్వామిగా ఉండటానికి మేము సంతోషిస్తున్నాము. ఫైనాన్స్ మరియు జెఎస్డబ్ల్యూ లో మా నైపుణ్యాన్ని కలపడం ద్వారాఎంజా యొక్క అత్యాధునిక ఎలక్ట్రిక్ వాహన సాంకేతికత, మేము ఈవీ లను విస్తృత ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాము, సౌలభ్యం లేదా స్థోమతపై రాజీ పడకుండా పచ్చటి భవిష్యత్తును స్వీకరించడానికి వ్యక్తులు మరియు వ్యాపారాలను శక్తివంతం చేయడం."జెఎస్డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా మాట్లాడుతూ "ఈ భాగస్వామ్యం భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణను పెంపొందించడానికి వినూత్నీవీ యాజమాన్య పరిష్కారాలను అందించడానికి జెఎస్డబ్ల్యూ ఎంజి ఇండియా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పరిశ్రమ నిపుణుల సహకారంతో వినూత్న ఫైనాన్సింగ్ సొల్యూషన్లను అందించడం ద్వారా, మేము ఈవీ యాజమాన్యాన్ని మరింత అందుబాటులోకి మరియు విస్తృత ప్రేక్షకులకు అందుబాటులో ఉండేలా చేస్తున్నామన్నారు. కార్తిక్ గుప్తా, చీఫ్ గ్రోత్ ఆఫీసర్, ఆటోవర్ట్ జోడించారు, "భారతదేశం పెద్ద హరిత విప్లవం యొక్క శిఖరాగ్రంలో ఉంది, డిమాండ్ పెరుగుతోంది, అయితే సాధారణ ఫైనాన్సింగ్ పద్ధతులు సరిపోవు. సబ్స్క్రిప్షన్లు, పే-పర్-యూజ్ వంటి ప్రత్యామ్నాయ ఫైనాన్సింగ్ పద్ధతుల అవసరం పెరుగుతోంది, ఇది ఈ పెరుగుతున్న డిమాండ్కు ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని భావిస్తున్నారు.

## 700 స్టోర్ల లక్ష్యంగా దూసుకుపోతున్న జెప్టో ముంబయి దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి




చెందిన కన్జ్యూమర్ ఇంటర్నెట్ కంపెనీ జెప్టో . ఇప్పటికే వినియోగదారులకు ఎన్నో సేవలందిస్తున్న జెప్టో .. రాబోయే రోజుల్లో తన వ్యాపార కార్యకలాపాలను మరింతగా విస్తరించేందుకు సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా వనరుల సమీకరణ చేస్తోంది. దీంతో.. ఇప్పుడు అత్యధికంగా ఓవర్ సబ్ స్క్రైబ్ చేయబడిన రౌండ్లో 3.6 బిలియన్ల విలువ కలిగిన జెప్టో ... 665 మిలియన్ డాలర్లను సేకరించింది. గతంలో 9 నెలల క్రితం కంపెనీ %వి%1.4 బిలియన్ల వాల్యుయేషన్ వద్ద వి235 మిలియన్లను సేకరించింది. అవనీర్, లైట్స్పీడ్ మరియు అవ్రా (అను హరిహరన్ కొత్త ఫండ్) కంపెనీ క్యాప్ టేబుల్లో కొత్త పెట్టుబడిదారులుగా చేరారు. ఇప్పటికే గ్లేడ్ బ్రూక్, నెక్సస్ మరియు స్టెప్స్టోన్ రౌండ్లో గుడ్వాటర్ మరియు లాచీ గ్రూమ్ పెట్టుబడి దారులుగా ఉన్నారు.

ఈ సందర్భంగా కంపెనీ సహ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ అయినటువంటి శ్రీ ఆదిత్ పాలిచా గారు మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ... " దేశవ్యాప్తంగా ఉన్నటువంటి జెప్టో డైనమిక్ స్టోర్లు లాభదాయకంగా మారుతున్నాయి మరియు చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ స్టోర్స్ అన్నీ కలిసి జెప్టో ని మరింత వేగంగా అభివృద్ధి అయ్యేందుకు దోహద పడ్డాయి. మూలధనాన్ని తిరిగి వ్యాపారంలో తిరిగి పెట్టుబడి పెట్టడం ద్వారా మేము మా 350 స్టోర్ ల సంఖ్యను రాబోయే రోజుల్లో 700లకు పెంచాలని అనుకుంటున్నాము. వినియోగదారులను మా సేవల ద్వారా ఆకట్టుకుంటూనే మేము సాపేక్షంగా త్వరలో పబ్లిక్గా వెళ్లడానికి సిద్ధంగా ఉంటామని నేను నమ్ముతున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా సహ వ్యవస్థాపకుడు మరియు సీటీఓ అయినటువంటి కైవల్య వోరా మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ... " జెప్టో మా ఈ తదుపరి ప్రయాణంలో అత్యంత ఉత్తేజకరమైన కొత్త కేటగిరీలను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది. జెప్టో పాస్ వంటి విస్తరిస్తున్న కార్యక్రమాల ద్వారా 10 ఎక్స్టమర్ అనుభవాన్ని అందించే ప్రధాన కొత్త ప్రాజెక్ట్ లు మా వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. అని అన్నారు.

## స్టాన్లీ లైఫ్ స్టైల్స్ ఐపిఓ కి బ్రోకరేజీల మద్దతు



దేశీయంగా అభివృద్ధి చెందిన సూపర్-ప్రీమియం మరియు లగ్జరీ ఫర్నిచర్ బ్రాండ్ స్టాన్లీ లైఫ్స్టైల్స్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఓ) కోసం ప్రముఖ బ్రోకరేజ్ల నుండి "సబ్స్క్రైబ్" రేటింగ్ను అందుకుంది, ఇది బిడ్డింగ్ మొదటి రోజున పూర్తిగా సబ్స్క్రైబ్ చేయబడటానికి దారితీసింది, ఇది కంపెనీ బ్రాండ్ మరియు లగ్జరీ ఫర్నిచర్ మార్కెట్లో దాని వృద్ధి సామర్థ్యం పై పెట్టుబడిదారుల బలమైన విశ్వాసాన్ని సూచిస్తుంది. విశ్లేషకులు ప్రధానంగా ఈ ఐపిఓ గురించి వెల్లడించిన ప్రధాన అంశాలలో స్టాన్లీ లైఫ్స్టైల్స్ యొక్క బలమైన వ్యాపార నమూనా ఒకటి కాగా విభిన్న ఉత్పత్తుల పోర్ట్ఫోలియో మరొకటిగా నిలిచింది. సోఫాలు, ఆర్మ్ చైర్స్, కిచెన్ క్యాబినెట్లు, బెడ్లు, పరుపులు మరియు దిండ్లు వంటి అనేక రకాల గృహ పరిష్కారాలతో పాటుగా విస్తృత శ్రేణి లగ్జరీ ఫర్నిచర్ వస్తువులను కంపెనీ అందిస్తుంది. దీని కస్టమర్లు 300 కంటే ఎక్కువ రంగుల్లో ఉన్న 10 రకాల లెదర్స్ మరియు ఫ్యాబ్రిక్స్ నుండి ఎంచుకోవచ్చు. 2023 ఆర్థిక సంవత్సరంలో రాబడి పరంగా భారతదేశంలోని గృహోపకరణాల విభాగంలో స్టాన్లీ నాల్గవ అతిపెద్ద సంస్థగా నిలిచింది. సూపర్-ప్రీమియం మరియు లగ్జరీ ఫర్నిచర్ విభాగంలోకి ప్రవేశించిన మొదటి కొన్ని భారతీయ కంపెనీలలో ఇది ఒకటి మరియు వివిధ రంగాలలో వివిధ ధర ల వద్ద , అంటే, సూపర్-ప్రీమియం, లగ్జరీ మరియు అల్ట్రా-లగ్జరీ సెగ్మెంట్ లో తమ వివిధ బ్రాండ్ల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తున్న కొన్ని భారతీయ కంపెనీలలో ఒకటిగా నిలిచింది. గత కొద్ది సంవత్సరాలుగా, ఈ బ్రాండ్ అమ్మకాల-కేంద్రీకృత మోడల్ నుండి డిజైన్- ఆధారిత సంస్థగా అభివృద్ధి చెందింది మరియు గృహ పరిష్కారాల యొక్క సమగ్ర ప్రదాతగానూ మారింది. విస్తృత శ్రేణిలో సోఫాలు, ఆర్మ్ చైర్స్ , కిచెన్ క్యాబినెట్లు, పడకలు, పరుపులు మరియు దిండ్లు వంటి అనేక రకాల గృహ పరిష్కారాలను అందించే ఏకైక సూపర్-ప్రీమియం మరియు లగ్జరీ భారతీయ బ్రాండ్గా ఇది నిలిచింది.

అంతేకాకుండా , ' స్టాన్లీ లైఫ్స్టైల్స్' స్థిరమైన రాబడి వృద్ధిని, ఆరోగ్యకరమైన మార్జిన్లను మరియు సమర్థవంతమైన వ్యయ నిర్వహణను ప్రదర్శించింది, ఇది దాని కార్యాచరణ నైపుణ్యం మరియు ఆర్థిక స్థిరత్వాన్ని ప్రతిబింబిస్తుంది.ప్రముఖ బ్రోకరేజీలు తమ ఐపిఓ నోట్లో "భారతదేశంలో ఒక ప్రముఖ సూపర్-ప్రీమియం మరియు లగ్జరీ ఫర్నిచర్ బ్రాండ్ అయిన స్టాన్లీ లైఫ్స్టైల్స్ (ఎస్ఎల్ఎల్ ), దాని ఐపిఓ కు సంబంధించి బహుళ బ్రోకరేజ్ సంస్థల నుండి మొత్తం సానుకూలమైనప్పటికీ , జాగ్రత్త ఆమోదం పొందింది. కంపెనీ యొక్క గణనీయమైన మార్కెట్ ఉనికి , బలమైన రాబడి వృద్ధి మరియు లాభదాయకత ను వారు ప్రశంసించారు. దాని బలమైన బ్రాండ్ అప్పీల్, వినూత్నమైన డిజైన్ మరియు వర్టికల్ ఇంటెగ్రేషన్ పరంగా ఎస్ఎల్ఎల్ ప్రసిద్ధి చెందింది" అని వెల్లడించాయి .

## హ్యుందాయ్ మోటార్ ఇండియా 'ఐ చూజ్ హ్యుందాయ్' బ్రాండ్ ప్రచారం




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన కొత్త బ్రాండ్ ప్రచారాన్ని ప్రారంభించింది, 'ఐ చూజ్ హ్యుందాయ్'. ఈ బహుళ-ఉత్పత్తి ప్రచారం చ ఇండియా డ్రైవ్స్ హ్యుందాయ్ కథనం కింద భారతదేశం అంతటా కస్టమర్లచే నడపబడే హ్యుందాయ్ విభిన్న ఉత్పత్తి లైనప్ను హైలైట్ చేస్తుంది. హ్యుందాయ్ మోటార్ ఇండియా స్థిరంగా కస్టమర్ అవసరాలు మరియు సౌకర్యానికి ప్రాధాన్యతనిస్తుంది, మనశ్శాంతి మరియు సున్నితమైన యాజమాన్య అనుభవాన్ని నిర్ధారిస్తుంది.

'ఐ చూజ్ హ్యుందాయ్" ప్రచారం భారతదేశం హ్యుందాయ్ బ్రాండ్ విస్తృత శ్రేణి మోడల్లు, ప్రసారాలు, ఫీచర్లు మరియు అందుబాటులో ఉన్న ఇంధన ఎంపికలను నొక్కి చెబుతుంది. బెంగాలీ, కన్నడ, మలయాళం, మరాఠీ, తమిళం మరియు తెలుగు అనే ఆరు ప్రాంతీయ భాషలలో ప్రదర్శించబడుతుంది అన్ని హ్యుందాయ్ ఉత్పత్తులను దాని సౌలభ్యం, విస్తృతమైన సేవా నెట్వర్క్, అధునాతన సాంకేతికత, సౌకర్యం, సౌలభ్యం మరియు భద్రత కోసం ఎంచుకుంటుంది.

ఈ ప్రచారం గురించి మాట్లాడుతూ, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సిఓఓ తరుణ్ గార్గ్ ఇలా అన్నారు: "మా తాజా ప్రచారం, ' 'ఐ చూజ్ హ్యుందాయ్', వినూత్నమైన, కస్టమర్-సెంట్రిక్ మార్కెటింగ్ కార్యక్రమాలను నిర్వహించడంలో హెచ్ఎంఐఎల్ తిరుగులేని నిబద్ధతకు ఉదాహరణ. మా మొత్తం ఉత్పత్తి శ్రేణిని ప్రదర్శిస్తూ, ఈ ప్రచారం మా లక్ష్య ప్రేక్షకులతో మరింత అర్థవంతమైన రీతిలో కనెక్ట్ అవ్వడానికి, బ్రాండ్ అవగాహనను పెంచడంలో మాకు సహాయపడుతుంది. కస్టమర్-ఫస్ట్ అప్రోచ్తో, 'ఐ చూజ్ హ్యుందాయ్' క్యాంపెయిన్ విభిన్నమైన కస్టమర్లకు అనువైన విస్తృత శ్రేణి హ్యుందాయ్ ఉత్పత్తులను హైలైట్ చేస్తుంది, ఇది ప్రతి డ్రైవ్ను ఆహ్లాదకరమైన ప్రయాణంగా మారుస్తుంది. . ఈ ప్రచారం ద్వారా, మేము ఇప్పటికే ఉన్న కస్టమర్లతో మా కనెక్షన్ను బలోపేతం చేయడం మరియు వారి యాజమాన్య ప్రయాణాన్ని సుసంపన్నం చేయడం ద్వారా విస్తృత ప్రేక్షకులతో కొత్త బాండ్లను ఏర్పరచుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## ఉత్తమ కంపెనీల జాబితాలో సింక్రోనీకి రెండవ స్థానం




హైదరాబాద్ : ప్రీమియర్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ, సింక్రోనీ , పని చేయడానికి భారతదేశంలోని అత్యుత్తమ కంపెనీలలో ఒకటిగా గుర్తింపు పొందిందని ఈరోజు వెల్లడించింది. సానుకూల, ఉద్యోగ -కేంద్రీకృత కార్యాలయ సంస్కృతిని పెంపొందించడంలో జాతీయ నాయకుడిగా తన స్థానాన్ని పదిలపరుచుకుంటూ ఈ అవార్డును వరుసగా ఏడవ సంవత్సరం సింక్రోనీ సాధించింది. "ఈ గుర్తింపు సింక్రోనీలో మేము కలిగి ఉన్న కష్టపడి పనిచేసే బృందానికి గొప్ప గౌరవంగా నిలుస్తుంది. మా ఉద్యోగులపై పెట్టుబడులు పెట్టడం మా ప్రాధాన్యతాంశం. సింక్రోనీలో, మేము సంబంధాల శక్తిని మరియు పని-జీవిత సౌలభ్యాన్ని విశ్వసిస్తాము. ఆరోగ్యకరమైన పని వాతావరణాన్ని సృష్టించడం ఈ సంబంధాలను పెంపొందించడంలో సహాయపడుతుంది. మా ఉద్యోగులు అభివృద్ధి చెందడానికి మరియు వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి వారికి శక్తినిస్తుంది. మా సహచరులు, సహోద్యోగులు మరియు భాగస్వాములు ఒకే తరహా విలువలను పంచుకుంటారు. సరైనది చేయడానికి అవిశ్రాంతంగా శ్రమిస్తూ ఉంటారు, ఇది మమ్మల్ని గొప్ప జట్టుగా చేసింది. ఒక ఉద్యోగి ఇంటి నుండి లేదా కార్యాలయంలో పనిచేసినా, సంస్థ యొక్క అన్ని స్థాయిలలో వారు ఒకే స్థాయిలో ప్రోత్సాహం మరియు మార్గదర్శకత్వం పొందుతారు " అని సింక్రోనీ కంట్రీ హెడ్ - ఇండియా , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రచనా బహదూర్ అన్నారు. "ఈ అవార్డును అందుకున్నందుకు మేము నిజంగా గౌరవంగా భావిస్తున్నాము. ఈ గుర్తింపు సరిహద్దులను అధిగమించడానికి మరియు ఉత్తమ కార్యాలయం అంటే ఏమిటో పునర్నిర్వచించటానికి మమ్మల్ని ప్రేరేపిస్తుంది "అని ఆమె జోడించారు."పని చేయడానికి భారతదేశపు అత్యుత్తమ కంపెనీలలో రెండవ స్థానంలో నిలిచినందుకు మేము సంతోషిస్తున్నాము" అని హ్యూమన్ రిసోర్సెస్ - ఆసియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గౌరవ్ సెహగల్ అన్నారు. "మొదటి నుండి, మేము మా కస్టమర్లు, ఉద్యోగులు, భాగస్వాములు మరియు కమ్యూనిటీలను అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నాము. ఈ అద్భుతమైన విజయం మా ఉద్యోగుల అంకితభావం వల్ల మాత్రమే సాధ్యమైంది. మా బృందం యొక్క సమిష్టి కృషికి మేము ఈ అవార్డు ను అంకితమిస్తున్నాము" అని అన్నారు ఆయనే మాట్లాడుతూ , "మా ఉద్యోగుల విజయం మరియు సమగ్ర సంస్కృతిని పెంపొందించడంలో మేము లోతుగా పెట్టుబడి పెట్టాము. ఆరోగ్యకరమైన పని-జీవిత సమతుల్యతను కొనసాగించడానికి సౌలభ్యాన్ని అందించడం నుండి కెరీర్ పురోగతికి వనరులను అందించడం వరకు, మేము ప్రతిదీ కవర్ చేస్తాము. సింక్రోనీ ని పని చేయడానికి గొప్ప ప్రదేశంగా చేయడం కొనసాగించడానికి మేము నిరంతరం ఆవిష్కరణలు చేస్తాము, ఇక్కడ ఉద్యోగులు సురక్షితంగా ఉండటంతో పాటుగా వారి అభిప్రాయాలు గౌరవించబడతాయి మరియు వారి సరిహద్దులను అధిగమించడానికి సాధికారత పొందుతారు" అని అన్నారు. సింక్రోనీ విజయాన్ని గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా సీఈఓ బల్బీర్ సింగ్ మెచ్చుకుంటూ, "భారతదేశంలో పని చేయడానికి ఉత్తమమైన కంపెనీలు - 2024"లో స్థానం సంపాదించడం అనేది మీ అసాధారణమైన కార్యాలయ సంస్కృతికి తగిన గుర్తింపు. ఉద్యోగి శ్రేయస్సు, వృద్ధి మరియు చేరికపై మీ దృష్టి మిమ్మల్ని పరిశ్రమ నాయకుడిగా మరియు ఇతరులకు స్ఫూర్తిగా చేస్తుంది. మీ అద్భుతమైన విజయానికి మరోసారి అభినందనలు! " అని అన్నారు.

## యోసిక్ లైఫ్ కోసం కెడిఎం పిలుపు




ముంబై : ప్రముఖ లైఫ్స్టైల్ మొబైల్ యాక్సెసరీస్ బ్రాండ్ కెడిఎం 'కెడిఎం యోసిక్ లైఫ్ ' అనే ప్రత్యేకమైన కాన్సెప్ట్ను ప్రారంభించింది, ఇది తమ దినచర్యలో యోసిక్ లైఫ్స్టైల్ని అనుసరించటానికి నవీన తరంను ప్రేరేపించడానికి రూపొందించబడింది. 'యోసిక్' అనే పదం యోగా మరియు సంగీతం ల సమ్మేళనం. ఇది డిజిటల్ యుగం యొక్క పరిమితులను మరియు ఆధునిక జీవితం యొక్క వేగాన్ని అధిగమించడానికి వ్యక్తులను ప్రోత్సహిస్తుంది. కెడిఎం తమ ప్రత్యేక శ్రేణి ఇయర్బడ్ లైన జెన్ పాడ్లు, స్మార్ట్ పాడ్లు మరియు ఎంపి 3 పాడ్ల ద్వారా ఈ శక్తిని ప్రభావితం చేస్తుంది, ఇవి యోసిక్ అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడ్డాయి. ఈ పరికరాలు వ్యక్తులు తమను తాము యోగా మరియు సంగీత ప్రపంచంలో సజావుగా లీనమయ్యేలా చేస్తాయి.కెడిఎం వ్యవస్థాపకుడు ఎన్ డి మాలి మాట్లాడుతూ, "కెడిఎం యొక్క యోసిక్ లైఫ్ పరిచయం ఆధునిక డిజిటల్ జీవితంలోని అస్తవ్యస్త ధోరణుల నుండి తప్పించుకోవాలనుకునే వ్యక్తులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. కెడిఎం యొక్క వినూత్న ఇయర్బడ్లు యోగా అభ్యాసాన్ని మరియు సంగీత ఆనందాన్ని పెంపొందించే అసమానమైన శ్రవణ అనుభవాన్ని అందిస్తాయి" అని అన్నారు.

కెడిఎం సహ వ్యవస్థాపకుడు బి హెచ్ సుతార్ మాట్లాడుతూ, "కెడిఎం యోసిక్ లైఫ్ సంప్రదాయం మరియు ఆవిష్కరణల సమ్మేళనంగా నిలుస్తుంది, యోగా మరియు సంగీతం యొక్క సమ్మేళనం ద్వారా, ఇది మానవ అనుభవాన్ని మెరుగుపరిచే, శాంతి, సమతుల్యతను మరియు లోతైన సంబంధాన్ని ప్రోత్సహించే పరివర్తనాత్మక జీవనశైలి ఎంపికను అందిస్తుంది" అని అన్నారు.

## క్రెడ్, ఫోన్ పే నుంచి క్రెడిట్ కార్డ్ పేమెంట్లు బంద్!



ప్రధాన ప్రైవేట్ బ్యాంక్లు బిబిపిఎస్' పరిధిలోకి రాకపోవడం కారణం క్రెడిట్ కార్డ్ బిల్లుల చెల్లింపుల్లో ఇబ్బందులు ఎదురుకావటం ఖాయం ఆన్లైన్ ద్వారా క్రెడిట్ కార్డ్ పేమెంట్ల విషయంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ తీసుకొచ్చిన కొత్త రూల్తో కొన్ని ఫిన్టెక్ కంపెనీలు ఇబ్బందుల్లో పడ్డాయి. ఫోన్ పే , క్రెడ్ , బిల్డెస్క్, ఇన్ఫీబీమ్ అవెన్యూస్ వంటి చెల్లింపుల సంస్థల మీద ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కేంద్రీకృత బిల్లింగ్ నెట్వర్క్ ద్వారానే క్రెడిట్ కార్డ్ బిల్ చెల్లింపులు జరగాలని ఇటీవల ఆర్బిఐఆదేశాలు జారీ చేసింది. ఈ నిబంధన 2024 జులై 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుంది. మన దేశంలో, ప్రైవేట్ రంగంలోని ప్రధాన బ్యాంక్లు యాక్సిస్ బ్యాంక్ , హెచ్డీఎఫ్సీ బ్యాంక్ , ఐసీఐసీఐ బ్యాంక్ కలిసి 5 కోట్లకు పైగా క్రెడిట్ కార్డ్ను జారీ చేశాయి. దేశంలో చలామణీలో ఉన్న క్రెడిట్ కార్డుల్లో సగానికి పైగా వాటా ఈ 3 బ్యాంకులదే. అయితే... ఈ ప్రైవేట్ బ్యాంకులు ఇంకా బిబిపిఎస్కు అనుగుణంగా మారలేదు. ఆర్బీఐ కేంద్రీకృత చెల్లింపుల విధానంలోకి ఈ బ్యాంకులు రాకపోతే, కస్టమర్లు ఈ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ బిల్లులను క్రెడ్, ఫోన్ పే వంటి ఫిన్టెక్ ప్లాట్ఫామ్ల ద్వారా చెల్లించలేరు. ఆర్బీఐ కొత్త ఆదేశాన్ని పాటించడానికి బ్యాంక్లకు ఈ నెల 30 వరకే సమయం ఉంది. భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్జూన్ 30 లోపు అన్ని క్రెడిట్ కార్డ్ చెల్లింపులను 'భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ ద్వారా ప్రాసెస్ చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆదేశించింది. విశేషం ఏంటంటే... ఫోన్ పే, క్రెడ్ వంటి ఫిన్టెక్ కంపెనీలు బిబిపిఎస్లో సభ్యులుగా ఉన్నాయి. అయితే... ఇవి క్రెడిట్ కార్డ్ను నిర్వహించట్లేదు. కాబట్టి, క్రెడిట్ కార్డ్ను జారీ చేసే బ్యాంకులు ఆర్బీఐ కొత్త రూల్స్ పాటించడంలో విఫలమైతే ఈ ఫిన్టెక్ కంపెనీలు క్రెడిట్ కార్డ్ చెల్లింపులను ప్రాసెస్ చేయలేవు.గడువు పొడిగింపు కోసం పరిశ్రమ అభ్యర్థనఫిన్టెక్ కార్యకలాపాలు సజావుగా కొనసాగాలంటే, రుణదాతలు (బ్యాంక్లు) ఈ నెల 30 లోగా ఆర్బీఐ నిబంధనల కిందకు రావాలి. గడువు చాలా దగ్గరలో ఉంది కాబట్టి, మరో 90 రోజుల గడువు పొడిగించాలని పరిశ్రమ వర్గాలు కేంద్ర బ్యాంక్ను అభ్యర్థిస్తున్నాయి.ప్రస్తుతం, మన దేశంలో క్రెడిట్ కార్డ్ను జారీ చేసేందుకు అనుమతి ఉన్న 34 బ్యాంకుల్లో 8 బ్యాంక్లు మాత్రమే బిబిపిఎస్ ద్వారా బిల్లు చెల్లింపులు ప్రారంభించాయి. ఈ లిస్ట్లో... ఫెడరల్ బ్యాంక్, కోటక్ మహీంద్ర బ్యాంక్, ఇండస్ఇండ్ బ్యాంక్, ఎస్బీఐ కార్డ్, బ్యాంక్ ఆఫ్ బరోడా కార్డ్ ఉన్నాయి.బిబిపిఎస్ వ్యవస్థను ఆర్బీఐ ఎందుకు తీసుకొచ్చింది?అక్రమ చెల్లింపులకు ముకుతాడు వేయడానికి రిజర్వ్ బ్యాంక్ ఈ కొత్త రూల్ పెట్టింది. క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపులను, చెల్లింపు విధానాలను క్షుణ్నంగా పరిశీలించడానికి, మోసపూరిత లావాదేవీలను గుర్తించి, ఆపడానికి 'భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్' సెంట్రల్ బ్యాంక్కు సాయం చేస్తుంది. ఫలితంగా.. పేమెంట్ ట్రాన్సాక్షన్లను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించే నియంత్రించే సామర్థ్యం ఆర్బీఐలో పెరుగుతుంది.

## 24 నుండి 30 జూన్ వరకు అమేజాన్ బిజినెస్ వేల్యూ డేస్





బెంగళూరు : అమేజాన్ బిజినెస్ వ్యాపార కస్టమర్స్ కోసం 24 జూన్ నుండి 30 జూన్ వరకు కొనసాగే తమ ఫ్లాగ్ షిప్ కార్యక్రమం, బిజినెస్ వేల్యూ డేస్ ని ప్రకటించింది. ఈ కార్యక్రమం వ్యాపార కస్టమర్స్ కు అదనపు ప్రయోజనాలు కేటాయిస్తుంది. కస్టమర్స్ స్మార్ట్ వాచెస్, హోమ్ అండ్ కిచెన్ ఉపకరణాలు, ల్యాప్ టాప్స్, ఆఫీస్ ఫర్నిచర్, సెక్యూరిటీ కెమేరాలు, స్మార్ట్ టీవీలు, వంటి ఉత్పత్తులపై సాటిలేని డీల్స్ మరియు ఆఫర్స్ ను ఆనందించవచ్చు. బిజినెస్ కస్టమర్స్ ల్యాప్ టాప్స్, మానిటర్స్, స్మార్ట్ వాచెస్, ఆఫీస్ ఫర్నిచర్, చిన్న మరియు పెద్ద ఉపకరణాలు, సెక్యూరిటీ కెమేరాలు, డెకార్ మరియు ఫర్నిషింగ్ ఉత్పత్తులు, స్మార్ట్ టీవీలు మరియు ఇతర ఆఫీస్ ఇంప్రూవ్ మెంట్ ఉత్పత్తులలో 70% వరకు డిస్కౌంట్ ను ఆనందించవచ్చు. బిజినెస్ కస్టమర్స్ అదనపు క్యాష్ బాక్స్ 10% ను 9999/- వరకు ఈ ఉత్పత్తులపై పొందవచ్చు.డీల్స్ మరియు ఆఫర్స్ కు అదనంగా, బిజినెస్ కస్టమర్స్ ఉచిత ప్రైమ్ సబ్ స్క్రిప్షన్ కోసం కూడా సైన అప్ చేయవచ్చు మరియు వేగవంతమైన మరియ ఉచిత షిప్పింగ్ ను ఆనందించవచ్చు మరియు తమ అకౌంట్ ను మల్టి-యూజర్ అకౌంట్స్ గా మార్చవచ్చు. ఇది ఒక అమేజాన్ బిజినెస్ అకౌంట్ కింద వారికి బహుళ టీమ్ సభ్యులను చేర్చడానికి అనుమతి ఇస్తుంది మరియు ప్రతి టీమ్ కోసం ఆమోదించబడిన పాలసీలు మరియు బడ్జెట్ గార్డ్ రైల్స్ ను వేరుగా ఏర్పాటు చేయవచ్చు. అమేజాన్ పే లేటర్ ద్వారా తక్షణ క్రెడిట్ ను నమోదు చేయడానికి బిజినెస్ కస్టమర్స్ తమ అర్హతను తనిఖీ చేయవచ్చు మరియు బిజినెస్ వేల్యూ డేస్ సమయంలో తమ నగదు ప్రవాహాన్ని నిర్వహించవచ్చు. అమేజాన్ బిజినెస్ బిల్ టు షిప్ టు ఫీచర్ తో జీఎస్టీ ఇన్ పుట్ క్రెడిట్ పై ఎలాంటి రాజీ లేకుండా వారు ఒక ప్రదేశం నుండి కొనుగోలు చేయవచ్చు మరియు వేరొక ప్రదేశానికి షిప్ చేయవచ్చు. బిజినెస్ కస్టమర్స్ ఇప్పుడు నిరంతరంగా ముందుగా లెక్కించబడిన డిస్కౌంట్స్ తో నిరంతరంగా భారీ పరిమాణం గల ఆర్డర్స్ ను చేయవచ్చు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

## సమస్య అంతా ముఖ్యమంత్రితోనే

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ముఖ్యమంత్రికి శాంతిభద్రతల మీద శ్రద్ధ ఉంటే కిందిస్థాయిలోని హోంగార్డులు, కానిస్టేబుల్స్ కూడా బాగా పని చేస్తారన్నారు. కానీ ముఖ్యమంత్రి లేదా హోంమంత్రి పట్టించుకోకుండా... అధికారులకు వదిలేసినా లేక దుందుడుకు మాటలు మాట్లాడినా తప్పుడు సంకేతాలు వెళతాయన్నారు. కానీ అధికారంలో ఉన్నవారే చంపుతాం... కొడతాం... పేగులు మెడకు వేసుకుంటామని మాట్లాడటం సరికాదన్నారు. అచ్చంపేటలో దాడులు జరుగుతుంటే... ఆ దాడిని ఆపడం మానేసి... వీడియోలు తీయడం ఏమిటని ప్రశ్నించారు. దోపిడీలు, దాడులు, హత్యలు జరుగుతుంటే ముఖ్యమంత్రి కనీసం సమీక్షలు నిర్వహించడం లేదని విమర్శించారు.



కరెంట్ పోయిందని ఎవరైనా చెబితే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇది ఆటవిక రాజ్యమా? లేక రాచరికమా? అని ప్రశ్నించారు. ఇక్కడ సమస్య అంతా ముఖ్యమంత్రితోనే ఉంద న్నారు. హోంశాఖ కూడా తన వద్దే అట్టిపెట్టుకున్న ముఖ్య మంత్రి నిర్ల క్ష్యంగా వ్యవహ రిస్తున్నారని మండి పడ్డారు. ఓ కానిస్టేబుల్పై అత్యాచారం జరిగి తే ముఖ్యమంత్రి కార్యా లయం ఎందుకు పట్టించుకో వడం లేదన్నారు. శాంతిభ ద్రతలపై ముఖ్యమంత్రికి ఆసక్తి లేదని ఆరోపించారు.



# రక్షణ సహకారంపై విస్తృత చర్చ

● షేక్ హసీనా, మోదీ కీలక భేటీ ● 1996 నాటి గంగా జలాల ఒప్పందాన్నే అనుసరిస్తున్నామన్న భారత్- బంగ్లాదేశ్‌లు ● కొన్ని మార్పులు చేయటం ద్వారా ఉపయుక్తమన్న ఇరుదేశాల ప్రధానులు

డిల్లీ: దేశ రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునే దిశగా ముందుకు వెళ్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. రెండు రోజుల భారత్ పర్యటనకు వచ్చిన బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా తో ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఇరుదేశాల రక్షణ సహకారం, సాయుధ బలగాల ఆధునీకరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత విదేశీ నేతలతో మోదీ భేటీ కావడం ఇదే తొలిసారి. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బంగ్లాదేశ్- భారత్ సరిహద్దులో ఉగ్ర కార్యక లపాలను అడ్డుకోవడంతోపాటు శాంతిస్థాపనకు కృషి చేయాలని ఇరుదేశాలు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రెండు దేశాల మధ్య 4096.7 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. భారత్కు పొరుగుదేశాలతో ఉన్న సరిహద్దులో ఇదే పెద్దది. ఇండియన్ ఓషన్ రీజియన్ అంశంలోనూ భారత్కు తోడుగా నిలిచేందుకు బంగ్లాదేశ్ ముందుకు రావడాన్ని మోదీ స్వాగతించారు.

బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోపరేషన్ తోపాటు ఇతర అంతర్జాతీయ ఫోరమ్ల విషయంలోనూ ఇదే సహకారాన్ని కొనసాగిస్తామన్నారు. ఇరుదేశాల మధ్య వాణిజ్య, సహకార సంబంధాల బలోపేతానికి కృషి చేస్తామని మోదీ తెలిపారు. గత 10 ఏళ్లలో మేం ఇరుదేశాల మధ్య 1965 నాటికి ముందున్న సంబంధాలను పునరుద్ధరించాం. ఇకపై డిజిటల్, ఎనర్జీ కనెక్టివిటీపై దృష్టి పెడతాం. తద్వారా ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలు పటిష్ఠమవుతాయి అని మోదీ అన్నారు. మొత్తం 54 నదులు భారత్, బంగ్లాదేశ్ మీదుగా ప్రవహిస్తున్నట్లు గుర్తు చేసిన ప్రధాని.. వరదల నిర్వహణ, ముందస్తు హెచ్చరికలు, తాగునీటి ప్రాజెక్టుల విషయంలో పరస్పరం సహకరించుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 1996 నాటి గంగా జలాల ఒప్పందాన్నే అనుసరిస్తున్నామని, దీనిలో కొన్ని మార్పులు చేయాలని తాజా సమావేశంలో నిర్ణయించామన్నారు. దీని కోసం భారత్ నుంచి ఓ సాంకేతిక బృందం త్వరలోనే బంగ్లాదేశ్కు వెళ్లి అక్కడి అధికారులతో చర్చలు జరుపుతుందని చెప్పారు.

**ఈ-మెడికల్ వీసా :** ఈ సమావేశంలో ఇరుదేశాల ప్రధానులు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. బంగ్లాదేశ్ నుంచి చికిత్స కోసం భారత్కు రావాలనుకునే వారికి ఇకపై ఈ-వీసా సదుపాయాన్ని కల్పించనున్నారు. దీనికోసం రంగ్పూర్లో కొత్తగా అసిస్టెంట్ హై కమిషన్ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నట్లు మోదీ తెలిపారు. బంగ్లాదేశ్లోని వాయవ్య ప్రాంత ప్రజలు సులువుగా భారత్కు వచ్చి చికిత్స పొందే వీలుంటుందని చెప్పారు. బంగ్లాదేశ్తో సంబంధాలకే భారత్ అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని ఈ సందర్భంగా మోదీ స్పష్టం చేశారు.

# సింగరేణిని రక్షించాల్సిన బాధ్యత కేంద్రానిది

● కార్మికుల కష్టాలు నాకు తెలుసు ● కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః సింగరేణిని రక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి కార్మికుల కష్టాలు తనకు తెలుసునన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉందని గుర్తు చేశారు. దీనిని కాపాడే బాధ్యత కేంద్రానికీ ఉందన్నారు. సింగరేణి అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం, విపక్షాలు రాజకీయం కోసం ఉపయోగించుకుంటున్నాయని విమర్శించారు. సింగరేణి దేశంలోని ఉన్నతమైన ప్రభుత్వరంగ సంస్థల్లో ఒకటని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లోపభూయిష్ట నిర్ణయాలతో సింగరేణిని ఆర్థికంగా, నైతికంగా దెబ్బతీసిందని ఆరోపించారు. చాలావరకు నదీ తీర ప్రాంతాల్లో బొగ్గు లభ్యమవుతుందన్నారు. బొగ్గును వెలికితీసే ప్రయత్నం చేసి... ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు. నీట్ పరీక్ష వివాదంపై కూడా కిషన్ రెడ్డి స్పందించారు. నీట్ పరీక్షలో ఎలాంటి లీక్ కాలేదన్నారు. ఒక ప్రశ్నాపత్రానికి బదులు మరో ప్రశ్నాపత్రం మాత్రమే ఇచ్చారన్నారు. ఆ విషయంలోనూ చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చడం లేదన్నారు. ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి... హామీలను అమలు చేయడం లేదన్నారు. కేవలం ఉచిత ఆర్టీసీ బస్సు హామీని మాత్రమే అమలు చేశారన్నారు. ఇతర హామీలను అన్నింటిని విస్మరించారని మండిపడ్డారు.

# తెలంగాణలో హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేస్తాం

● వెయ్యి ఎకరాల్లో ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య సేవలు అందేలా అభివృద్ధి చేస్తాం
● ప్రపంచ దేశాల నుంచి ఎవరైనా వస్తే అన్నీ రకాల వైద్య సేవలు అందేలా తీర్చిదిద్దుతాం
● బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి 24వ వార్షికోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సుమారు వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య సేవలు అందేలా అభివృద్ధి చేయను న్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రపంచ దేశాల నుంచి ఎవరైనా హైదరాబాద్కు వస్తే అన్నీ రకాల వైద్య సేవలు అందేలా దాన్ని తీర్చిది ద్దుతామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఇందులో బసవతారకం ఆస్పత్రి కి కచ్చితంగా చోటు ఉంటుందన్నారు. శనివారం హైదరాబాద్లోని బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి 24వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే, బసవతారకం ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ, ఎంపీ నామా నాగేశ్వరరావు, ప్రముఖ క్యాన్సర్ వైద్యుడు నోరి దత్తాత్రేయుడు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ఆలోచనతో ఏర్పడ్డ బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి 24ఏళ్లుగా కోట్లాది మందికి సేవలందించడం సంతోషకరం. పేదలకు సేవలందించే ఉద్దే



శంతో ఆనాడు ఎన్టీఆర్ ఆస్పత్రి నిర్మాణానికి పూనుకున్నారు. ఆయన ఆలోచనా విధానాలు కొన సాగించాలని ప్రస్తుత ఏపీ సీఎం చంద్రబాబు అప్పట్లో దీని నిర్మా ణం పూర్తి చేసి పేదలకు సేవలు అందించేలా తీర్చిదిద్దారు. వైద్య సేవలు అందుతున్న తీరు చూసి ఎన్టీఆర్ స్వర్గం నుంచి మనల్ని ఆశీర్వదిస్తారు. ఆస్పత్రికి సంబంధించి ఎలాంటి సహకారం కావాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది. నందమూరి బాలకృష్ణ ఆస్పత్రి 25వ వార్షికోత్సవానికి రావాలని కోరుతున్నారు. 30వ వార్షికోత్సవానికి కూడా నేనే ముఖ్యమంత్రి హోదాలో వస్తా. ఆస్పత్రి లీజ్ వివాదాన్ని క్యాబినేట్ నిర్ణయం తీసుకుని పరిష్కరించాం అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో ప్రపంచానికి తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా




నిలవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. గతంలో 12గంటలు పని చేస్తే చాలు అనుకునే వాడినని కానీ పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి 18గంటలు పని చేసే వ్యక్తి అన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో పోటీ పడి పని చేసే అవకాశం వచ్చిందని.. ఒక ఆటగాడి నైపుణ్యం తెలియాలంటే మరొక మంచి ఆటగాడితో పోటీ పడాలని అన్నారు. చంద్రబాబు ఏపీలో ముఖ్యమంత్రి కావడంతో తనతో సహా అధికారులంతా 18గంటలు పని చేయాల్సిన అవసరం ఏర్పడిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో
# ప్రభుత్వం విఫలం

సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ



తెలంగాణ బ్యూరో్ప్రతినిదిః గ్రూప్స్ అభ్యర్థుల, నిరుద్యోగుల డిమాండ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శనివారం బహిరంగ లేఖ రాశారు. గ్రూప్స్ అభ్యర్థులు, నిరుద్యోగులకు క్యాబినెట్ సమావేశంలో న్యాయం చేసేలా నిర్ణయాలు తీసుకుంటుంటారని ఎదురుచూశామని అన్నారు. గ్రూప్ అభ్యర్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు, సమస్యల గురించి ఎలాంటి చర్చ లేకుండా క్యాబినెట్ సమావేశం ముగించారని మండపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మరిచారని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు నెలకు రూ.4,000 భృతి ఇస్తామని మాట ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పటికే ఆరు నెలలు దాటిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలకు రేవంత్ రెడ్డి నియామక పత్రాలను ఇచ్చారు తప్ప కొత్తగా ఒక్క ఉద్యోగం కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

మిమ్మల్ని నమ్మి అధికారంలోకి తీసుకొచ్చిన నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం రోడ్డున పడి అర్తనాదాలు చేయాల్సిన పరిస్థితికి తెచ్చారని చెప్పారు. గ్రూప్ 1, డిఎస్సీ తదితర ఉద్యోగాల కోసం చేపట్టిన నియామక ప్రక్రియ కూడా ఉద్యోగార్థులకు చాలా ఇబ్బంది కరంగా మారిందన్నారు. కనీసం వారు చేస్తున్న విజ్ఞప్తిని వినే పరిస్థితిలో కూడా ప్రభుత్వం లేకపోవడం శోచనీయమన్నారు. మెయిన్స్కు 1 : 50 నిష్పత్తిలో కాకుండా, 1 : 100 నిష్పత్తిలో అభ్యర్థులను అనుమతించాలని కోరారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన గ్రూప్ 2 నోటిఫికేషన్లో 1:15 గా పేర్కొన్నప్పటికీ, అభ్యర్థుల కోరిక మేరకు 1:100 నిష్పత్తిలో మెయిన్స్కి ఎంపిక చేశారని గుర్తుచేశారు. గ్రూప్ 2కు రెండు వేల ఉద్యోగాలు, గ్రూప్ 3కి మూడు వేల ఉద్యోగాలు అదనంగా కలుపుతామని రేవంత్ మాట ఇచ్చారని.. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోటీ పరీక్షల మధ్య కాలవ్యవధి చాలా తక్కువ ఉండడం వల్ల అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఉద్యోగ నియామకాల పరీక్షల తేదీల మధ్య ఎక్కువ వ్యవధి ఉండేలా షెడ్యూల్ సవరించాలని హరీశ్రావు విజ్ఞప్తి చేశారు.

## ప్రశ్నపత్రం లీక్ చేసిన
# ఛానెళ్లపై టెలిగ్రాం కొరడా




● అవకతవకలు జరిగినట్లు వెలుగులోకి రావడంతో స్పందించిన టెలిగ్రాం ● యూజీసీ నెట్ పరీక్ష రద్దయిన వేళ చర్యలు ● పేపర్ లీక్‌కు 10 ఏళ్ల జైలు.. రూ.కోటి వరకూ జరిమానా షురూ

డిల్లీ: నీట్ పేపర్ లీక్ వ్యవహారం, అదే సమయంలో యూజీసీ నెట్ పరీక్ష రద్దు కావడం వంటి పరిణామాలు దేశంలో కలకలం సృష్టిస్తు న్నాయి. ఆ పరీక్ష మంగళవారం జరగ్గా.. దానికి రెండు రోజుల ముందే పరీక్షా పత్రం లీక్ అయిందని, ఆ వెంటనే ఎన్క్రిప్టెడ్ సోషల్ మీడియా ప్లాట్ఫాంలలో అమ్మకానికి ఉంచారని సీబీఐ ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన సంగతి తెలిసిందే. దీనిపై ఓ సోషల్ మీడియా ప్లాట్ఫామైన టెలిగ్రాం స్పందించింది. పేపర్ లీక్తో ప్రమేయం ఉన్న ఛానెళ్లపై చర్యలు తీసుకున్నట్లు ఓ జాతీయమీడియాకు వెల్లడించింది. పరీక్ష పత్రాలకు సంబంధించి అనధికారిక సమాచారాన్ని వ్యాప్తి చేసిన ఛానెళ్లను బ్లాక్ చేసినట్లు టెలిగ్రాం వెల్లడించింది. దేశ చట్టాలకు లోబడి, దర్యాప్తునకు సహకరిస్తున్నామని తెలిపింది. లీకేజీ వ్యవహారంలో ఈ సోషల్ మీడియా సంస్థపైనా విమర్శలు రావడంతో ఈ స్పందన వచ్చింది. దానిలో లీక్ అయిన పేపర్ అసలు పత్రంతో సరిపోలిందని ఇప్పటికే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. యూజీసీ నెట్అ వకతవ కలపై సీబీఐ దర్యాప్తు చేస్తోన్న సంగతి తెలిసిందే. త్వరలో నెట్ పరీక్ష కొత్త తేదీని ప్రకటిస్తామని తెలిపింది. యూజీసీ నెట్ పరీక్షకు దాదాపు 11 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్నకు అర్హత సాధించడానికి, పీహెచ్డీల్లో ప్రవేశాలకు, విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకాలకు అర్హత సాధించడానికి ఈ పరీక్షను కేంద్రం నిర్వహిస్తోంది.

## పార్టీ మారే ఆలోచన లేదు : ఎర్రబెల్లి దయాకర్‌రావు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్రావు స్పందించారు. పార్టీ మారే ఆలోచన తనకు లేదని.. కొందరు కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేశారు. హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో కలిసి ఎర్రబెల్లి దయాకర్రావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిందని కొంత బాధ అయితే ఉందని.. కానీ పార్టీ మారే ఆలోచన ఏ మాత్రం లేదని పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయామనే దానిపై రివ్యూ మీటింగ్లు నిర్వహించానని ఎర్రబెల్లి దయాకర్రావు తెలిపారు. ఏ మండలం, ఏ గ్రామంలో ఎలాంటి ఫలితాలు వచ్చాయి.. ఎవరు పనిచేశారనే దానిపై సమీక్షలు చేశానని పేర్కొన్నారు. ఆ సమయంలోనే తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండించానని చెప్పారు. కేసీఆర్ను ముఖ్యమంత్రిని చేయాలన్నదే తన ధ్యేయమని తెలిపారు. దానికోసమే సిద్ధంగా ఉన్నానని చెప్పారు. దయచేసి తనపై తప్పుడు ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

# పోటీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన శిక్షలు




● సంబంధించిన కఠిన చట్టాన్ని అందుబాటులోకి తెచ్చిన కేంద్రం ● 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.కోటి వరకు జరిమానా

ఢిల్లీ: నీట్ యూజీ 2024, యూజీసీ నెట్ ప్రవేశ పరీక్షల్లో అవకతవకలు సంచలనం సృష్టిస్తున్న వేళ.. ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలకు కేంద్రం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన కఠిన చట్టాన్ని శుక్రవారం అందుబాటులోకి తెచ్చింది. ఈ చట్టం కింద ప్రవేశ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు శిక్షతోపాటు జరిమానా విధిస్తారు. రూ.కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. ప్రభుత్వ పరీక్షల(అక్రమాల నిరోధక) చట్టం-2024కి రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఫిబ్రవరిలో ఆమోదం తెలపగా, కేంద్రం తాజాగా చట్ట నిబంధనలను నోటిఫై చేసింది. ఈ నెల 21 నుంచే ఈ చట్టం అమల్లోకి వచ్చింది. నీట్, నెట్ పేపర్ లీకుల నేపథ్యంలో ఈ చట్టాన్ని నోటిఫై చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్రపతి ఆమోదం పొందిన ఈ చట్టాన్ని ఎప్పుడు అమలు చేస్తారని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ని ప్రశ్నించిన మరుసటి రోజే దీనిపై నోటిఫికేషన్ వెలువడింది. ఇందుకు సంబంధించి న్యాయశాఖ నిబంధనలు రూపొందిస్తున్నట్టు కేంద్ర మంత్రి చెప్పారు. ప్రివెన్షన్ ఆఫ్ అన్ఫెయిర్ మీన్స్ బిల్లు ఫిబ్రవరి 6న లోక్ సభలో ఆమోదం పొందగా.. 9న రాజ్యసభ ఆమోదించింది. అదే నెల 12న రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. యూపీఎస్సీ, రైల్వే ప్రవేశ పరీక్షలు, ఎస్ఎస్సీ, బ్యాంకింగ్ నియామకాలు తదితర పరీక్షల్లో అక్రమాలను అరికట్టేందుకే కేంద్రం ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. దేశ వ్యాప్తంగా నీట్ పరీక్ష పత్రం లీకేజీ ఆందోళనలు జరుగుతున్న వేళ చట్టం అమల్లోకి తీసుకొచ్చారు.

## రాజా గురువును సత్కరించిన ఈటల



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాజా గురువును మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సత్కరించారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కలిసి రాజా గురువు మన ఆది జాంబవ అరుంధతి మాత శక్తిపీఠం గురించి దానికి సంబంధించిన పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రాజా గురువు మాట్లాడుతూ తాము ధర్మం కోసం పనిచేస్తామని, నీతి, నిజాయితీ, ధర్మాన్ని కాపాడేందుకు పనిచేస్తున్న వారికి ప్రభుత్వాలు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ గురువులను గౌరవించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆది జాంబవ అరుంధతి మాత శక్తిపీఠం ఆలయానికి సహకారం అందిస్తామన్నారు. వాటికి కావలసిన వనరులు సమకూర్చి సహాయ సహకారాలు అందించి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

# కెసిఆర్ వస్తానంటే వద్దంటానా

● బిజెపిలోకి కేసీఆర్‌ను ఆహ్వానించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు
● కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు బిజెపిలోకి రండి ● అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్
● లీకేజీల ప్రయోగాశాల కాంగ్రెస్ ● వెంకట్రామ్ రెడ్డి భూములు దళితులకు వచ్చేవరకు కొట్లాడుతా
● బిజెపితోనే మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కారం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హరీష్ రావు బిజెపిలోకి వస్తుండా అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా కెసిఆర్ ఫ్యామిలీని హరీష్ రావు కేటీఆర్ కవితలను బిజెపి పార్టీలోకి సౌ వినయంగా మీడియా ద్వారా ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. బిజెపి పార్టీ విధానం నచ్చి పార్టీ కోసం పని చేస్తామని వచ్చే కమ్యూనిస్టునైనా నక్సలైటు నైనా పార్టీ వదులుకోదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు.తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ నిర్వహించిన మీ ట్ ది ప్రెస్ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత కప్పర ప్రసాద రావు వహించారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఉన్న వెంకట్రాంరెడ్డి అనేక అక్రమాలు చేశారంటూ తెలివిగా ఫామ్ ల్యాండ్ పేరిట క్షీరా సాగర్ దళితుల భూములు కన్నేసిన వెంకట్రాంరెడ్డి ప్రొహిబిటేట్లో పెట్టి రైతులను ఇబ్బంది పెట్టి భూములను రైతుల నుండి తీసుకున్నారన్నారు ప్రభుత్వానికి సిలిండర్ చేస్తే తీసుకున్నామంటూ సాకులు చెప్తున్న వెంకట్రాంరెడ్డి అవినీతి బాగోతం బయటపడ్డదన్నారు. దళితుల భూములు వారికి పెంచేలా న్యాయపోరాటం చేస్తానన్నారు. ఆదేశాలతో జంతు బలిని ఆపాలంటూ ఉన్న కోర్టు ఇచ్చిన ఆర్డర్ తో అక్రమ గో రవాణా అడ్డుకున్న కార్యకర్తలను స్వయాన తానే కోర్టులో కేసు వాదించి బేలు పిటిషన్ వేశానని పాత కేసుల పేరుతో పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని నేడు వారికి బేల్ మంజూరు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

లీకేజీలకు ప్రయోగశాలనే కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ లో జరిగిన అవినీతి మరే పార్టీలోను జరగదని నీట్ పేపర్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు వెలువడే వరకు వేచి చూడాల్సిన అవసరం జగ్గారెడ్డి తెలివి ఉండే మాట్లాడుతున్నాడా అని ఆయనకు పరిశ్రమలపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని మండిపడ్డాడు తెలంగాణలో టిఆర్ఎస్ విఆర్ఎస్ ఇచ్చారని తాము మెదక్ సీటు పై పెట్టుకున్న ఆశలను పార్లమెంటు సీటు బిజెపికిచ్చి కెసిఆర్ ఆశలపై నీళ్లు చల్లారన్నారు. మూడవసారి మోడీ ప్రధానమంత్రి అయ్యేందుకు మెదక్ గెలిపించిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

మల్లన్న సాగర్ భూ బాధితుల సమస్యలను పరిష్కరిస్తానని మినీ ఇండియా గా పేరు ఉన్న పటాన్చెరులోని పరిశ్రమల సమస్యలను పరిష్కరించి. మెదక్ జిల్లాలో పరిశ్రమలు విస్తరింపజేసి ఉపాధి కల్పనే లక్ష్యంగా పని చేస్తానన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం దిశగా కృషి చేస్తానని. జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులు సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ డబ్ల్యూ జె జాతీయ ఉపాధ్యక్షులు పెద్దపురం నరసింహ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ఐ ఎఫ్ డబ్ల్యూ జె కార్యదర్శి భరత్ కుమార్ శర్మ టీజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి కృష్ణ పొడిచెట్టి రమేష్ దాసన్న రాష్ట్ర కార్యదర్శి దశరథ్, కనకా రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి బాపూరావు, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వేముల సుదర్శన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి రాష్ట్ర నాయకులు సాయి శరత్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దేవులపల్లి ఎల్లయ్య సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశోక్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా జనగాం జిల్లా అధ్యక్షులు రమేష్ మెదక్ అధ్యక్షులు రామయ్య కామారెడ్డి, యాదాద్రి భువనగిరి హైదరాబాద్ టీజేయు బృందం తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ చేసిన
# ప్రధాన పూజారి కన్నుమూత

లఖ్నవూ: అయోధ్యలో రామ్లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ వేడుకకు ప్రధాన పూజారిగా వ్యవహరించిన ఆచార్య లక్ష్మీకాంత్ దీక్షిత్ (86) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. శనివారం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. కాశీలో పేరొందిన పండితుల్లో ఒకరిగా గుర్తింపుపొందిన లక్ష్మీకాంత్ స్వస్థలం మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లా. అయితే, ఆయన కుటుంబం తరతరాలుగా కాశీలోనే నివసిస్తోంది. మణికర్ణిక ఘాట్లో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. లక్ష్మీకాంత్ మృతిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉత్తర్రపదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్లు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.

ఆయన్ను దేశంలోని గొప్ప పండితుల్లో ఒకరిగా పేర్కొన్న ప్రధాని మోదీ.. కాశీ విశ్వనాథ్ ధామ్, అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సంస్కృత భాషకు, భారతీయ సంస్కృతికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని సీఎం ఆదిత్యనాథ్ సంతాపం తెలిపారు. జనవరి 22న ప్రధాని మోదీ చేతులమీదుగా అయోధ్య ఆలయంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన విషయం తెలిసిందే.




# సీఎం రేవంత్‌రెడ్డి అందరికీ ఆదర్శం: నందమూరి బాలకృష్ణ

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి అందరికీ ఆదర్శమని హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృాష్ణ అన్నారు. బసవతారకం ఆసుపత్రి సేవల విస్తరణకు సహకరించాలని సీఎం రేవంతడ్డిని కొరిన వెంటనే ఆయన అంగీకరించారని తెలిపారు. శనివారం హైదరాబాద్లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి 24వ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృాష్ణ, ఎంపీ నామా నాగేశ్వరరావు, ప్రముఖ క్యాన్సర్ వైద్యులు నోరి దత్తాత్రేయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృాష్ణ మాట్లాడుతూ.. క్యాన్సర్ మహమ్మారి ప్రజలను పట్టి పీడిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, మాజీ సీఎం ఎన్.టి.రామారావు దూరదృాష్టి కలిగిన వ్యక్తి అని... ఆయన మంచి ఆలోచనతో ఈ ఆసుపత్రిని నిర్మించారని గుర్తు చేశారు. గతంలో బండలతో నిండిన ఈ స్థలంలో బసవతారక ఆసుపత్రి నిర్మించారని.. రోగులకు మంచి సేవలు అందుతున్నాయన్నారు. భారత ప్రధానిగా అటల్ బిహారి వాజ్పేయ్ రూ.6 కోట్లు మంజూరు చేసి ఈ ఆసుపత్రి బలోపేతానికి దోహద పడ్డారని నందమూరి బాలకృాష్ణ వివరించారు.

# నీట్ వివాదంపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు



● పార్లమెంట్ సమావేశాలకు ముందు రోజు ప్యానల్ ఏర్పాటు ● ఇప్పటికే దేశ వ్యాప్తంగా ఆందోళనలతో ఉద్రిక్తతలు ● ఏడుగురు సభ్యులతో కమిటీ.. 2 నివేదిక ఇవ్వాలని ఆదేశం

న్యూఢిల్లీ... నీట్ పేపర్ లీక్పై దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. విద్యార్థి సంఘాలతో పాటు ఆయా విపక్ష పార్టీలు నిరసనలు, ధర్నాలు చేపడుతున్నారు. కొద్ది రోజులుగా ఈ వివాదం రోజురోజుకు ముదురుతోంది. ఇంకోవైపు సోమవారం నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఉభయసభలను ప్రతిపక్షాలు స్తంభింపజేసే అవకాశాలు ఉన్నాయన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. దిద్దుబాటు చర్యలకు పూనుకుంది. నీట్ పరీక్షలు సజావుగా నిర్వహించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఇస్రో మాజీ చీఫ్ కె రాధాకృాష్ణన్ నేతృాత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. ఏడుగురు సభ్యులతో కూడిన ప్యానెల్ను ఏర్పాటు చేసింది. రెండు నెలల్లోగా విద్యాశాఖకు నివేదిక అందజేయాలని కేంద్రం ఆదేశించింది. హెచ్సీయూ వీసీ, ప్రొఫెసర్.బీజేరావు, ఐఐటీ మద్రాస్ ప్రొ.రామమూర్తి, కర్మయోగి భారత్ కో ఫౌండర్ పంకజ్ బన్సల్, ఐఐటీ ఢిల్లీ డీన్ ప్రొ.ఆదిత్య మిత్తల్, కేంద్ర విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ గోవింద్ జైశ్వాల్, ఢిల్లీ ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డా. రణ్దీప్ గులేరియా సభ్యులుగా ఉన్నారు. ప్రవేశ పరీక్షల నిర్వహణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండటం కోసం ఈ కమిటీని ఏర్పాటుచేసినట్లు కేంద్ర విద్యాశాఖ వెల్లడించింది. పరీక్షల నిర్వహణ విధానంలో సంస్కరణలు, డేటా సెక్యూరిటీ ప్రొటోకాల్స్లో పురోగతి, జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరుపై ఈ కమిటీ తగిన సిఫార్సులు చేయనుంది. రెండు నెలల్లోగా తన నివేదికను సమర్పిస్తుందని కేంద్రం తెలిపింది. ఇటీవల నీట్, నెట్ ప్రవేశపరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ అవడం తీవ్ర వివాదాస్పదమైంది. ఈ క్రమంలోనే కేంద్రం తాజాగా ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్ యాక్ట్ 2024ను అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం ఎవరైనా చట్టవిరుద్ధంగా పరీక్ష పేపర్లను అందుకున్నా, ప్రశ్నలు, జవాబులను లీక్ చేసినా నేరంగా పరిగణిస్తారు. బాధ్యులకు 5 నుంచి 10 ఏళ్ల వరకు జైలుశిక్ష, రూ.కోటి వరకు జరిమానా విధించే వీలుంది.

# సోనియమ్మ మాటే శిరోధార్యం

## భారం భరిస్తున్న రేవంత్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. రైతులకు రూ.2 లక్షల రూపాయల రుణాలను ఒకేసారి మాఫీ చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ఎన్నికల సమ యంలో పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ ఇచ్చిన మాటను తూ.చ. తప్పకుండా అమలు చేయను న్నట్టు తెలిపారు. దీని వల్ల సర్కారుపై భారం పడుతుందని అనుకున్నా.. ఆ భారాన్ని సంతోషంగా స్వీకరించనున్నట్టు సీఎం చెప్పారు. తాజాగా మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. మే 6, 2022న వరంగల్ లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ లో రుణ మాఫీ ప్రకటించినట్టు తెలిపారు. తర్వాత ఎన్నికలకు ముందు కూడా.. సోనియా గాంధీ ఇదే విషయాన్ని చెప్పారని.. దీంతో రైతులు తమ వెంటే నడిచారని.ఇప్పుడు వారి 'రుణం' తీర్చుకునే సమయం వచ్చిందన్నారు. ఒకే విడత(సింగిల్ ఫేజ్)లో రైతులకు రూ.2 లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. వరంగల్ డిక్లరేషన్ లో రూ.2 లక్షల రైతు రుణ మాఫీ చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ పార్టీ అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చిందని కొందరు నోటి దురుసుగాళ్లు కామెంట్లు చేశారు. కానీ ఇప్పుడు మేం రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని నిర్ణయించాం" అని రేవంత్ చెప్పారు. ఈ విషయంలో వెనక్కి తగ్గేదలేదన్నారు. దీనివల్ల సర్కారుపై భారం పడుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారని తెలిపారు. అయితే.. అన్నదాతల కోసం.. ఎంత భారమైనా కాంగ్రెస్ పార్టీ మోస్తుందన్నారు. కాగా.. గతంలోనూ బీఆర్ఎస్ సర్కారు రైతులకు రుణ మాఫీ హామీ ఇచ్చింది. కానీ, పూర్తిస్థాయిలో దీనిని సాకారం చేయలేక పోయారు. తొలిసారి రూ.16 వేల కోట్ల రుపాయాలు, రెండోసారి రూ.12 వేల కోట్లు రుణమాఫీ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రెండు విడతల్లో చేసిన రుణమాఫీ రూ.28 వేల కోట్లు మాత్రమే. ప్రస్తుతం 60 – 72 వేల కోట్ల వరకు రైతులకు రుణ మాఫీ చేయాల్సి ఉంటుందని అంచనా. అయితే.. మొత్తం రుణమాఫీ ఒకే విడత చేయాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తున్నా.. దీనికి కొన్ని ఇబ్బందులు వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# గోబెల్స్ తల దించుకునేలా కాంగ్రెస్ ప్రచారం



● బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటే.. సింగరేణి బొగ్గు గనుల వేలమే అందుకు నిదర్శనం ● తోడుదొంగల్లా తెలంగాణ ఆస్తులను తాకట్టుపెడుతున్నారు ● కాంగ్రెస్, బీజేపీపై కేటీఆర్ ఫైర్

తెలంగాణ బ్యూరో[ప్రతవినిధి: సీఎం రేవంత్ రెడ్డిపై, ఆయన చెబుతున్న అబద్ధాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్, ఆయన ప్రభుత్వం చేస్తున్న అబద్ధాల ప్రచారం చూసి జోసెఫ్ గోబెల్స్ కూడా తన సమాధిలోనే తలదించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని పోరాటం చేసి తెలంగాణ సాధించుకున్న పార్టీ తమదన్నారు. మరోవైపు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వినకుండా వాటిని క్రూరంగా అణిచి, వేల మందిని చంపిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. ముఖ్యమంత్రి గద్దెపై రేవంత్ ఎక్కిన తర్వాత కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టుపెడుతున్న తీరు ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడు గమనిస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తమ ప్రభుత్వం తెలంగాణలోని బొగ్గు గనుల అమ్మకాన్ని ఎల్లప్పుడూ వ్యతిరేకించిందన్నారు. అందుకే ప్రభుత్వం ఏ రోజూ వేలంలో పాల్గొనలేదని చెప్పారు. కానీ నేడు కాంగ్రెస్ పార్టీ నిస్సిగ్గుగా వేలంలో పాల్గొని తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ కొడుతుందని తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నియంతృాత్వ పోకడలతో తెలంగాణ బొగ్గు గనులను వేలం వేసిందని, కానీ బీఆర్ఎస్ వ్యతిరేకించడంతో ఇప్పటిదాకా అక్కడ నుంచి ఒక తట్టెడు బొగ్గు కూడా ఆ కంపెనీలు ఎత్తలేదని తెలిపారు. వేలంలో గనులను దక్కించుకున్న రెండు కంపెనీలు కేవలం బీఆర్ఎస్ పార్టీ సింగరేణి ప్రయోజనాల కోసం నిలబడడంతోనే మైనింగ్ ప్రారంభించలేదన్నారు. కేంద్రంలోని బీజేపీ.. గనులను కేటాయించినా, కేవలం రాష్ట్ర ప్రభుత్వ కఠిన వైఖరి, నిబద్ధత వల్లనే ఆ కంపెనీలు సింగరేణి బొగ్గును తవ్వలేకపోయాయని చెప్పారు. ఆ పూర్తి క్రెడిట్ బీఆర్ఎస్కు దక్కుతుందన్నారు. కానీ రేవంత్ పేర్కొన్న ఆ రెండు కంపెనీలు మహారాష్ట్రలో కాంగ్రెస్, శివసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టాక్లి, జెన, బెల్లోర గనులను దక్కించుకున్న విషయం మర్చిపోవద్దని హితవు పలికారు. తెలంగాణ ప్రజల హక్కులను, ఆస్తులను, వనరులను తాకట్టు పెట్టడంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే నదీ జలాల వాటాను వదులుకున్న కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలు తెలుసుకున్నారని చెప్పారు. తాజాగా బీజేపీకి అందిస్తున్న సహకారంతో సింగరేణి సంస్థను ప్రైవేటుపరం చేయాలన్న కుట్ర అందరికీ తెలిసిపోయిందని వెల్లడించారు. గనుల వేలంలో పాల్గొన్న మిమ్మల్ని, మీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని తెలంగాణ చరిత్ర క్షమించదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రానికి మీరు, మీ జాతీయ పార్టీలు చేస్తున్న ద్రోహానికి ప్రజలు సరైన సమయంలో ప్రజలు బలమైన గుణపాఠం చెప్తారని కేటీఆర్ అన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత

### నీట్ పరీక్ష రద్దు చేయాలంటూ విద్యార్థి సంఘాల ఆందోళన

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాచిగూడలోని ఆయన ఇంటిని విద్యార్థి సంఘాల నేతల ఉమట్టడించారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్యూ, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్, వీజేఎస్, వైజేఎస్ విద్యార్థి నాయకులు ఇయన ఇంటిలోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు విద్యార్థులకు మధ్య తోపులాట చోటుచేసుకున్నది. పరిస్థితి అదుపుతప్పుతుండటంతో ఎమ్మెల్సీ వెంకట్తోపాటు విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేశారు. వారిని నల్లకుంట పోలీస్ స్టేషన్కు తరలించారు. నీట్ సమస్యపై కేంద్ర మంత్రిని కలిసేందుకు అపాయింట్మెంట్ కోరామని, అయినా ఆయన ఇవ్వకపోవడంతో ఇంటిని ముట్టడించామని నాయకులు తెలిపారు.

# తెలంగాణ అభివృద్ధిని కాళేశ్వరం చావు దెబ్బతీసింది

## రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ అభివృాద్ధిని చావు దెబ్బతీసింది. సివిల్ కోర్టుకు ఉన్న అధికారాలు జుడీషియల్ కమిషన్కు ఉన్నాయి. మొత్తం ప్రాజెక్టుపై సమగ్ర న్యాయవిచారణ జరిపించాలి. తప్పుల తడక డిజైన్లకు ఎలా అనుమతిచ్చారు. ఇరిగేషన్ అంటేనే మాఫియాగా మారింది అని పలువురు వక్తలు ఆరోపించారు. జుడీషియల్ కమిషన్లను బెదిరించే కేసీఆర్ భూస్వామ్య రాచరిక విధానాలను ఖండించండి, మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపించండి అంటూ తెలంగాణ జలసాధన సమితి, తెలంగాణ రైతుసంక్షేమ సమితిల ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్క్లబ్(లో రౌండ్టేబుల్ సమావేశం జరిగింది. సమితి అధ్యక్షుడు నైనాల గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం వేసిన జుడీషియల్ కమిషన్ విచారణ ప్రభుత్వం రిఫరెన్స్ చేసిన విషయాల వరకు మాత్రమే పరిమితం అవుతుందని అన్నారు. జుడీషియల్ కమిషన్ అంటే సివిల్ కోర్టుకు ఉన్న అధికారాలు ఉంటాయని అన్నారు. న్యాయ నిపుణుల సలహా తీసుకుని ఒక క్రిమినల్ ఫిర్యాదును తయారు చేసి సీఎంకు, డీజీపీకి, ఏసీబీకి పంపిద్దామని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో ఎన్డీఏ, టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు అనేక విషయాల్లో ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నాయని ఆరోపించారు. సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ ప్రపంచంలో అద్భుతమైన ప్రాజెక్టు అని చెప్పుకుంటున్న కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ అభివృాద్ధిని చావు దెబ్బతీసిందని ఆరోపించారు.

# దేశంలోనే అతిపెద్ద స్కామ్ నీట్

## వెంటనే నీట్‌ను రద్దు చేయాలి




● సుప్రీంకోర్టు జడ్జి చేత విచారణ జరపాలి ● అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్న పాలకులు ● వైద్య విద్యను అమ్ముకుంటే.. ఆ వైద్యులు ఎలాంటి వైద్యం అందిస్తారు ● నీట్‌ను రద్దు చేయాలని బీసీ విద్యార్థుల భారీ ప్రదర్శన ● మద్దతు తెలిపిన బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః నీట్ను రద్దు చేసి, పేపర్ లీకేజీ పై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి చే న్యాయ విచారణ జరిపించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృాష్ణయ్య కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల అన్ని వ్యవస్థలు భ్రష్టు పట్టిపోతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ప్రదర్శన జరిపారు. కాచిగూడ చౌరస్తా నుండి బర్కత్ పుర చౌరస్తా వరకు వేలాది మందితో జరిగిన ఈ ప్రదర్శనకు బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృాష్ణ నాయకత్వం వహించగా..సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృాష్ణ, గుజ్జ సత్యం సమన్వయం చేశారు. ఈ సందర్రభంగా నీట్ను రద్దు చేయాలని వందలాది మంది విద్యార్థులు డిమాండ్ చేశారు. సభను ఉద్దేశించి రాజ్యసభ సభ్యులు ఆర్. కృాష్ణయ్య ప్రసంగిస్తూ ఎంతో ప్రతిష్టాత్మకమైన వైద్య విద్యను కేంద్ర ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తుందని ధ్వజమెత్తారు. ప్రపంచంలోనే మన వైద్య, విద్యకు ఒక గొప్ప గుర్తింపు ఉంది దీనిని కొందరు రాజకీయ నాయకులు డబ్బుకు కక్కుర్తి పడి కోట్ల రూపాయలకు కొమ్మక్కై జాతిని అమ్ముకున్నారని విమర్శించారు. నీట్ పేపర్ ను ముందే లీక్ చేశారని, అమ్ముకున్నారని అనే బలమైన సాక్షులు యున్నవి. నీట్ అనేది అతి కష్టమైన పరీక్ష, ప్రతి సంవత్సరం కేవలం ఒకరు లేదా ఇద్దరు మాత్రమే అల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధిస్తారు. కానీ ఈ సారి మాత్రం ఏకంగా 67 మంది అల్ ఇండియా లెవల్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ఇలా ఉండగా రెండు మూడు ర్యాంక్ లు సాదించిన వారు మొత్తం 720 మార్కులకు గాను 719, 718 సాధించారు. కానీ ఈ పరీక్ష చరిత్రలో ఇటువంటి ఫలితాలు ఎప్పుడు రాలేదు. 8 మంది విద్యార్థులకు ఒకే ఎక్సామ్ సెంటర్ నుండి అల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ రావటం బట్టే తెలుస్తుంది, ఈ పరీక్ష నిర్వహణలో జరిగిన లోపాలను బయట పెడుతుంది.

ఎన్టీఏ చేసిన తప్పులను కప్పి పుచ్చుకోవటానికి జూన్ 14.న కాకుండా జూన్ 4.నఎలక్షన్ ఫలితాల రోజునే ఈ పరీక్ష రిజల్ట్స్ కూడా విడుదల చేయటం వెనుకాల కుట్ర దాగిఉంది. టెక్నికల్ సమస్య వలన పరీక్ష నిర్వహించాల్సిన టైమ్ కన్నా లేటుగా నిర్వహించి, మరియు ముగించాల్సిన సమయంలోనే పరీక్ష ముగించగా, సమయం కోల్పోయిన విద్యార్థులు కోర్టుని ఆశ్రయించగా, హడావిడిగా ఎన్టీఏ వారు సమయం కోల్పోయిన విద్యార్థులకు గ్రేస్ మార్క్స్ కలుపుతామని ప్రకటించింది. దీనివలన మెరిట్ స్టూడెంట్స్ నష్టపోయారు. దేశ వ్యాప్త ఆందోళనలతో ఎన్టీఏ గ్రేస్ మార్క్స్ ను తొలగిస్తున్నాము అని తెలిపింది. భారత దేశమంతా ఎలక్షన్ ఫలితాల మీద దృాష్టి సారించిన టైంలో నీట్ రిజల్ట్స్ బయటికి వచ్చాయి. నీట్ రిజల్ట్స్ రావలసిన జూన్ 14.న కానీ, ఎలక్షన్ రిజల్ట్స్ రోజునే హడావిడిగా విడుదల చేశారని రాజ్యసభ సభ్యులు ఆర్. కృాష్ణయ్య ఆరోపించారు. ఈ రోజు నీట్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ చేపట్టారు. నీట్ పై సుప్రీం కోర్టు జడ్జ్ ద్వారా విచారణ చేయ్యించాలని, మెడికల్ వృాత్తి లోకి వెళ్ళాలి అనుకునే విద్యార్థులకి ఎంట్రన్స్ డోర్ అయిన నీట్, భారత దేశంలో అతి పెద్ద స్కామ్ అని, నీట్ పరీక్ష అవకతవకలతో 24 లక్షల విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటం ఆడుతున్న ఎన్టీఏ పై చర్యలు చేపట్టాలని ఆర్. కృాష్ణయ్య డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష నిర్వహణలో విఫలమై ఎన్టీఏ పై సుప్రీం కోర్టు సిటింగ్ జడ్జ్ ద్వారా విచారణ జరిపించి, దీని వెనుక ఉన్న ఎంతటివారినైనా వదిలిపెట్టకుండా దేశ ద్రోహం కింద శిక్షించాలని ఆర్. కృాష్ణయ్య డిమాండ్ చేశారు. నీట్ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు వాళ్ళకు అండగా ఉంటాం వారి పక్షాన పోరాడటం ఆర్. కృాష్ణయ్య నాయకత్వంలో ఉద్యామిస్తామని వేముల రామకృాష్ణ అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, సి. రాజేందర్, అనంతయ్య, చక్రవర్తి, ప్రీతం, పవన్ భాస్కర్, కమల్, శివ, అనిల్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఎకో టూరిజన్ని ఏర్పాటు చేస్తాం

## మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ వ్యాప్తంగా ఎకో టూరిజం (ప్రకృాతి పర్యాటకం) అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నదని అటవీ, పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. పర్యావరణానికి, వన్య ప్రాణులకు ఏ మాత్రం హాని కలగకుండా, వాటి సహజ ఆవాసాలను పరిరక్షిస్తూ, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూ ఎకో టూరిజం పాలసీని అభివృాద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని మంత్రి సురేఖ తెలిపారు.శనివారం డా.బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని అటవీ మంత్రిత్వశాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఎకో టూరిజం కన్సల్టేటివ్ కమిటి చైర్మన్, మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కన్సల్టేటివ్ కమిటి మెంబర్లు అటవీశాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, పిసిసిఎఫ్ (వైల్డ్ లైఫ్) పర్గెయిన్, పిసిసిఎఫ్ (కంపా) సువర్ణ, డబ్ల్యుడబ్ల్యుఎఫ్ ఇండియా, స్టేట్ డైరక్టర్ ఫరీదా తంపల్, తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ (ఎకో టూరిజం) ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ రంజిత్ నాయక్;; జాయింట్ సెక్రటరీ హరిత, డిప్యూటీ సెక్రటరీ(అటవీ) శ్రీలక్ష్మి, సిసిఎఫ్ క్షితిజ, హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ చైర్మన్ ఇమ్రాన్ సిద్దిక్, ఎండోమెంట్స్ జాయింట్ కమిషనర్ రామకృాష్ణారావు, తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ జిఎం ఉపేందర్ రెడ్డి, సిఐఐ మెంబర్ శ్రీదేవి రావు, డిఎఫ్ఓలు శివ ఆశిష్ సింగ్, నవీన్ రెడ్డి, సిద్ధార్థ్ వి సింగ్, కిష్టా గౌడ్, రాహుల్ కె జాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మానకొండూరు ఎమ్మెల్యే సత్యం సతీమణి ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొంపల్లిలోని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నివాసానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి రూపాదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యేకు ధైర్యం చెప్పి పిల్లలను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. సీఎంతో పాటు ఎమ్మెల్యే సత్యంను పరామర్శించిన సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నమ్మకాన్ని మమ్ము చేయను



తెలంగాణ బ్యూరో[ప్రతినిది: నమ్మకాన్ని మమ్ము చేయనని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం మల్కాజ్ గిరి పార్లమెంటు పరిధిలోని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ప్రగతి నగర్ లో గల నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ విజయోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల నమ్మకంతోనే తనను గెలిపించాలని వారి నమ్మకాన్ని వమ్ము చేయనని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం బిజెపి నాయకులు రచ్చ చక్రధర్ ఈటల రాజేందర్ ను ఘనంగా సత్కరించారు. సుజాత, ఉమామహేష్, ప్రసాద్, జీ.వి. రెడ్డి, నాగు, మధుతో పాటు కార్పొరేషన్ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి అచ్చెన్నాయుడుకు సత్కారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు ను తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పు రామకృాష్ణ ఘనంగా సత్కరించారు. శనివారం మంత్రి అచ్చం నాయుడు నివాసంలో ఉప్పు రామకృాష్ణ ఆయనకు షాలో ఒక పూల బొకే అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఉప్పు రామకృాష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృాషి చేసే కింజారవు అచ్చం నాయుడు మంత్రి కావడం అభినందనీయమన్నారు. తన సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ప్రజల కోసం నిరంతరం కృాషి చేసిన అచ్చం నాయుడు భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

# నిరుద్యోగులను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర బిజెపి శాఖ పిలువు మేరకు రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, గ్రూప్స్ రాసే అభ్యర్థుల పట్ల ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేయాలని, గ్రూప్స్ రాసే అభ్యర్థుల డిమాండ్లను నెర వేర్చలని కోరుతూ టీజీపీఎస్సీ కార్యాలయం ముందు రాష్ట్ర బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ నేతృాత్వంలో ముట్టడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ మాట్లాడుతూ విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకపోవడం దుర్మార్గమైనది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కేవలం మాటలకే పరిమితమయ్యాడు తప్ప చేతులకు కాదన్న సంగతి తేటతెల్లమైందన్నారు. అధికారం కోసం ఆరాటపడ్డ రేవంత్ రెడ్డి అందలమెక్కి అందరికీ అన్యాయం చేస్తున్నారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు అందర్నీ విస్మరిస్తూ పాలిస్తుంది అన్నారు. ఇప్పటికైనా వెంటనే నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అలాగే మంత్రి శ్రీధర్ బాబు గ్రూప్ 1 అభ్యర్థుల 1:100 విషయంలో మాట్లాడిన విధానాన్ని ఖండిస్తున్నాం అన్నారు.కాబట్టి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ 1:100 ప్రకారం క్వాలిఫై చెయ్యాలన్నారు. మరియు గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలన్నారు. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి అలాగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పదేపదే చెప్పిన జాబ్ క్యాలెండర్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు లేని పక్షంలో బీజేవైఎం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆందోళనలో తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పవన్ రెడ్డి, గణేష్, బొంగోని సురేష్, ఉపాధ్యక్షులు మహేష్ నామాని, కుమార్ యాదవ, లడ్డు యాదవ్, తరుణ్ రెడ్డి, చితరంజాన్ రెడ్డి, యోగి, అశోక్, ప్రవీణ్, అరవింద్,శ్రీనాథ్, అనితరెడ్డి, ఇందిరా ప్రియా, కోమలి నాయక్, సిరి వెన్నల,శివచంద్రగిరి, భరత్,నితిన్ నాందేకర్, పవన్, తిరుపతి,చరణ్, నవీన్, భగీరత్, యోగి చారి, విక్రమ్, అవినాష్, జగన్, ఈశ్వర్, చక్రి, రాము, అనంతరెడ్డి,సచిన్, సౌరబ్, రణధీర్,అరుణ్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ఇక మన అయ్యన్న అధ్యక్షా...

## ఏపీ అసెంబ్లీ స్పీకర్గా అయ్యన్నపాత్రుడు

## ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ నేత

**ఎన్నో మలుపులతో కూడిన నా సుదీర్ఘ ప్రజాజీవితంలో ఇప్పుడు చట్టసభకు అధ్యక్షత వహించే స్థాయి లభించింది. మహానుభావుడు శ్రీ ఎన్.టి.రామారావు గారి ఆశీస్సులతో రాజకీయాల్లోకి వచ్చిన నేను 'సమాజమే దేవాలయం, పేద ప్రజలే దేవుళ్లు' అన్న మాటను తూచాతప్పకుండా పాటించిన ఆయర నారా చంద్రబాబునాయుడు కల్పించిన ఎన్నో అవకాశాలను వాడుకుని అంచెలంచెలుగా పార్టీలో ఎదిగి ఇప్పుడు శాసనసభలో అధ్యక్షా... అని పిలిపించుకునే అత్యంత గౌరవప్రదమైన స్థానానికి ఎదిగారు. మరిన్ని వివరాలలోకి వెళితే**



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్గా సీనియర్ పొలిటీషియన్, నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసెంబ్లీ స్పీకర్ పదవి కోసం శుక్రవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. అయితే సాయంత్రం వరకు మరెవరూ నామినేషన్ దాఖలు చేయలేదు.

దీంతో అయ్యన్నపాత్రుడు ఏపీ అసెంబ్లీ స్పీకర్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇకపోతే అయ్యన్నపాత్రుడు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నర్సీపట్నం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తెలుగుదేశం పార్టీ నుంచి రాజకీయాల్లోకి వచ్చిన అయ్యన్నపాత్రుడు మంత్రిగా, ఎంపీగా ప్రజలకు సేవలు అందించారు. తాజాగా స్పీకర్ పదవి అయ్యన్నపాత్రుడిని వరించింది. అయ్యన్నపాత్రుడు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల ఆయన అభిమానులు, అనుచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ఏకగ్రీవంగా ఎన్నిక

ఆంధ్రప్రదేశ్ కొత్త స్పీకర్గా నర్సీపట్నం ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడు ఎన్నికయ్యారు. ఈ స్పీకర్ ఎన్నిక ప్రక్రియకు వైసీపీ దూరంగా ఉంది. స్పీకర్ పదవికి నామినేషన్ ఒకటే దాఖలు అయినందున . 16వ శాసనసభాపతిగా ఏకగ్రీవంగా అయ్యన్నపాత్రుడు ఎన్నికైనట్లు ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి శనివారం అధికారికంగా ప్రకటించారు. అనంతరం ఆయనను సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సభాపతి స్థానంలో కూర్చోబెట్టారు. రెండోరోజు సమావేశంలో కొత్తగా ఎన్నికైన ముగ్గురు ఎమ్మెల్యేలు ప్రమాణం స్వీకారం చేశారు.

### ఉదయం నామినేషన్ దాఖలు- సాయంత్రం ఎన్నిక

ఏపీ అసెంబ్లీ స్పీకర్గా చింతకాయల అయ్యన్నపాత్రుడు పేరుని సీఎం చంద్రబాబు నాయుడు ఖరారు చేశారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్ ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడు. పలుమార్లు మంత్రిగా పనిచేసిన సంగతి తెలిసిందే. అయితే ఈసారి సామాజిక సమీకరణాల నేపథ్యంలో కేబినెట్లో చోటు దక్కలేదు. దీంతో అయ్యన్నపాత్రుడు పేరును స్పీకర్గా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించారు. శాసనసభ స్పీకర్గా చింతకాలయ అయ్యన్నపాత్రుడు నామినేషన్ దాఖలు చేశారు. అయ్యన్నపాత్రుడు తరపున కూటమి నేతలు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన వారిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్లు ఉన్నారు.

### మీడియాకు స్వేచ్ఛ

గత ప్రభుత్వ హయాంలో ఈటీవీకి అనుమతి నిరాకరిస్తూ నిబంధనలు విధించింది. ఈటీవీపై ఆంక్షలు తొలగించాలంటూ టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర స్పీకర్కు లేఖ ఇచ్చారు. తక్షణమైన ఆంక్షలు సడలిస్తూ స్పీకర్ తొలిసంతకం చేశారు. ఈటీవీ సహా పలు ఛానళ్ల పై ఉన్న నిబంధనలను సైతం కొట్టివేశారు.

### అయ్యన్న పసుపుయోధుడు

స్పీకర్గా అయ్యన్నపాత్రుడు ఎంపిక కావడం పట్ల సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే" అందరి ఆమోదంతో 16 వ శాసనసభ స్పీకర్గా ఎన్నికైన అయ్యన్నకు శుభాకాంక్షలు. ఏ పదవి ఇచ్చినా దానికి వన్నెతెచ్చిన వ్యక్తి. ఆరు దశాబ్దాలు రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం ఆయనది. వాళ్ల తాత నుంచి వచ్చింది. టీడీపీ పెట్టినప్పటి నుంచి నర్సీపట్నంలో ఆయనే పోటీ చేస్తున్నారు. ఎప్పుడూ పోరాటం చేసే వ్యక్తి, రాజీపడని నాయకుడు. తెలుగు రాష్ట్రాల్లో ఎవర్ని అడిగినా అయ్యన్నగురించి చెబుతారు. ఇప్పుడు కూడా ఫైర్ బ్రాండ్. చనిపోయే వరకు కూడా ఫైర్ బ్రాండ్గానే ఉంటారు. కరుడుగట్టిన పసుపుయోధుడుగా ఉన్నారు. ఉంటారు. 42 ఏళ్లు ఒక నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని ఏడుసార్లు గెలవడం అనేదిఅరుదైన అనుభవం. 42 ఏళ్లుగా పసుపు జెండా మోస్తున్నారు. పార్టీని కన్నతల్లిగా భావించే వ్యక్తి. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన వ్యక్తి. ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి నీళ్ల కోసం వెనుకబడి అనుమతులు తెచ్చుకున్న వ్యక్తి. ఎప్పుడూ పడని ఇబ్బందులు గత ఐదేళ్లు పడ్డారు. ఇంట్లోకి వందల మంది పోలీసులు ఇంట్లో పడ్డారు. అనేక పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టారు. అరెస్టు చేసి స్టేషన్ టూ స్టేషన్ తిప్పారు. 23 కేసులు పెట్టారు. అరవై రెండు సంవత్సరాలు ఉన్న వ్యకితపై రేప్ కేసు కూడా పెట్టారు. అయినా మనోనిబ్బరంతో పోరాడారు. ప్రతి నాయకుడిలో స్ఫూర్తి దాయకమైన విషయాలు ఉంటాయి. అందుకే ఎక్కువ సార్లు విజయం సాధిస్తారు. అలాంటి పాజిటివ్ పాయింట్లు అయ్యన్నలో ఉన్నాయి. మనల్ని ఎంపిక చేసిన ప్రజలకు ఏం చేయాలి. తాత్కాలికంగా ఏం చేయాలి. దీర్ఘకాలంలో ఏం చేయాలో ఆలోచించి పని చేయాలి. అందరిపై పవిత్రమైన ఉన్నతమైన బాధ్యత ఉంది. చట్టసభల్లో సభ్యుల ప్రవర్తన వ్యాఖ్యలు ప్రజలు గమనిస్తుంటారు. ఎమ్మెల్యేగా సమర్థంగా పనిచేస్తే ప్రజలు గౌరవిస్తారు.




### అయ్యన్నది ఒకటే జెండా ప్రజల అజెండా:

స్పీకర్గా అయ్యన్నను ఎంపి చేయడంపై ఏపీ అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... "ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచించే వ్యక్తి అయ్యన్న. ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా చాలా అనుభవం ఉంది. అయ్యన్న అంటే పోరాటం, ఓ పౌరుషం, మీ నాయకత్వంలో అనేక మంచి పనులు జరిగాయి. నాకు ఎప్పుడు సలహా కావాలన్నా మీతో సంప్రదించాను, ఒకే పార్టీ, ఒకటే జెండా ప్రజల అజెండాగా రాజకీయం చేశారు. అనేక అక్రమ కేసులు పెట్టి వేధించినా అయ్యన్న భయపడలేదు" మంత్రి నారా లోకేశ్

### ఎక్కువ అవకాశం ఇస్తా

అసెంబ్లీలో మాట్లాడేటప్పుడు హుందాతనం అవసరం అని స్పష్టం చేశారు. అందుకోసం అవసరమైతే శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తామని అన్నారు. సమస్యలను సభలో ఎలా ప్రస్తావించాలో తెలుసుకోవాలని సూచించారు. శాసనసభ కార్యకలాపాలను రాష్ట్ర ప్రజలంతా చూస్తారని, 16వ శాసనసభకు గుర్తింపు వచ్చేలా ఎమ్మెల్యేలందరూ సహకరించాలని స్పీకర్ హోదాలో అయ్యన్నపాత్రుడు విజ్ఞప్తి చేశారు. "ప్రజలు మనకు ఇచ్చింది పదవి కాదు, బాధ్యత. ఈ సభలో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. మహిళా ఎమ్మెల్యేలు, ఉన్నత విద్యావంతులు, కొత్త మంత్రులు ఉన్నారు. నేను ఈ సభలో తక్కువ మాట్లాడతా, మీకు ఎక్కువ అవకాశం ఇస్తా. ప్రజలకు పనికొచ్చే విధంగా అందరం కలిసి ఈ సభను గౌరవ సభగా నడిపించుకుందాం" అని అయ్యన్న పేర్కొన్నారు.

## అయ్యన్నపాత్రుడి రాజకీయ నేపథ్యం



ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పదవుల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఎవరి అంచనాలకు అందకుండా కేబినెట్ కూర్పు నిర్వహించిన చంద్రబాబు నాయుడు అనంతరం శాఖల కేటాయింపుల విషయంలోనూ అంతే వ్యూహాత్మకంగా కట్టబెట్టారు. ఇకపోతే కేబినెట్లో సీనియర్లకు చోటు కల్పించలేదు చంద్రబాబు నాయుడు. సామాజిక – ప్రాంతీయ సమీకరణాల నేపథ్యంలో సీనియర్లను పక్కనబెట్టి కొత్తవారికి చోటు కల్పించిన సంగతి తెలిసిందే. తాజాగా ఏపీ అసెంబ్లీ స్పీకర్ పదవి వ్యవహారంలోనూ చంద్రబాబు నాయుడు ఆచితూచి వ్యవహరించినట్లు తెలుస్తోంది. ఏపీ అసెంబ్లీ స్పీకర్గా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడిని ఖరారు చేశారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్ ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడు. పలుమార్లు మంత్రిగా పనిచేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులుగా అయ్యన్నపాత్రుడు ఉన్నారు. ఈ ఎన్నికల్లో అఖండ విజయం సాధించారు మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు. అయ్యన్నపాత్రుడుకు ఖచ్చితంగా మంత్రివర్గంలో చోటు దక్కుతుందని అంతా భావించారు. కానీ అది జరగలేదు. అయ్యన్నపాత్రుడుకు కేబినెట్లో చోటు కల్పిస్తే అటు మాజీమంత్రులు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ మూర్తిలకు చోటు కల్పించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఎవరికి ఇచ్చినా మరో ఇద్దరి నుంచి వ్యతిరేకత వెల్లడించే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఎవరికీ ఇవ్వలేదు సీఎం చంద్రబాబు నాయుడు. ఈ క్రమంలో అయ్యన్నపాత్రుడుకు స్పీకర్ పదవి కట్టబెట్టాలని నిర్ణయించుకున్నారు. ఇకపోతే మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏడుసార్లు గెలుపొందారు. ఏడోసారి గెలుపొంది అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారు. తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన అయ్యన్నపాత్రుడు 1983, 85, 94, 99, 2004, 2014,2024 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. మరోవైపు 1996లో అనకాపల్లి నుంచి లోక్సభకు పోటీ చేసి గెలుపొందారు. అటు నందమూరి తారక రామారావు, చంద్రబాబు మంత్రివర్గాల్లో పనిచేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అయ్యన్నపాత్రుడుకు ఈసారి స్పీకర్గా అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది.

## ఎన్నికైనందుకు సంతోషంగా ఉంది

అసెంబ్లీ స్పీకర్గా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల అయ్యన్నపాత్రుడు సంతోషం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ సభ్యులు తనను స్పీకర్గా నామినేట్ చేశారు అని వెల్లడించారు. ఈ క్రమంలోనే నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. అయితే సాయంత్రం వరకు నామినేషన్ దాఖలు చేసేందుకు గడువు ఉందని.. అయితే ఎవరూనామినేషన్ దాఖలు చేయకపోవడంతో ఏకగ్రీవం అయినట్లు తెలిపారు. రాజకీయాల్లో ఒక సీనియర్ నేతగా ఎన్నో పదవులు అధిరోహించానని.. తాజాగా స్పీకర్ పదవికి ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. స్పీకర్గా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. స్పీకర్గా కుర్చీలో కూర్చున్న తర్వాత పార్టీ గుర్తు రాకూడదు అని చెప్పుకొచ్చారు. గౌరవ సభ్యులకు కూడా మాట్లాడేందుకు ప్రాధాన్యత కల్పిస్తానని అయ్యన్నపాత్రుడు వెల్లడించారు.







## అత్యధిక సిక్సర్లు సాధించిన ప్లేయర్‌గా నికోలస్ పూరన్

బార్బడోస్ వేదికగా అమెరికాతో జరిగిన మ్యాచ్లో వెస్టిండీస్ ఆల్రౌండ్ షోతో అదరగొట్టింది. తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి గ్రూప్-2 పాయింట్ల టేబుల్లో రెండో స్థానానికి చేరింది. సెమీస్ ఆశలు సజీవంగా ఉంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన యునైటెడ్ స్టేట్స్ 19.5 ఓవర్లలో 128 పరుగులకు ఆలౌటైంది. ఆండ్రీస్ గౌస్ (29; 16 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. వెస్టిండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ (3/19, రసెల్ (3/31) చెరో మూడు వికెట్లు, అల్జారీ జోసెఫ్ (2/31) రెండు వికెట్లతో సత్తాచాటారు. పవర్ప్లేలో అమెరికా 48/1తో సత్తాచాటినా తర్వాత విండీస్ బౌలర్లు క్రమంగా వికెట్లు తీసి దెబ్బకొట్టారు. అనంతరం ఛేదనలో వెస్టిండీస్ 10.5 ఓవర్లలోనే వికెట్ కోల్పోయి ఘన విజయం సాధించింది. ఓపెనర్ షై హోప్ (82 నాటౌట్; 39 బంతుల్లో, 4 ఫోర్లు, 8 సిక్సర్లు) విధ్వంసం సృష్టించాడు. నికోలస్ పూరన్ (27; 12 బంతుల్లో, 1 ఫోర్, 3 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. జాన్సన్ చార్లెస్ (15; 14 బంతుల్లో, 2 ఫోర్లు) నిలకడగా ఆడినా హోప్ చెలరేగడంతో వెస్టిండీస్ పవర్ప్లేలో 58 పరుగులు చేసింది. అయితే ఏడో ఓవర్లో జాన్సన్ ఔటవ్వడంతో వెస్టిండీస్ స్కోరుబోర్డు మరింత వేగంగా పరుగులు పెట్టింది. హోప్కు పూరన్ చక్కని సహకారం అందించాడు. ఓ బౌండరీ, మూడు సిక్సర్లతో జట్టు వేగంగా విజయతీరాలకు చేరడంతో కీలక పాత్ర పోషించాడు. ఈ క్రమంలో అరుదైన రికార్డు బద్దలుకొట్టాడు. ఓ టీ20 వరల్డ్ కప్ ఎడిషన్లో అత్యధిక సిక్సర్లు సాధించిన ప్లేయర్గా నికోలస్ పూరన్ చరిత్ర సృష్టించాడు. ఈ ప్రపంచకప్లో పూరన్ టాప్ స్కోరర్. ఆరు మ్యాచ్లో 45 సగటుతో, 148 స్ట్రైక్రేటుతో 227 పరుగులు చేశాడు. ఇందులో 15 ఫోర్లు, 17 సిక్సర్లు ఉన్నాయి.

# అదరగొట్టిన హార్దిక్ పాండ్యా

### చెలరేగిన శివమ్ దూబే, కోహ్లీ





టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా బంగ్లాదేశ్తో జరుగుతున్న సూపర్-8 మ్యాచ్లో భారత బ్యాటర్లు దుమ్మురేపారు. క్రీజులోకి వచ్చిన ప్రతీ ఒక్కరు దూకుడుగా ఆడటంతో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 196 పరుగులు చేసింది. హార్దిక్ పాండ్యా(27 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 50 నాటౌట్) విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగగా.. శివమ్ దూబే(24 బంతుల్లో 3 సిక్సర్లతో 34), విరాట్ కోహ్లీ(28 బంతుల్లో ఫోర్, 3 సిక్సతో 37), రిషభ్ పంత్(24 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సతో 36) మెరుపులు మెరిపించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో తంజిమ్ హసన్ షకీబ్(2/32), రిషద్ హొస్సేన్(2/43) రెండేసి వికెట్లు తీయగా.. షకీబ్ అల్ హసన్ ఓ వికెట్ తీసాడు. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ దూకుడైన ఆరంభాన్ని అందించారు. దాంతో టీమిండియా 3.4 ఓవర్లలోనే 39 పరుగులు చేసింది. 3 ఫోర్లు, ఓ భారీ సిక్సర్తో దూకుడు కనబర్చిన రోహిత్ శర్మ అదే జోరులో భారీ షాట్ ఆడబోయి క్యాచ్ ఔట్గా వెనుదిరిగాడు. క్రీజులోకి రిషభ్ పంత్ రాగా.. విరాట్ కోహ్లీ తన బ్యాట్కు పనిచెప్పాడు. దాంతో పవర్ ప్లేలో టీమిండియా వికెట్ నష్టానికి 53 పరుగులు చేసింది. కోహ్లీ తన ట్రేడ్ మార్క్ సిక్సర్లతో హాఫ్ సెంచరీ దిశగా సాగాడు. కానీ అతని జోరుకు తంజిమ్ హసన్ షకీబ్ బ్రేక్ వేసాడు. స్టన్నింగ్ డెలివరీతో కోహ్లీని క్లీన్ బౌల్డ్ చేశాడు. అదే ఓవర్లో సూర్యకుమార్ యాదవ్ కీపర్ క్యాచ్గా వెనుదిరిగాడు. క్రీజులోకి శివమ్ దూబే రాగా.. పంత్ తనదైన శైలిలో చెలరేగాడు. భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. అతను కూడా అదే జోరులో క్యాచ్ ఔట్గా వెనుదిరిగాడు.



దాంతో హార్దిక్ పాండ్యా బ్యాటింగ్కు రాగా.. శివమ్ దూబే తనదైన శైలిలో చెలరేగాడు. ముఖ్యంగా స్పిన్నర్లపై ఎదురు దాడికి దిగి భారీ సిక్సర్లు బాదాడు. కానీ అతని జోరుకు రిషద్ హొస్సేన్ బ్రేక్ వేసాడు. సూపర్ బాల్తో క్లీన్బౌల్డ్ చేశాడు. అక్షర్ పటేల్ సాయంతో దూకుడుగా ఆడిన హార్దిక్ పాండ్యా ఆఖరి బంతికి బౌండరీ బాది 27 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. టీ20ల్లో హాఫ్ సెంచరీ నమోదు చేసిన తొలి టీమిండియా ఆరో బ్యాటర్గా హార్దిక్ పాండ్యా చరిత్రకెక్కాడు.



### జస్ప్రీత్ బుమ్రా టీమిండియాకు

# దేవుడిచ్చిన వరం

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్లపై మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసల జల్లు కురిపించాడు. బుమ్రా టీమిండియాకు దేవుడిచ్చిన వరమని చెప్పిన రాయుడు... సూర్యకుమార్ యాదవ్ తన బ్యాటింగ్తో క్రికెటర్లందరికి పాఠాలు చెబుతున్నాడని కొనియాడాడు.టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. వరుసగా 4 మ్యాచ్లో విజయా సాధించింది. ఈ నాలుగు మ్యాచ్లో బుమ్రా కీలక పాత్ర పోషించాడు. గ్రూప్ దశలో ఆడిన మూడు మ్యాచ్లో రెండింటిలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచాడు. ఐర్లాండ్తో మ్యాచ్లో రెండు వికెట్లు తీసిన బుమ్రా.. దాయాదీ పాకిస్థాన్తో జరిగిన హైఓల్టేజ్ మ్యాచ్లో 3 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. అమెరికా జట్టుపై వికెట్లు తీయనప్పటికీ పొదుపుగా బౌలింగ్ చేశాడు. అఫ్గానిస్థాన్తో జరిగిన సూపర్-8 మ్యాచ్లో బుమ్రా నిప్పులు చెరిగాడు. 3 వికెట్లు పడొట్టి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇప్పటి వరకు 4 మ్యాచ్లు ఆడిన బుమ్రా మొత్తం 8 వికెట్లు తీసాడు. అఫ్గాన్తో మ్యాచ్లోనూ సూర్యకుమార్ యాదవ్ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. టాపార్డర్ విఫలమైన వేళ కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 'బుమ్రా ఎప్పటిలాగే అద్భుతంగా రాణిస్తున్నాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాణించే సత్తా అతనికి ఉంది. బుమ్రా వరల్డ్ క్లాస్ పేసర్. భారత జట్టుకు దేవుడు ఇచ్చిన బహుమతి. భారత జట్టులో బుమ్రా ఉండటం భారతీయుల అదృష్టం. సూర్యకుమార్ యాదవ్ కూడా అద్భుతంగా ఆడారు. బ్యాటర్లందరికీ తన బ్యాటింగ్తో పాఠాలు చెబుతున్నాడు. ముఖ్యంగా స్లో వికెట్పై ఎలా ఆడాలో చూపిస్తున్నాడు. అతను ఫుట్వర్క్ను బాగా ఉపయోగించుకుంటున్నాడు. వరల్డ్ క్లాస్ స్పిన్నర్లను క్రీజుకు రెండు మీటర్ల దూరం ఉండి ఆడుతున్నాడు.'అని అంబటి రాయుడు చెప్పుకొచ్చాడు. సూపర్-8లో శుభారంభం చేసిన టీమిండియా.. మరికాసేపట్లో బంగ్లాదేశ్తో జరిగే మ్యాచ్లో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్లో విజయం సాధిస్తే టీమిండియా సెమీస్ బెర్త్ ఖరారు అవుతోంది. ఓడితే మాత్రం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటుంది.

### మ్యాచ్‌ను ముగించే ఛాన్స్ ధోనీకి ఎందుకు ఇచ్చానని

# ఇప్పటికీ బాధపడుతాను



టీమిండియా మాజీ ఓపెనర్, కాబోయే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తన క్రికెట్ కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తన క్రికెట్ కెరీర్లో ఇప్పటికీ పశ్చాత్తాపపడే విషయం ఏదైనా ఉందా అంటే అది 2011 వన్డే ప్రపంచకప్లో భారత విజయ లాంఛానాన్ని పూర్తి చేయకపోవడమేనని తెలిపాడు. ఆ మ్యాచ్లో 97 పరుగులతో రాణించిన తాను మ్యాచ్ ముగించే అవకాశాన్ని ధోనీకి వదిలేయడాన్ని ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నానని చెప్పాడు. ముంబైలోని వాంఖడే మైదానం వేదికగా శ్రీలంకతో జరిగిన 2011 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో గౌతమ్ గంభీర్ అసాధారణ ఇన్నింగ్స్ ఆడాడు. 275 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా ఆరంభంలోనే ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. దాంతో భారత బ్యాటర్లపై తీవ్ర ఒత్తిడి నెలకొనగా.. కుర్రాడైన విరాట్ కోహ్లీ(35)తో కలిసి గంభీర్ ఇన్నింగ్స్ నెలబెట్టాడు.

**టీమిండియాను ఆదుకున్న గంభీర్..**

కోహ్లీతో మూడో వికెట్కు 83 పరుగులు జోడించిన గంభీర.. ధోనీతో నాలుగో వికెట్కు 109 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. సెంచరీ మూడు పరుగుల వ్యవధిలో ఒత్తిడిని అధిగమించలేక క్లీన్ బౌల్డ్ అయ్యాడు. మరోవైపు మహేంద్ సింగ్ ధోనీ(91 నాటౌట్), యువరాజ్ సింగ్(21 నాటౌట్) కలిసి తనదైన శైలిలో మ్యాచ్ను ముగించాడు. ధోనీ కొట్టిన విన్నింగ్ సిక్స్.. 'ధోనీ.. ఫినిషెస్ ఆఫ్ ఇన్ స్టైల్.. ఇట్స్ మెగ్నిఫిషెంట్ స్ట్రైక్ ఇంటూ ది క్రౌడ్. ఇండియా లిఫ్ట్ ది వరల్డ్ కప్ ఆఫ్టర్ 28 ఈయర్స్...'అని రవిశాస్త్రి చెప్పిన కామెంట్రీ ఇప్పటికీ క్రికెట్ అభిమానులకు గుర్తుంది. 2011 వన్డే ప్రపంచకప్ గురించి చర్చ వచ్చిన ప్రతీసారి ధోనీ సిక్స్ గురించి మాట్లాకుంటారు.

# సౌతాఫ్రికా చేతిలో ఇంగ్లండ్ ఓటమి



టీ20 ప్రపంచకప్ 2024లో ఇంగ్లండ్ జట్టు ప్రయాణం పడుతూ లేస్తూ సాగుతోంది. గ్రూప్ దశలోనూ ఆస్ట్రేలియా చేతిలో ఓడి అతి కష్టం మీద టోర్నీలో ముందడుగు వేసిన ఇంగ్లండ్.. సూపర్-8లోనూ అదే తడబాటును కొనసాగిస్తోంది. వెస్టిండీస్పై ఘన విజయం సాధించిన ఇంగ్లండ్.. సౌతాఫ్రికా చేతిలో మాత్రం ఓటమిపాలైంది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్లో ఇంగ్లండ్ 7 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 163 పరుగులు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ క్వింటన్ డికాక్ ( 38 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 65) మెరుపు ఇన్నింగ్స్ ఆడగా.. డేవిడ్ మిల్లర్ ( 28 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 43) విలువైన పరుగులు చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ (3/40) మూడు వికెట్లు తీయగా.. మోయిన్ అలీ, ఆదిల్ రషీద్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 156 పరుగులు చేసింది. హ్యారీ బ్రూక్(37 బంతుల్లో 7 ఫోర్లతో 53), లియామ్ లివింగ్స్టోన్(17 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సతో 33) పోరాడినా ఫలితం లేకపోయింది. ఈ పరాజయం ఇంగ్లండ్ సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. గ్రూప్-2లో సౌతాఫ్రికా, వెస్టిండీస్, అమెరికాలతో ఉంది. సౌతాఫ్రికా రెండు మ్యాచ్లకు రెండు గెలిచి 4 పాయింట్స్తో టాప్లో ఉండగా.. వెస్టిండీస్ రెండింటిలో ఒకటి గెలిచి 1.814 రనట్తో రెండో స్థానంలో ఉంది. ఇంగ్లండ్ రెండు మ్యాచ్లకు ఒకటి గెలిచి 0.412 రనట్తో మూడో స్థానంలో ఉంది. టాప్-2లో నిలిచిన జట్లు సెమీస్కు అర్హత సాధిస్తాయి. సూపర్-8లో ఇంగ్లండ్ తమ చివరి మ్యాచ్ను పసికూన అమెరికాతో ఆడనుంది. ఇంగ్లండ్ సెమీస్ చేరాలంటే ఈ మ్యాచ్లో మెరుగైన రనట్తో విజయం సాధించాలి. ముందుగా బ్యాటింగ్ చేస్తే 160 ప్లస్ రన్స్ చేయడంతో పాటు 10 పరుగుల తేడాతో విజయం సాధించాలి. ఛేజింగ్కు దిగితే మాత్రం ఒక ఓవర్ మిగిలి ఉండగానే లక్ష్యాన్ని పూర్తి చేయాలి.

# కొంపముంచిన అమెరికా



### డేంజర్ జోన్‌లో ఇంగ్లండ్-దక్షిణాఫ్రికా

20 : టీ20 వరల్డ్ కప్లో పసికూనలు పరోక్షంగా స్ట్రాంగ్ టీమ్స్ను ప్రభావం చూపిస్తున్నాయి. కొన్ని జట్లకు అది వరంగా, మరికొన్ని జట్లకు శాపంగా మారుతోంది. గ్రూప్-బిలో ఉన్న ఒమన్ జట్టు చిత్తుగా ఓటమిపాలవ్వడం స్కాట్లాండ్కు ఎఫెక్ట్గా మారింది. ఒమన్ ఇంగ్లండ్కు భారీగా నెట్రన్రేటు ఇచ్చింది. దీంతో ఇంగ్లండ్తో స్కాట్లాండ్ సమంగా అయిదు పాయింట్లు సాధించినప్పటికీ ఇంటి ముఖం పట్టింది. ఇప్పుడు సూపర్-8లోనూ అమెరికా సెమీఫైనల్స్ రేసును కంట్రోల్ చేస్తోంది. సూపర్-8లోని గ్రూప్-2లో సౌతాఫ్రికా, వెస్టిండీస్, ఇంగ్లండ్తో పాటు అమెరికా ఉన్న విషయం తెలిసిందే. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి మ్యాచ్లో అమెరికా 18 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. సఫారీ సేనపై గట్టి పోటీ ఇచ్చి ఆఖర్లో తడబడింది. కానీ శనివారం వెస్టిండీస్తో జరిగిన మ్యాచ్లో చిత్తుగా ఓడింది. 129 పరుగుల లక్ష్యాన్ని కనీసం 11 ఓవర్ల వరకు కూడా కాపాడుకోలేకపోయింది. వెస్టిండీస్ వికెట్ కోల్పోయి 10.5 ఓవర్లలో ఘన విజయం సాధించింది. విండీస్ ఖాతాలో నెట్ రన్ రేట్ గణనీయంగా పెరిగింది. ఫలితంగా గ్రూప్-2 నుంచి సెమీఫైనల్స్ బెర్తు సమీకరణాలు తారుమారయ్యాయి. అమెరికా ఘోర పరాజయం కారణంగా ప్రస్తుతం గ్రూప్-2 టాప్లో ఉన్న దక్షిణాఫ్రికా కూడా డేంజర్ జోన్లో పడింది. ఇక ఇంగ్లండ్కు డూ ఆర్ డైతో పాటు రికార్డు విజయం సాధించేలా పరిస్థితి ఎదురైంది. అమెరికా ఓటమి తర్వాత దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ సెమీ అవకాశాలు ఎలా మారాయంటే.. దక్షిణాఫ్రికా ఆడిన రెండింట్లో గెలిచి నాలుగు పాయింట్లతో +0.625 నెట్రన్రేటుతో ఉంది. అయితే వెస్టిండీస్కు (2 పాయింట్లు, +1.814) మెరుగైన రనటు ఉండటంతో సౌతాఫ్రికాకు సెమీస్ బెర్త్ గ్యారెంటీ లేదు. సెమీఫైనల్స్కు వెళ్లాలంటే వెస్టిండీస్తో జరిగే ఆఖరి లీగ్ మ్యాచ్లో విజయం సాధించాల్సిందే. ఒకవేళ దక్షిణాఫ్రికా ఓటమిపాలైతే.. అమెరికా చేతిలో ఇంగ్లండ్ (2 పాయింట్లు, +0.412) ఓడాలి లేదా తమ రనటు దాటకుండా ఉండాలి.

# టాస్ గెలిచినా బ్యాటింగ్ ఎంచుకునేవాళ్లం

టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా భారత్తో జరుగుతున్న సూపర్-8 మ్యాచ్లో బంగ్లాదేశ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో అన్నాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. భారత్ను తక్కువ స్కోర్కు కట్టడి చేసే ప్రయత్నం చేస్తాం. అదే మా ప్రణాళిక. ఇక్కడి పిచ్ కండిషన్స్ మాకు తెలుసు. గాలి కూడా ప్రభావం చూపనుంది. పిచ్ చూడటానికి బాగుంది. ఈ వికెట్పై 150-160 పరుగులు చేస్తే గెలవచ్చు. మేం తుది జట్టులో ఒకమార్పు చేశాం. టస్కిన్ అహ్మద్పై వేటు వేసాం.'అని నజ్ముల్ హొస్సేన్ షాంటో తెలిపాడు. మరోవైపు టాస్ గెలిచినా తాము బ్యాటింగ్ ఎంచుకునేవాళ్లమని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు.'మేం ముందుగా బ్యాటింగ్ చేయాలనుకున్నాం. పిచ్ చూడటానికి బాగుంది. సూర్యుడు వచ్చేదానిపైనే పిచ్ కండిషన్స్ ఆధారపడి ఉన్నాయి. ఎండ తగిలితే పిచ్ స్లోగా మారనుంది. వీలైనంత త్వరగా పిచ్ కండిషన్స్ను అర్థం చేసుకోవాల్సి ఉంది. మేం ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతున్నాం. విన్నింగ్ కాంబినేషన్నే కొనసాగించాలనుకుంటున్నాం. ఎక్కువగా ఆలోచించకుండా పరిస్థితులకు తగ్గట్లు ఆడటం చాలా ముఖ్యం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

తుది జట్లు:

బంగ్లాదేశ్: టన్జిద్ హసన్, లిటన్ దాస్(కీపర్), నజ్ముల్ హొస్సేన్ షాంటో(కెప్టెన్), టౌహిద్ హృదయ్, షకీబ్ అల్ హసన్, మహ్మదుల్లా, జాకర్ అలీ, రిషద్ హొస్సేన్, మెహిది హసన్, టంజిమ్ హసన్ షకీబ్, ముస్తాఫిజుర్ రెహ్మాన్

భారత్: రోహిత్ శర్మ(కెప్టెన్), విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్(కీపర్), సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, అర్ష్దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా

### మహ్మద్ షమితోనే

# సానియా మీర్జా రెండో పెళ్లి?



గత కొన్ని నెలలుగా భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా గురించి వార్తలు చక్కర్లు కొడుతూనే ఉన్నాయి. పాకిస్థాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్తో విడాకుల అనంతరం ఆమె చేసిన ప్రతి పోస్ట్ నెట్టింటిని షేక్ చేస్తోంది. సానియా ఏ పోస్ట్ పెట్టినా, ఎక్కడికి వెళ్లినా క్రేజీ న్యూస్గా మారుతోంది. అయితే ఇటీవల సానియా హజ్ యాత్రకు వెళ్తూ చేసిన పోస్ట్ను కొందరు ద్వంద్వార్థం చేసుకున్నారు. ఈ యాత్రతో తన జీవితంలో మార్పు వస్తుందని ఆశిస్తున్నానని, బలమైన వ్యక్తిగా తిరిగొస్తానని సానియా మీర్జా పేర్కొన్నారు. అయితే దీనిని కొందరు నెటిజన్లు భిన్నంగా అర్థం చేసుకున్నారు. రెండో పెళ్లికి సానియా మీర్జా పరోక్షంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని చర్చ మొదలుపెట్టారు. ఈ క్రమంలో సానియా మీర్జాను టీమిండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమి పెళ్లి చేసుకోనున్నట్లు వుకార్లు మరోసారి మొదలయ్యాయి. సానియా మీర్జా-మహ్మద్ షమికి పెళ్లి అంటూ వార్తలు రావడం ఇది కొత్తమీ కాదు. గతంలోనూ వచ్చాయి. దీనిపై షమి కూడా స్పందించాడు. తన జీవితంలో విన్న అతి పెద్ద రూమర్ ఇదే అంటూ వుకార్లను కొట్టిపారేశాడు. అయితే తాజాగా ఈ విషయంపై సానియా మీర్జా తండ్రి ఇమ్రాన్ మీర్జా స్పందించారు. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, షమీని సానియా ఇప్పటి వరకు అసలు కలవలేదని స్పష్టం చేశారు. సానియా మీర్జా- షోయబ్ మాలిక్ 2010లో ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. అప్పటికీ షోయబ్కు అది రెండో వివాహం. తన తొలి భార్య అయేషా సిద్ధిఖితో విడాకుల అనంతరం సానియాను షోయబ్ పెళ్లి చేసుకున్నాడు. అయితే కొద్ది నెలల కిందటే ఈ జంట విడిపోయారు. కాగా, పాకిస్థాన్కు చెందని నటి సనా జావేద్ను షోయబ్ మాలిక్ మూడో పెళ్లి చేసుకున్నాడు. 28 ఏళ్ల సనా జావేద్కు ఇది రెండో వివాహం. మరోవైపు మహ్మద్ షమి తన మాజీ భార్య హసిన్ జహాన్తో మనస్పర్థలు రావడంతో కొన్నేళ్లుగా ఒంటరిగా ఉంటున్నాడు. షమి-హసిన్ విడాకుల కేసు న్యాయస్థానంలో విచారణ జరుగుతోంది.

# గౌతమ్ గంభీర్‌ను చాలామంది అపార్థం చేసుకున్నారు

- టీమిండియా కోచ్ రేసులో ముందున్న గౌతమ్ గంభీర్
- గంభీర్ ఒక ఫైటర్ అంటూ కొనియాడిన రవిచంద్రన్ అశ్విన్



టీమిండియా ప్రధాన కోచ్ రేసులో ప్రముఖంగా వినిపిస్తున్న పేరు గౌతమ్ గంభీర్. భారత పురుషుల జట్టు హెడ్ కోచ్ పదవి కోసం బీసీసీఐ ఇంటర్వ్యూ చేస్తున్న ఇద్దరిలో ఒకరు గౌతమ్ గంభీర్ కాగా, మరొకరు డబ్ల్యూవీ రామన్. ఇప్పటికే ఇంటర్వ్యూలో ఒక రౌండ్ పూర్తయింది. గంభీర్, రామన్... ఇద్దరూ కూడా భారత మాజీ క్రికెటర్లే. టీమిండియా ప్రస్తుత కోచ్ రాహుల్ ద్రావిడ్ టీ20 వరల్డ్ కప్ తర్వాత పదవిలో కొనసాగేందుకు ఇష్టపడడం లేదు. ద్రావిడ్ వారసుడిగా గంభీర్ నియామకం దాదాపు ఖరారైనట్టే. సాధారణ ప్రక్రియలో భాగంగానే గంభీర్ తో పాటు రామన్ ను కూడా ఇంటర్వ్యూ చేస్తున్నారు తప్ప... బీసీసీఐ వర్గాలు గంభీర్ ను టీమిండియా హెడ్ కోచ్ గా ఎప్పుడో ఖరారు చేసినట్టు తెలుస్తోంది. అటు, టీమిండియా వర్గాల నుంచి కూడా గంభీర్ కు మద్దతు లభిస్తోంది. తాజాగా, టీమిండియా ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్... గంభీర్ ను ఆకాశానికెత్తేశాడు. గంభీర్ ఒక పోరాట యోధుడు అని అభివర్ణించాడు. అయితే అతడిని చాలామంది అపార్థం చేసుకున్నారని తెలిపాడు. తనలో ఆత్మవిశ్వాసం పెరగడంలో గంభీర్ పాత్ర ఉందని అన్నాడు. తాను 2011 వరల్డ్ కప్ కు ముందే టీమిండియాకు ఎంపికైనప్పటికీ, రెండేళ్ల పాటు జట్టులో డ్రింక్స్ అందించడానికే పరిమితం అయ్యానని అశ్విన్ వెల్లడించాడు. కెరీర్ ఆరంభంలో నన్ను గంభీర్ ఎంతగానో ప్రోత్సహించాడు. తమిళనాడు నుంచి జాతీయ జట్టులోకి వచ్చిన ఇతర క్రికెటర్లు కూడా నాలో అంత నమ్మకం కలిగించలేకపోయారు. ఆట పట్ల గంభీర్ పరిజ్ఞానం అత్యుత్తమం అని చెప్పాలి.

# సూర్య సినిమా

## 'తండేల్' వైజాగ్, శ్రీకాకుళం షెడ్యూల్ పూర్తి

యువ సామ్రాట్ నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ "తండేల్" వైజాగ్, శ్రీకాకుళం షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. నిజ జీవిత సంఘటనల నుంచి ప్రేరణ పొందిన "తండేల్" మునుపెన్నడూ చూడని లవ్ స్టోరీ. మ్యాసీవ్



బడ్జెట్‌తో గ్రాండ్ స్కేల్ లో రూపొందుతున్న ఈ మూవీ ఇండస్ట్రీలో న్యూ టెక్నికల్ బెంచ్‌మార్క్‌లను సెట్ చేయనుంది. మేకర్స్ వైజాగ్, శ్రీకాకుళంలోని సహజమైన, అందమైన లోకేషన్స్ ని ఎంచుకున్నారు, నెరేటివ్ కి రియలిజంను జోడించడానికి లోకల్ కమ్యునిటీస్ ని విస్తృతంగా ఇన్వాల్ చేశారు. నాగ చైతన్య, సాయి పల్లవి తో పాటు ఇతర కీలక నటీనటులు పాల్గొన్న ఇటీవలే ముగిసిన షెడ్యూల్ ఈ చిత్రానికి కీలకమైనది. ఇందులో చాలా ముఖ్యమైన సన్నివేశాలు చిత్రీకరించారు. నాగ చైతన్య, సాయి పల్లవి ఇద్దరూ తమ కెరీర్‌లో మోస్ట్ ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ చేస్తున్నారు. ఇందులో డి-గ్లామరస్ అవతార్‌లలో కనిపిస్తారు. దర్శకుడు చందూ మొండేటి పాత్రల గెటప్‌లు, కాస్ట్యూమ్స్, బాడీ లాంగ్వేజ్, ప్రాంతీయ యాస ప్రామాణికంగా ఉండేలా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## కోటి చేతుల మీదుగా ప్రణయగోదారి సాంగ్



సరికొత్తగా ఆవిష్కరిస్తున్న కథలకు, నాచురల్ లొకేషన్స్‌లో షూట్ చేస్తున్న సినిమాలకు ఈ రోజుల్లో మంచి డిమాండ్ ఉంటోంది. సరిగ్గా ఇదే పాయింట్ బేస్ చేసుకొని ఓ డిఫరెంట్ కంటెంట్‌తో ప్రణయగోదారి అనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. పిఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందుతోంది. ఈ సినిమాలో ప్రముఖ కమీడియన్ అలీ ఫ్యామిలీ నుంచి వచ్చిన నటుడు సదన్, ప్రియాంక ప్రసాద్, సునీల్ రావినూతల, 30 ఇయర్స్ పృథ్వీ, సాయి కుమార్ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. పిఎల్‌వి క్రియేషన్స్‌పై ఎంతో ప్రతిష్టాత్మకంగా పారమళ్ళ లింగయ్య ఈ 'ప్రణయగోదారి' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలతో బిజీగా ఉన్న యూనిట్.. జోరుగా ప్రమోషన్స్ కూడా చేస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీలో నుంచి ఫీల్ గుడ్ సాంగ్ లాంచ్ చేశారు. ప్రముఖ సంగీత దర్శకులు కోటి చేతుల మీదుగా ఈ సాంగ్ లాంచ్ చేశారు. కలలో కలలో.. అంటూ సాగిపోతున్న ఈ ప్రేమ గీతంలో లవ్ బీట్ అదిరిపోయిందని చెప్పుకోవాలి. ఇక గోదావరి అందాలు, నాచురల్ లొకేషన్స్ లో షూట్ చేసిన సీన్స్ ఫ్రెష్ ఫీలింగ్ తెప్పిస్తున్నాయి. హీరో హీరోయిన్ కాస్ట్యూమ్స్‌తో పాటు సైడ్ డాన్సర్స్ లుక్స్ కూడా ఈ పాటలో ఆకర్షణీయంగా మారాయి. ఈ సాంగ్ లాంచ్ చేసిన మ్యూజిక్ డైరెక్టర్ కోటి మాట్లాడుతూ.. ప్రణయగోదారి నుంచి ఈ సాంగ్ చూస్తుంటే ఫ్రెష్ ఫీలింగ్ కలుగుతోందని, అన్ని వర్గాల ఆడియన్స్ మెచ్చేలా ఈ సాంగ్ షూట్ చేశారని అన్నారు. పాటలోని లిరిక్స్, బీట్, అందుకు తగ్గ సన్నివేశాలు, నటీనటుల వేషధారణ అన్నీ కూడా చాలా బాగా కుదిరాయని అన్నారు.

## 'జయహో రామానుజ' లిరికల్ సాంగ్స్ లాంచ్



లయన్ డా. సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'జయహో రామానుజ'. ఈ చిత్రాన్ని సుదర్శనం ప్రొడక్షన్స్ లో సాయిప్రసన్న, ప్రవల్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జో శర్మ హీరోయిన్ గా నటిస్తుండగా..సుమన్, ప్రవల్లిక ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. రెండు భాగాలుగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమా ఫస్ట్ పార్ట్ జూలై 12న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, సంస్కృత భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇటీవల 'జయహో రామానుజ' సినిమా పాటలను తిలకించిన తెలంగాణ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనరసింహా, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లయన్ సాయి వెంకట్ కు అభినందనలు అందజేశారు. పాటలు బాగున్నాయంటూ వారు ప్రశంసించారు. ఈ నేపథ్యంలో ఈ రోజు 'జయహో రామానుజ' లిరికల్ సాంగ్స్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. దర్శకుడు వీరశంకర్ మాట్లాడుతూ – 'జయహో రామానుజ' చిత్ర సాంగ్స్ బిగ్ సీడీ రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. ఈ సినిమా సాంగ్స్ అన్నీ చాలా బాగున్నాయి. భక్తిని, చైతన్యాన్ని అందించేలా సంగీత సాహిత్యాలు కుదిరాయి. 'జయహో రామానుజ' సినిమా ఈతరం ప్రేక్షకులు చూడాల్సిన సినిమా అన్నారు.

## 'కల్కి 2898 ఎడి' న రిలీజ్ ట్రైలర్



మోస్ట్ ఎవైటెడ్ అప్ కమింగ్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898 ఎడి' ఫస్ట్ ట్రైలర్ మ్యాసీవ్ రెస్పాన్స్ తో గ్లోబల్‌గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఆడియన్స్ ఎంతోగానో ఎదురుచూస్తున్న రిలీజ్ ట్రైలర్ ఇప్పుడు విడుదల చేశారు మేకర్స్. ఫస్ట్ గ్లింప్స్ భారతీయ పురాణాలలో రూట్ అయిన 'కల్కి 2898 ఎడి' సినిమాటిక్ యూనివర్స్‌ని ప్రేక్షకులకు పరిచయం చేస్తే, తాజా ట్రైలర్ ఇంకా డీప్‌గా ఎపిక్ నెరేటివ్‌ని మహా అద్భుతంగా చూపింది. ట్రైలర్ వారి అద్భుతమైన అవతారాలలో లార్జర్ దెన్ లైఫ్ హీరోలను ప్రజెంట్ చేసింది. మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ 'అశ్వత్థామ'గా డేరింగ్ స్టంట్స్‌ని పెర్ఫామ్ చేశారు. ఉలగనాయగన్ కమల్ హాసన్ 'యాస్కిన్'గా గుర్తించలేని డెడ్లీ అవతార్‌లో కనిపించారు. 'బుజ్జి'తో కలిసి ప్రభాస్ 'భైరవ'గా బౌంటీ హంట్‌లో అదరగొట్టారు. దీపికా పదుకొణె 'సుమతి' పాత్రను పోషించింది, ప్రెగ్నెంట్ ఉన్నప్పుడు తన పాత్రలో ఇంటెన్స్ ఛాలెంజస్ ని ఎదుర్కొంటుంది. దిశా పటానీ 'రాక్సీ'గా పవర్ ఫుల్ ప్రెజెన్స్ తో ఆకట్టుకుంది. ట్రైలర్ కల్కి 2898 ఎడిలోని మూడు డిఫరెంట్ వరల్డ్స్‌ని పరిచ యం చేసింది. కాశీ, మనుగడ కోసం పోరాడుతున్న చివ రిగా మిగిలిన నగరంబీ కాంప్లెక్స్, ఉన్నత వర్గాలచే నియంత్రించబడే ఆకాశంలో ఒక స్వర్గంబీ మూడోది శంబాలా, కాంప్లెక్స్ ద్వారా హింసించబడిన వారికి ఆశ్రయం అందించే ఒక ఆధ్యాత్మిక భూమి.

## కళావేదిక – ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సీతక్క



విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్. నందమూరి . తారకరామా రావుగారి పేరిట సినిమా రంగంలో అన్ని విభాగాలలో ప్రఖ్యాతి గాంచిన సినీ నటి నటులకు "కళావేదిక ఎన్టీ ఆర్ ఫిల్మ్ అవార్డ్స్" 2024, హైదరాబాద్ లోని హోటల్ "దసపల్లా" లో నందు అవార్డుల ప్రధానోత్సవం అతిరథమహారథుల సమక్షంలో జరుగును. "కళావేదిక" (ఆర్.వి.రమణ మూర్తి గారు), " రాఘవి మీడియా" ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహింపబడును . ఈ సందర్భంగా వేడుకకు విశిష్ట అతిథిగా రావాలన్న మా ఆహ్వానాన్ని మన్నించి అంగీకరించినందుకు తెలంగాణ రాష్ట్రా పంచాయతీరాజ్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క) గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

## సన్నీ డియోల్, గోపీచంద్ మలినేని షూటింగ్ ప్రారంభం



యాక్షన్ సూపర్‌స్టార్ సన్నీ డియోల్, డైనమిక్ మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని మోస్ట్ అవైటెడ్ యాక్షన్ ఎక్స్‌ట్రావాగాంజా ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయింది, ఈరోజు అఫీషియల్‌గా షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. కంట్రీస్ బిగ్గెస్ట్ యాక్షన్ ఫిల్మ్‌గా రూపొంది తున్న ఇండియన్ సినిమాలో యాక్షన్ స్టయిల్‌ని రీడిఫైన్ చేయడానికి సిద్ధంగా ఉంది. మూవీ నెరేటివ్ లో కీలకంగా వుండే కొన్ని సన్నివేశాలను షూట్ చేయడం ద్వారా మూవీ యూనిట్ మొదటి షెడ్యూల్‌ను ప్రారంభించింది. ఈ సన్నివే శాలు, పక్కాగా ప్లాన్ చేసి, ఎగ్జిక్యూట్ చేసి, ప్రేక్షకులు ఆశించే హై-ఆక్టేన్ యాక్షన్, గ్రిప్పింగ్ డ్రామాని ప్రజెంట్ చేస్తూ సినిమాకి టోన్ సెట్ చేస్తాయి. సన్నీ డియోల్ తన పవర్ ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ తో ఆదరగొట్టడంలో పాపులర్. బలమైన భావోద్వేగ కథనాలతో ఇంటెన్స్ యాక్షన్‌ను అద్భుతంగా బ్లెండ్ చేయగల డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో జట్టుకట్టారు. ఈ కొలాబరేషన్ దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబోతోంది. జా-డ్రాపింగ్‌గా కొరియో గ్రఫీ చేసిన స్టంట్స్‌తో ఈ మూవీ జానర్‌లో న్యూ స్టాండర్డ్స్ సెట్ చేయడానికి సిద్ధంగా ఉంది. లార్జర్ దెన్ లైఫ్ గా డిజైన్ చేసిన యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులకు మొదటి నుండి చివరి వరకు సీట్ ఎడ్జ్ ఎక్స్ పీరియన్స్ అందించనున్నాయి.

## ఆండ్రియో సూపర్ షో

ఆండ్రియో జెర్మేనియా టెంప్టింగ్ సెగలు గురించి చెప్పాల్సిన పనిలేదు. హాట్ ఫోటోలతో కాకలు రేపి కవ్విస్తుంది. ఈ మల్టీ ట్యాలెంటెడ్ గాళ్ల్ చెన్నై సోయగాలందరికంటా యమా స్పీడ్. తనకంటూ ప్రత్యేకమైన ఐడెంటీటినే క్రియేట్ చేసుకుంది. తన మార్క్ ఎలివేషన్స్ తో మతులు చెడగొడుతుంది. బికినీ అయినా టూపీసులైనా..బీచ్ అయినా...పూల్ సైడ్ అయినా మంటలు పుట్టించాల్సిందే. తాజాగా అమ్మడు నిప్పులు కుంపటిలో సూపర్ హాట్ థై షో ట్రీట్ షురూ చేసింది. ఇదిగో ఇక్కడిలా ఓవైపు తీవ్రమైన ఎండ దంచి కొడు తుంది. కింద బండరాయి మీద కూర్చుని నవ్వుతూ ఫోజులిచ్చింది. అమ్మడు జీన్స్ దుస్తుల్లో మరింత అందంగా కనిపిస్తుంది. వేడిమిని తట్టుకునేలా కళ్లకు సన్ గ్లాసెస్ ధరించింది. వెనుక వైపుగా చూసి నవ్వుతూ కెమెరాకి ఫోజులిచ్చింది. ఇదంతా ఒక వైపు..మరోవైపు తనలో సిసలైన వేడిని సైతం అంతే అందంగా ప్రొజెక్ట్ చేసింది. హిప్ నుంచి కాలి పాదం వరకూ స్కిన్ షోని ఓ రేంజ్ లో హైలైట్ చేసింది. అందులోనూ మండే వేడికి ఆ థైస్ కి సురుక్కుమన్నాదా? లేదా? అన్నది తెలియదు గానీ... ఆండ్రియో లోని థై బ్యూటీకి కుర్రాళ్ల గుండె మాత్రం జివ్వుమంది. అమ్మడు వెకేషన్ లో భాగంగా ఇలా జంగిల్ అద్వాల్ని ఆస్వాదిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఆండ్రియో థై షో ట్రీట్ నెట్టింట చర్చకు దారి తీసింది. ఎవరి స్టైల్లో వారు కామెంట్లు గుప్పిస్తున్నారు.



## 'దేవర'లో ఎగ్జయిటింగ్ ఎక్స్‌పీరియెన్స్‌ను కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ డైరెక్షన్‌లో ఈ మూవీ అత్యద్భుతంగా, శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రను పోషిస్తున్నారు. 'దేవర'లో ప్రముఖ బాలీవుడ్ కొరియోగ్రాఫర్ బోస్కో మార్టిస్ కొరియోగ్రఫీ చేయనున్న కొత్త పాట చిత్రీకరణ కోసం టీమ్ థాయిలాండ్ వెళ్లింది. పఠాన్, వార్, ఫైటర్ వంటి చిత్రాల్లో అద్భుతమైన స్టెప్స్‌ను కంపోజ్ చేసిన కొరియోగ్రాఫర్‌గా బాస్కో మార్టిస్‌కు మంచి క్రేజ్ ఉంది. ఇప్పుడు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ దేవర చిత్రానికి పని చేస్తుండటంపై బాస్కో ఎగ్జయిట్ అయ్యారు. ఆయన తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫొటోను షేర్ చేయటం ద్వారా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. బాస్కో షేర్ చేసిన ఆ ఫొటోలో ఫ్రెష్ లుక్‌తో ఉన్న ఎన్టీఆర్‌ను చూడొచ్చు. ఎన్టీఆర్ అసాధారణ ప్రతిభను బాస్కో కొనియాడారు. అలాగే బిహైండ్ సీన్స్‌కు సంబంధించిన గ్లింప్స్ అందరిలోనూ అంచనాలను మరింతగా పెంచాయి. ఎన్టీఆర్ ఎంత గొప్ప డాన్సరో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అలాంటి స్టార్‌కు బాస్కో మార్టిస్ నృత్యరీతులను కంపోజ్ చేయటమనేది అందరిలోనూ ఉత్సాహాన్ని నింపుతోంది.

## 'బూమ్ బూమ్ లచ్చన్న' సాంగ్ విడుదల

'నా పేరు శివ', 'అంధగారం' తదితర హిట్ చిత్రాల్లో నటించిన వినోద్ కిషన్ 'పేక మేడలు'తో హీరోగా అనూష కృష్ణ హీరోయిన్ గా నటిస్తున్న



సినిమా పేక మేడలు. ఎవరికి చెప్పొద్దు సినిమాతో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థను స్థాపించి విజయాన్ని అందుకొని ఇప్పుడు పేక మేడలు సినిమాతో ప్రేక్షకులు ముందుకు వస్తున్నారు. గతంలో ఈ సినిమాకు సంబంధించిన టీజర్ విశ్వక్సేన్ చేతుల మీద విడుదల చేయగా టీజర్ కు చాలా మంచి స్పందన లభించింది. ఇప్పుడు ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ బూమ్ బూమ్ లచ్చన్న విడుదలైంది. లక్కు నీ వెంట కుక్క తోక లెక్క ఊపుకుంటూ వచ్చరో లచ్చన్న అంటూ సాగే ఈ సాంగ్ సింగర్ మనో గారు పాడగా లిరిక్స్ రాసింది భార్గవ్ కార్తీక్. స్మరణ్ సాయి అందించిన మ్యూజిక్ చాలా ఎట్రాక్టివ్ గా కొత్తగా ఉంది. ఈ పాట అధ్యంతం వినోదాత్మకంగా చిత్రీకరించినట్టుగా తెలుస్తోంది. ఒక మంచి కాన్సెప్ట్, కంటెంట్ ఉన్న స్టోరీగా ఈ సినిమా ఖచ్చితంగా మంచి విజయం సాధిస్తుంది. ఈ సినిమా జూలైలో విడుదల చేస్తున్నట్టు తెలిపారు మూవీ టీం.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044